అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1 హన్మకొండ, వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
మంగళవారం 04 ఏప్రిల్ 2023







మార్కెట్ వ్యవస్థను పటిష్టం చేయాలి : అదనపు డైరెక్టర్ రవికుమార్

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్



వ్యవసాయ మార్కెట్ వ్యవస్థను పటిష్టం చేయాలని సంబంధిత శాఖ అదనపు డైరెక్టర్ పి రవికుమార్ సూచించారు. సోమవారం మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు ఆధ్వర్యంలో 2023-24 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ సమావేశంలో వారు మాట్లాడారు. ఆర్థికంగా వ్యవసాయ మార్కెట్ వ్యవస్థను మరింత అభివృద్ధి చేయా లని పలు సూచనలు చేశారు. జీడీఎం శ్రీనివాస్, జాయింట్ డైరెక్టర్ మల్లేశం, రీజియన్ డీడీ అజ్మీరా రాజు నాయక్, మార్కెట్ కార్యదర్శి జీవన్ కుమార్, ఉమ్మడి జిల్లా అధికారులు, కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంతకీ కడియంకు ఆహ్వానం ఉన్నట్లా..లేనట్లా..?

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు, సీఎం కేసీఆర్ ఆదేశాలతో నియోజకవర్గాల్లో ఆత్మీయ సమావేశాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా స్టేషన్ ఘన్ పూర్ లో మాత్రం అందుకు భిన్నంగా మారింది. ఎమ్మెల్సీ కడియం తనకు ఆహ్వానం లేదని నియోజక వర్గ వేదికగా తెలిపింది విధితమే. కాగా నేడు జరిగే ఆత్మీయ సమావేశానికి కడియం శ్రీహరికి స్థానిక నాయకత్వం సమాచారం ఇచ్చిందా లేదాని ప్రశ్నగా మిగిలింది. ఇంతకీ కడియంకు ఆహ్వానం ఉన్నట్లా..లేనట్లా..?ఆయన ఆత్మీయ సమ్మేళనానికి హాజరువుతారా.. లేదనేది ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తల్లో బాహాటంగానే చర్చనీయంశంగా మారింది.

వడగండ్లతో ఎన్‌పిడిసిఎల్‌కు రూ.2.70 కోట్ల నష్టం

- పునరుద్ధరించిన అధికారులు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వడగండ్ల వర్షాలతో నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఎన్‌పిడిసిఎల్) పరిధిలోని 17 జిల్లాల్లో రూ.2.70కోట్ల నష్టం వాటిల్లింది. మార్చి 19న వడగండ్ల వర్షాలతో అటు పంటలకు, ఇటు విద్యుత్ శాఖకు భారీ నష్టం వాటిల్లింది. ప్రధానంగా వరంగల్, మహబూబాబాద్, జనగామ, కొత్తగూడెం, కరీంనగర్, కామారెడ్డి, పెద్దిపల్లి, ఖమ్మం, హన్మకొండ జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లింది. 33 కెవి, 11 కెవి, ఎల్‌టి విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. పలు ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయి. వీటిని విద్యుత్ అధికార యంత్రాంగం వెంటనే మరమ్మతులు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. కంపెనీ పరిధిలో 1,864 విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి. ఇందులో 1,858 స్తంభాలను పునరుద్ధరించినట్లు కంపెనీ అధికారులు స్పష్టం చేశారు. 182 ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతినగా అన్నింటినీ పునరుద్ధరించి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఎన్‌పిడిసిఎల్) పరిధిలో 17 జిల్లాల్లో ఇటీవల కురిసిన వడగండ్ల వర్షాలకు చాలా గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు



విరిగిపోయి, విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. వడగండ్ల వర్షాలతో కంపెనీకి రూ.2.70 కోట్ల మేరకు నష్టం వాటిల్లినట్లు కంపెనీ అధికారులు చెబుతున్నారు. 33 కెవి, 11 కెవి, ఎల్‌టి విద్యుత్ స్తంభాలు దెబ్బతిని విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగడంతో సిఎండి గోపాల్‌రావు ఆదేశాల మేరకు యుద్ధప్రాతిపదికన అధికారులు రంగంలోకి దిగి విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు తీసుకున్నారు. సకాలంలో స్పందించి త్వరితగతిన విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. వడగండ్ల వర్షాలతో జరిగిన నష్టాలపై ఆయా జిల్లాల్లో మంత్రులు, కలెక్టర్లు సమీక్షా సమావేశాలు నిర్వహించి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు సిఎండి వడగండ్ల వర్షాలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు చర్యలు తీసుకున్నారు.

39 విద్యుత్ స్తంభాలు నేలమట్టం

33 కెవి సామర్థ్యం కలిగిన 39 విద్యుత్ స్తంభాలు ఈ వడగండ్ల వర్షాలకు విరిగిపోయాయి. ఇందులో వరంగల్ జిల్లాలో 10, జనగామలో 10, ఆదిలాబాద్‌లో 7, ములుగు, కరీంనగర్, హన్మకొండలలో 3 చొప్పున విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి. ఇందులో ఇప్పటికే 37 విద్యుత్ స్తంభాలను అధికారులు పునరుద్ధరించి విద్యుత్ అంతరాయం కలుగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ విద్యుత్ స్తంభాలకు సంబంధించి రూ.7 లక్షల మేరకు నష్టం వాటిల్లింది.

దెబ్బతిన్న 792 11 కేవీ స్తంభాలు

11కేవీ సామర్థ్యం కలిగిన 792 విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి. వరంగల్ జిల్లాలో 182, మహబూబాబాద్‌లో 175, కొత్తగూడెం, ములుగులో 57, కరీంనగర్‌లో 55, హన్మకొండలో 50, ఖమ్మంలో 42, కామారెడ్డిలో 30, పెద్దపల్లిలో 27, ఆసిఫాబాద్‌లో 22 విద్యుత్ స్తంభాలు ధ్వంసమయ్యాయి. ఇందులో ఇప్పటికే 791 విద్యుత్ స్తంభాలను పునరుద్ధరించారు. ఈ స్తంభాలకు సంబంధించి రూ.1.18 కోట్ల మేరకు నష్టం వాటిల్లింది.

1,033 ఎల్‌టీ విద్యుత్ స్తంభాలు ధ్వంసం

17 జిల్లాలో వడగండ్ల వర్షాలతో 1,033 ఎల్‌టి విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి. ఇందులో వరంగల్ జిల్లాలోనే అత్యధికంగా 293, మహబూబాబాద్ జిల్లాలో 107, జనగామలో 91, కొత్తగూడెంలో 96, కరీంనగర్‌లో 75, ఆసిఫాబాద్‌లో 48 విద్యుత్ స్తంభాలు దెబ్బతినగా, ఇప్పటికే 1,030 విద్యుత్ స్తంభాలను పునరుద్ధరించారు. 1,033 విద్యుత్ స్తంభాలు దెబ్బతినడంతో రూ.98 లక్షల నష్టం జరిగింది.

దెబ్బతిన్న 182 ట్రాన్స్‌ఫార్మర్లు

వడగండ్లకు కంపెనీ పరిధిలో 182 ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయి. ఈ మేరకు రూ.45.5 లక్షల మేరకు నష్టం జరిగింది. వరంగల్ జిల్లాలో 34, కరీంనగర్‌లో 16, హన్మకొండలో 15, మహబూబాబాద్‌లో 17, జనగామలో 11, ఖమ్మం, పెద్దపల్లిల్లో 18 చొప్పున, కొత్తగూడెం, జగిత్యాల జిల్లాల్లో 12 చొప్పున ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయి. వడగండ్ల వర్షాలతో జరిగిన నష్టాలపై విద్యుత్ అధికారులు త్వరితగతిన స్పందించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



ఘనంగా 'దొడ్డి' జయంతి వేడుకలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను వరంగల్ పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం పోలీసు కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి వరంగల్ పోలీసు కమిషనర్ ఎవి రంగనాథ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. దొడ్డి కొమురయ్యను స్ఫూర్తిగా తీసుకొని నిరుపేదలకు న్యాయం అందించాలని రంగనాథ్ తెలిపారు. నివాళులర్పించిన వారిలో డిసిపిలు మురళీధర్, అదనపు డిసిపిలు పుష్పా, సంజీవ్, సురేష్‌కుమార్, ట్రైనీ ఐపిఎస్ అంకిత్‌కుమార్, ఏసిపిలు నాగయ్య, అంతయ్య, కృష్ణ, ఆర్‌ఐలు నగేష్, చంద్రశేఖర్, ఇన్స్‌పెక్టర్లు రమేష్, సుజాత, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణపై వచ్చిన ఐపిఎస్ అధికారి అంకిత్‌కుమార్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

శిక్షణలో భాగంగా వరంగల్ పోలీసు కమిషనరేట్‌కు నూతన ఐపిఎస్ అధికారి అంకిత్‌కుమార్ శంఖ్వార్ సోమవారం చేరుకొని వరంగల్ పోలీసు కమిషనర్ ఎవి రంగనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్‌కు పూలమొక్కను అందించారు. ఇటీవల సర్దార్ వల్లభాయ్ పటేల్ పోలీసు అకాడమిలో శిక్షణ పూర్తి చేసుకొని 29 వారాల క్షేత్రస్థాయి శిక్షణ కోసం వరంగల్ పోలీసు కమిషనరేట్‌కు వచ్చిన ట్రైనీ ఐపిఎస్ అంకిత్‌కుమార్ శంఖ్వార్ ఉత్తర్‌ప్రదేశ్ కాన్పూర్‌లోని దేహత్ ప్రాంతవాస్తవ్యుడు. ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో ఎంఎ జియోగ్రఫిలో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసి 2020లో ఐపిఎస్‌కు ఎంపికయ్యారు.



ములుగు డీఎఫ్‌ఓగా రాహుల్ కిషన్ జాదవ్

నవతెలంగాణ - ములుగు

నూతన జిల్లా అటవీశాఖ అధికారిగా రాహుల్ కిషన్ జాదవ్ ను నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ జిల్లా అటవీశాఖ అధికారిగా గతంలో పనిచేసిన కిష్టాగౌడ్ ను పోడు భూముల వ్యవహారం, జిల్లా కలెక్టరేట్ సముదాయం నిర్మాణంలో సహకరించలేదని కోణంలో బదిలీ చేసినట్లు ప్రచారం జరిగింది. అప్పటి నుంచి తాత్కాలికంగా భూపాలపల్లి జిల్లా అటవీశాఖ అధికారి భూక్య లావణ్యకు అదనపు బాధ్యతలు అప్పగించారు. రంగారెడ్డి జిల్లా లో విధులు నిర్వహిస్తున్న 2018 ఏఎఫ్ఎస్ బ్యాచ్ కు చెందిన జిల్లా అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ ను జిల్లాకు నియమిస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు.



ఘనంగా పోషణ్ పక్షం సంబరాలు..

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని కాటాపూర్ లో సోమవారం స్థానిక సర్పంచ్ పుల్లూరి గౌరమ్మ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శారద, అంగన్వాడీ టీచర్లు గ్రామస్తులతో కలిసి ఘనంగా పోషణ సంబరాలు నిర్వహించారు. అనంతరం చిరుధాన్యాలపై అవగాహన కల్పించి, భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి తల్లి బిడ్డ సంపూర్ణ ఆరోగ్యమే ఐసిడిఎస్ లక్ష్యమని పేర్కొన్నారు. చిరుధాన్యాలు ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మంచిదని, ప్రతీ గ్రామంలో ప్రజలెవరూ పిల్లలు, మహిళలు పోషణాలోపం లేకుండా ఆరోగ్యవంతంగా ఉండేందుకు అందరూ సహకరించాలని, పరిశుభ్రత పాటించాలని అన్నారు. అనంతరం. చిరుధాన్యాలు గురించి పిల్లలకు అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జయమ్మ, సూపర్వైజర్ శారద, అంగన్వాడి టీచర్లు కురెందుల సమ్మక్క, సరిత, శ్రీకళ, వెంకటలక్ష్మి, అమత, సుజాత, జయమ్మ ఆశా వర్కర్లు అనిత, కవిత, గ్రామస్తులు తల్లులు, పిల్లలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



కాటాపూర్‌లో ఘనంగా వసంత శావ

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని కాటాపూర్‌లో సీతారామ కళ్యాణం, శ్రీరామనవమి అనంతరం ఐదవ రోజు సోమవారం వసంత శావ కార్యక్రమం రామాలయం చైర్మన్ దిడ్డి మోహన్ రావు, రామాలయ కమిటీ సభ్యులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఉదయమే రామాలయంలో విగ్రహాలతో ట్రాక్టర్ తోటి వీధివీదుల గుండా భజన కీర్తనలతో ఊరేగింపు చేశారు. భక్తులు ఐదవ రోజున అధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పుల్లూరు గౌరమ్మ, రామాలయ కమిటీ వైస్ చైర్మన్ కుసుమ వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు, నాయకులు కాయతి బ్రహ్మాచారి (శ్రీను), ముత్తినేని లక్ష్మయ్య, తడక హరీష్, చిన్న చారి, మేడిశెట్టి పురుషోత్తం, మద్దూరి రాములు, తోట నరసయ్య, ఇందారం వీరయ్య పల్నాటి సత్యం, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఏటూరు నాగారం లో మావోయిస్టు వాల్ పోస్టర్ల హల్చల్

- బీఆర్ఎస్ నాయకులు
- పద్ధతులు మార్చుకోవాలని హెచ్చరిక

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

మావోయిస్టు పార్టీ పేరుతో ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని చేపల మార్కెట్ సమీపంలో హోటల్ వద్ద వాల్ పోస్టర్లు వెలిశాయి. తెలంగాణ రాష్ట్ర కమిటీ సీపీఐఎంల్ మావోయిస్టు పార్టీ వెంకటేష్, సీపీఐఎంల్ మావోయిస్టు పార్టీ యాక్షన్ టీం కమాండర్ భద్రు పేరుతో మూడు వాల్ పోస్టర్లు వేసి ఉన్నాయి. అంతేకాకుండా జెడ్పీహెచ్ఎస్ పదో తరగతి పరీక్ష కేంద్రం వద్ద మరో రెండు వాల్ పోస్టర్లు ఇవే పేర్లు ఉండడం గమనార్హం. బీఆర్ఎస్ నాయకులు భూ కబ్జాలకు, ఇసుక దందాలు, పోలీసు ఇన్‌ఫార్మర్లుగా వ్యవహరిస్తున్నారని హెచ్చరించారు. మాజీ మండ అధ్యక్షుడు కూనూరు మహేష్, వలిబాబా, మెరుగు



సత్యం, చిప్ప అశోక్, గుండ్ల దేవేందర్, బీఆర్ఎస్ మండల టౌన్ అధ్యక్షుడు లవర్‌బాయ్ ఖాజాపాషా, సర్పంచ్ ఈసం రామ్మూర్తి, మాదరి రామయ్య గ్రామ పంచాయతీ సిబ్బంది మిన్ను అలియాస్ మినాహజ్, అల్లి శ్రీను, చిన్నబోయినపల్లికి చెందిన తుమ్మల లక్ష్మన్‌రెడ్డి, కుమ్మరి సారయ్య, కానిస్టేబుల్ సుధాకర్‌ల అరచకాలు ఆపకపోతే ఊరుకునేది లేదన్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే వారి నుంచి కానిస్టేబుల్



డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. నాగయ్య కానిస్టేబుల్‌కు పట్టిన గతి పడుతుందన్నారు. వాల్ పోస్టర్లను పోలీసులు చిప్పివేసి వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఒక పక్క డ్రోన్‌తో తనిఖీలు, మరో పక్క వాహనాల తనిఖీలు చేస్తున్నప్పటికీ మావోయిస్టుల పేరుతో వాల్ పోస్టర్లు వెలవడంతో ఏజెన్సీలో అలజడి మొదలైంది. బీఆర్ఎస్ నాయకుల పేర్లు రావడంతో ఆ పార్టీ నాయకుల గుండెల్లో దడ మొదలైంది .

మొదటి రోజు టెన్త్ పరీక్షలు ప్రశాంతం



నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లావ్యాప్తంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా, ఆహ్లాదకర వాతావరణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మొదటి రోజు ముగిసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రాంకుమార్, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి బానోత్ జుమ్మ తెలిపారు. జిల్లావ్యాప్తంగా 20 సెంటర్‌లలో 3651మంది విద్యార్థులకు గాను 3646 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. 5గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. భూపాలపల్లి మండలంలో నాలుగు పరీక్ష కేంద్రాలలో 712 మంది విద్యార్థులకు గాను అందరు విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాలలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల్లో 144 సెక్షను అమలు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద జిరాక్స్ సెంటర్లు మూసివేసినట్లు చెప్పారు. పంచాయతీరాజ్ శాఖ, మునిసిపల్ శాఖల సమన్వయంతో అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పరిశుభ్రత, చల్లటి తాగునీరు, వైద్యం, విద్యుత్తు, రవాణా తదితర మౌలిక సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. జిల్లా పోలీసు యంత్రాంగం వారి సహకారంతో పరీక్ష పత్రాలు పోలీస్ స్టేషన్ నుంచి పరీక్షా కేంద్రమునకు తీసుకువెళ్లడం, పరీక్ష అనంతరం జవాబు పత్రాలను తగిన బందోబస్తుతో పంపించినట్లు తెలిపారు.

విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తొద్దు : జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

జిల్లాలో పదవ తరగతి పరీక్షల నిర్వహణలో విద్యార్థుల కు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం కలుగకుండా చూడాలని ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి పరీక్ష కేంద్రంలో విద్యార్థులు మొదటి రోజు ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్ పరీక్షా రాసే విధానం, సరళిని పరిశీలించారు. పరీక్ష కు హాజరైన విద్యార్థుల వివరాలను చీఫ్ సూపరింటెండెంట్‌లను అడిగి తెలుసుకున్నారు. మాస్ కాపీయింగ్ జరుగకుండా పర్యవేక్షించాలని ఇన్విజిలెటర్స్ ను ఆదేశించారు. విద్యార్థులకు కల్పించిన మౌళిక వసతులను పరిశీలించారు. పరీక్షా హాలు లో నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, వెలుతురు, ఉండాలని, త్రాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికారలు, సెల్‌ఫోన్ అనుమతించరాదని, పరీక్షా కేంద్రాల్లో పరిశుభ్రమైన టాయిలెట్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని తెలిపారు. జిల్లా విద్యా శాఖ అధికారి రామ్ కుమార్, చీఫ్ సూపరింటెండెంట్ వాణి, ఎగ్సమినేషన్ ఆఫీసర్ బానోతు జమ్మూ నాయక్,హరికష్ణ పాల్గొన్నారు.

ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలో జరిగిన పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. సోమవారం తెలుగు మొదటి పేపర్ పరీక్షలు జరగాయి. మోడల్ పాఠశాలలో 219 మంది విద్యార్థులు, చెల్పూర్ లోని జడ్పీఎస్ పాఠశాలలో 166 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు మండల విద్యాశాఖ అధికారి సురేందర్ తెలిపారు



చిట్యాల : పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా మొదటి రోజు జరిగాయి సోమవారం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో సోషల్ వెల్ఫేర్ స్కూల్లో రెండు సెంటర్లలో కలిపి 341 విద్యార్థులకు గాను 340 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారి కొడపాక రఘుపతి తెలిపారు. 10వ తరగతి పరీక్షలు మండల కేంద్రంలో రెండు సెంటర్లలో ప్రశాంతంగా జరిగాయని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి ఎస్సై కృష్ణప్రసాద్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ - ములుగు




పదవ తరగతి పరీక్షల నిర్వహణలో భాగంగా మౌలిక వసతులు సరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ములుగు మండలంలోని మల్లంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశా లను ఆకస్మికంగా సందర్శించి పదో తరగతి పరీక్ష కేంద్రంలో విద్యార్థులు మొదటి రోజు ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్ పరీక్షా వ్రాయు విధానము, సరళిని పరిశీలిం చారు. పరీక్ష కు హాజరైన విద్యార్థుల వివరాలను చీఫ్ సూపరింటెండెంట్ లను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు కల్పించిన మౌళిక వసతులను పరిశీ లించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తహసిల్దార్ ఏం సత్యనారాయణ స్వామి,చీఫ్ సూపరింటెండెంట్ ప్రభాకర్, ఎగ్సమినేషన్ డిపార్మెంట్ ఆఫీసర్ గడ్డం శ్రీనివాస్, ఎస్.రాజు , ఓజా తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు : డీఈఓ పాణిని

ములుగు జిల్లాలో పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని తెలిపారు. మొదటి రోజు తెలుగు పరీక్షకు 3170 మంది విద్యార్థులకు గాను 3,163మంది విద్యార్థులు హాజరయ్యారని, ఏడుగురు విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. మొదటి రోజు పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ కష్ణ ఆదిత్య తో పాటు ఇతర జిల్లా అధికారులతో కలిపి మొత్తం 15 పరీక్షా కేంద్రాలను సందర్శించారు. జిల్లా ఎస్పీ గౌష్ ఆలం, అదనపు కలెక్టర్ రెవెన్యూ గణేష్, ములుగు జిల్లా పదవ తరగతి పరీక్షల పరిశీలకులు సమగ్ర శిక్ష జాయింట్ డైరెక్టర్ రాజీవ్, ఫ్లయింగ్ స్క్వాడ్ విజయమ్మ, ఏసీజీఈ జయదేవ్ పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ - తాడ్వాయి



పదవ తరగతి వార్షిక పరీక్షలు సోమవారం నుండి ప్రారంభం కావడంతో మండల కేంద్రంలోని ఇంద్రానగర్ జిల్లా పరిషత్ పాఠశాల, మేడారం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటుచేసిన పదవ తరగతి రెండు పరీక్ష కేంద్రాల వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు చేసి పరీక్ష రాసేందుకు సెంటర్లోకి వెళ్తున్న విద్యా ర్థులను క్షుణ్ణంగా తనిఖీలు చేటప్టి విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమ తించారు. అనంతరం పదవ తరగతి వార్షిక పరీక్షలు సోమవారం నుండి ప్రారంభం కాగా తొలి రోజు అడిషనల్ కలెక్టర్ వైవి గణేష్, తాసిల్దార్ ముల్కనూర్ శ్రీనివాస్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు, సిబ్బంది హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? స్ట్రాంగ్ రూం ల నుండి ఎన్ని గంటలకు ప్రశ్న పత్రాలు కేంద్రానికి చేరుకున్నాయి, ఆ సమయంలో పోలీస్ ఎస్కార్ట్ ఉందా? తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని అధికారులకు సూచించారు. కాపీయింగ్ కు పాల్పడితే మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. పరీక్షలు ముగిసేంత వరకు పకడ్బందీగా విధులు నిర్వహించాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లు తదితరులు ఉన్నారు.

పకడ్బందీగా పదోతరగతి పరీక్షలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలో పదవ తరగతి పరీక్షలు సోమవారం నుండి ప్రారంభమయ్యాయి. ఇన్విజిలేటర్స్, ఉపాధ్యాయులు ఉన్నతాధికారులు పగడ్బందీగా పరీక్షలను నిర్వహిస్తున్నారు. మండలంలోని పసర గోవిందరావుపేట సెంటర్లలో పదో తరగతి విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. వీరికి వైద్య సౌకర్యం కోసం ఒక క్యాంపును హెల్త్ డిపార్టెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అదేవిధంగా పరీక్షా కేంద్రానికి 100 మీటర్ల దూరం వరకు 144 స్టేషన్ అమరలో ఉంటుందని ఎస్ఐ కరుణాకర్ రావు తెలిపారు. పరీక్షా కేంద్రాలను ఎస్సై కరుణాకర్‌రావు, తహసిల్దార్ అల్లం రాజకుమార్ పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షా కేంద్రాల పరిధిలో ఎలాంటి జిరాక్స్ సెంటర్లు లేకుండా జాగ్రత్తపరిచారు.



కార్యకర్తలే బలం... ప్రజలే బలగం

- బీజేపీ నాయకులను నిలదయాలి
- ఖమ్మం మాజీ ఏమ్మెల్సీ బాలసాని

నవతలంగాణ-వెంకటాపురం

పార్టీకి మీరేబలం ... మిమ్మల్నీ అన్ని విధాల ఆదుకుంటాం.. అని స్థానిక మార్కెట్ యార్డులో సోమవారం జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఖమ్మం మాజీ ఏమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ అన్నారు. ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి బీఆర్ఎస్ కార్యకర్తలు తమ కుటుంబ సభ్యులతో హాజరు అవుతున్నారన్నారు. గ్రామాల్లోకి వచ్చే బీజేపీ నాయకులను నితదీయాలన్నారు. ఎన్నికల సమయంలో తమకు ఒక్క అవకాశం ఇవ్వాలని బీజేపీ నాయకులు తిరుగుతున్నారని వారికి గ్రామాల్లో తిరిగే అర్హతలేదని పేర్కొన్నారు. మూడోసారి బీఆర్ఎస్ జేండా ఏగరడం కాయమన్నారు. బీజేపీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకేళ్లాలన్నారు. బీఆర్ఎస్ చేపడుతున్న సంక్షేమ పథకాలపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ పాయం రమణ, నాయకులు బోదిబొయిన బుచ్చయ్య మండల అధ్యక్షకార్యదర్శులు గంపా రాంబాబు, మురళీ సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఉద్యమంలో భాగస్వాములు కావాలి

- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్

నవతెలంగాణ-భూపాలపల్లి

ఉద్యమంలో భాగస్వాములు కావాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి శ్రీధర్ అధ్యక్షత వహించగా దేవేందర్ ముఖ్య అతిథిగా హాజరై కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక దళిత వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి అనేక రాష్ట్రాల్లో దళితులపై దాడులు అంటరానితనం వివక్ష వికృత రూపం దాల్చాయని అన్నారు. ప్రభుత్వాలు చూసి చూడనట్లు కనీసం కేసులు కూడా నమోదు చేయకుండా దళితులకు రక్షణ లేకుండా చేస్తున్నాయని ఆరోపించారు. స్వాముల ముసుగులో దళితులపై ముకా దాడులు జరుగుతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని అన్నారు. దళితులపై జరుగుతున్న వివక్షకు వ్యతిరేకంగ దళితుల సమస్యలపై సమగ్ర సర్వే చేసి పోరాట కార్యక్రమాన్ని రూపొందించేందుకు ఏప్రిల్ మాసం మహనీయులమాసంగా భావించామన్నారు. కేవీపీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 6 నుండి 14 వ తేదీ వరకు జిల్లాలోని 12 మండలాల గుండా వివిధ గ్రామాలను కలుపుతూ కేవీపీఎస్ బైక్ యాత్ర చేపడుతుందని అన్నారు. జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు ఈ యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం రిజర్వేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలని, గ్రామాలలో దళిత యువతను చైతన్యం చేస్తామని అన్నారు.కేంద్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజ్యాంగంలోని సూత్రాలను తొలగిస్తుందని అన్నారు.దళిత గిరిజనులకు రిజర్వేషన్ లేకుండా చేయడమే లక్ష్యంగా పెట్టుకుందని మండిపడ్డారు. రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని నిలపాలని చూస్తుందని మండిపడ్డారు. దీని ప్రభావమే దేశవ్యాప్తంగా దళితుల పై దాడులు హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. దళిత యువత మను వాదాన్ని ప్రతిఘటించి రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జగన్, సదయ్య, సారయ్య, రాజయ్య మల్లేష్, రాజేందర్, రమేష్, రాజశేఖర్, ఓదన్న, శంకర్, రవి, రామచంద్రు, బాబు, రఘుపాల్, తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాన్ని ఎంఈఓ పర్యవేక్షణ

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్), మండలంలోని చెల్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని చెల్పూర్ పరీక్షా కేంద్రంలో 166మంది విద్యార్థులను కేటాయించగా 166 మంది హాజరయ్యారు. మోడల్ స్కూలు పరీక్షా కేంద్రంలో 219 విద్యార్థులను కేటాయించగా 219 మంది, మొత్తం రెండు పరీక్ష కేంద్రాలలో బాలురు 142, బాలికలు 263 మొత్తం 385 మంది పబ్లిక్ పరీక్షలకు 100శాతం హాజరయ్యారని మండల విద్యాధికారి చిలువేరు సురేందర్ తెలిపారు. పరీక్షా కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో పరీక్ష సమయం పూర్తి అయ్యేవరకు స్థానిక ఎస్ఐ మ్యాక అభినవ్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది144 సెక్షన్ అమలు చేశారని, పరీక్షా కేంద్రం సమీపంలోని జిరాక్స్ సెంటర్లు, షాపులు మూసి వేశారని ఎంఈఓ సురేందర్ వివరించారు. మొదటి రోజు జరిగిన తెలుగు పరీక్ష సందర్భంగా పరీక్ష కేంద్రాలను తహసిల్దార్ సాయిని సతీష్ కుమార్ ఎస్ఐ అభినవ్ పర్యవేక్షించారు.



పోషకాహారంతోనే మెరుగైన ఆరోగ్యం

- కొనసాగుతున్న పోషణ పక్షోత్సవాలు : సీడీపీఓ రాధిక

నవతెలంగాణ-మహాదేవపూర్

పోషకాహారంతోనే మెరుగైన ఆరోగ్యం సిద్ధిస్తుందని సీడీపీఓ రాధిక అన్నారు. మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సోమవారం సర్పంచ్ శ్రీపతిబాపు అధ్యక్షత పోషణ పక్షోత్సవ సంబురాల్లో భాగంగా పోషకాహారం వంటలు, ఆహార పదార్థాలపై అంగన్వాడీ సెంటర్ల సహకారంతో ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేసి పోషకాహారంపై అవగాహన కల్పించారు. శరీర పోషణకు సరిపడే ఆహారాన్ని పోషకాహారం నిపుణులు, శాస్త్రవేత్తల సూచనల మేరకే పిల్లలకు,తల్లులకు కావాల్సిన ఆహారాన్ని అంగన్వాడీలు అందిస్తాయని సీడీపీఓ అన్నారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలు పోషకాహారం తీసుకోవాలన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు చేశారు. పోషకాలు లోపిస్తేనే పిల్లలు పుట్టుకతోనే తక్కువ బరువుతో పుట్టడం తదితర సమస్యలు వస్తాయని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. ఎంపీపీ బి రాణి బాయి,ఉపసర్పంచ్ సల్మాన్ ఖాన్, గ్రామ కార్యదర్శి రజినీకాంత్ రెడ్డి, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ కుంభం పద్మ, మహిళా ప్రతినిధులు కేదారి గీత, ఓడేటి స్వప్న, అంగన్వాడీలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బొమ్మపూర్ గ్రామంలో

మహాదేవపూర్ మండలంలోని బొమ్మపూర్ గ్రామంలో సోమవారం అంగన్వాడి కేంద్రంలో బాలింతలు, గర్భిణీలకు చిరుధాన్యాలు, పోషకాలపై అవగాహన కల్పించారు. సర్పంచ్ ఓడేటి పద్మా రవీందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ బండం పుష్ప లక్ష్మారెడ్డి, ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు, అంగన్‌వాడీ టీచర్ సి హెచ్ శ్రీలత పాల్గొన్నారు.

పెద్దతూండ్ల, కొండపేట గ్రామాల్లో...

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని పెద్దతూండ్ల,కొండపేట గ్రామాల్లోని అంగన్‌వాడి టీచర్ల ఆధ్వర్యంలో సోమవారం పోషణ పక్షోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి వంశీకృష్ణ, సూపర్‌వైజర్ సరస్వతి మాట్లాడారు. గర్భిణీలు, బాలింతలు,చిన్నారులు నిత్యం పోషకాహారం తీసుకోవాలని సూచించారు. చిన్నారులకు హ్యాండ్ వాష్, అక్షరభ్యాసం కార్యక్రమాలు నిర్వహించి అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ప్రభుత్వం అంగన్‌వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేగులగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో

నవతెలంగాణ- కాటారం

కాటారం మండలంలోని రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధి దేవరంపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. అంగన్వాడి సూపర్వైజర్ అరుణ పాల్గొని మాట్లాడుతూ చిరుధాన్యాలను ప్రతిరోజు ఆహారంలో భాగంగా తీసుకోవాలని తెలిపారు. రక్తహీనత రక్షణ చర్యలు తీసుకునే లాగా జాగ్రత్త పడాలని అన్నారు. అంగన్వాడీ టీచర్లు ఎల్ కమలాదేవి, కే అన్నపూర్ణ, అంగన్వాడి హెల్పర్ రజిత, తదితరులు పాల్గొన్నారు.



చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-గోవిందరావుపేట

చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చు అని ఎంపీపీ శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పోషణ పక్షం ముగింపు కార్యక్రమాన్ని సిడిపిఓ గొర్ల మల్లేశ్వరి అధ్యక్షతన జరిగింది. ఎంపీపీ శ్రీనివాసరెడ్డి హాజరై మాట్లాడారు. చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల బిపి షుగర్లు లేకుండా ఆరోగ్యంతో ఉంటారని అన్నారు. స్త్రీశిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి ప్రేమలత మాట్లాడుతూ.. ఐరన్ మెగ్నీషియం వంటి కనిజ లవణాలతో కూడిన చిరుధాన్యాలు ఇప్పుడు ప్రతి ఒక్కరికి అవసరమని అన్నారు. పీచు పదార్థాలతో కూడిన చిరుధాన్యాల ఆవశ్యకతను ప్రతి ఒక్కరు గుర్తించాలని అన్నారు. తహసిల్దార్ అల్లం రాజకుమార్, ఎంపీఓ సాజిదా బేగం, ఏపీవో ప్రసూన గోవిందరావుపేట సర్పంచ్ భూక్య లక్ష్మీ జోగనాయక్, సూపర్వైజర్లు, టి అనంతలక్ష్మి, ఎం కళావతిపోషణ, అభియన్ సిబ్బంది శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.



అంధుల రహిత తెలంగాణే లక్ష్యం

- జెడ్పీటీసీ గొర్రె సాగర్

నవతెలంగాణ-చిట్యాల

అంధుల రహిత తెలంగాణే ప్రభుత్వ లక్ష్యమని జెడ్పిటిసి గొర్రె సాగర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజలందరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామయ్య, ఏపీఎం మంజుల, మెడికల్ ఆఫీసర్ మహేశ్వరి, చిట్యాల సర్పంచి పూర్ణచంద్రావు, కోఆప్షన్ సభ్యులు ఎండి రాజ మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.



'కనకమ్మ ఆశయ సాధనకు పోరాడాలి'

నవతెలంగాణ-రేగొండ

కామ్రేడ్ పంచగిరి కనకమ్మ ఆశయా సాధనకు పోరాడాలని సీపీఐ రాష్ట్రనాయకులు వెంకట్రాములు అన్నారు. సోమవారం రేగొండ మండలం రూపిరెడ్డి గ్రామంలో మండల కార్యదర్శి పెంట రవి ఆధ్వర్యంలో అమరజీవి పంచగిరి కనకమ్మ సంతాప కార్యక్రమాన్ని నిర్వహించారు. వెంకట్రాములు హాజరై మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధులు పంచగిరి చాందయ్య సతీమణి కనకమ్మ జీవితాంతం సీపీఐలో కొనసాగుతూ ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమ అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. వారి కుటుంబ సభ్యులు కూడా కమ్యూనిస్టు ఉద్యమంలో చురుకైన పాత్ర నిర్వహించడం అభినందనీయమన్నారు. నేడు మతోన్మాదం, నియంతృత్వం పెరిగి దేశ ప్రజాస్వామ్యానికి ప్రమాదం పొంచి ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజల సమస్యల పరిష్కారానికి అమరుల స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు. ముందుగా కనకమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పైల శాంతి కుమార్, ప్రజా సంఘాల నాయకులు గుంటి చంద్రమౌళి, దుప్పటి సాంబయ్య, అన్నారపు రాజేందర్, చక్రపు ఆగయ్య, గుర్రాల రవీందర్, పంచగిరి వీరస్వామి, కనకమ్మ కుమారులు బాబురావు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య స్ఫూర్తిని కొనసాగించాలి : కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య

నవతెలంగాణ - ములుగు

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య చూపిన స్ఫూర్తిని కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవనంలోని సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 96వ జయంతిని నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి తో కలిసి కలెక్టర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. 1927లో ఉమ్మడి వరంగల్ జిల్లా కడివెండి గ్రామంలో గొర్రె కాపరుల కుటుంబంలో కొమురయ్య జన్మించారని అన్నారు. ఒక మహోన్నత



ఉద్యమానికి ఆయన ఆద్యుడవడం తెలంగాణ ప్రజలకు గర్వకారణం అన్నారు. దొడ్డి కొమురయ్య అమరత్వం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి ప్రతీక అని, భూమి, భుక్తి, విముక్తి పోరాట ఉద్యమంగా మారడానికి కొమురయ్య అమరత్వమే ప్రధాన కారణమని అన్నారు. తెలంగాణ ప్రాంతంలోని మహనీయులను స్మరించుకుంటూ ప్రభుత్వం జయంతి, వర్ధంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వెంకటరమణచారి, జిల్లా పౌర సంబంధాల అధికారి రఫిక్, ములుగు తహసిల్దార్ సత్యనారాయణ స్వామి, దొడ్డి కొమరయ్య వారసుడు దొడ్డి నరేష్, కురుమ యువ చైతన్య సమితి జిల్లా అధ్యక్షులు గోవింద రాజు కుమార్, కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు మేకల మహిందర్, కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర కార్యదర్శి గుంటి దేవేందర్, కురుమ యువ చైతన్య సమితి జిల్లా ఉప అధ్యక్షులు అన్న తిరుపతి, తెలంగాణ యాదవ మహా సభ ములుగు జిల్లా అధ్యక్షులు వర్ధం చందర్‌రావుయాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి హుస్సేన్, సకల ఉద్యోగ సంఘాల జిల్లా అధ్యక్షులు సంజీవయ్య తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయం

- జిల్లా ఎస్పీ శ్రీ జె సురేందర్ రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి





తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, అమరుడు, దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ జె. సురేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కొమురయ్య కీలకంగా వ్యవహరించారని అన్నారు. సోమవారం జిల్లా పోలిస్ కార్యాలయంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య జయంతి ఉత్సవాలకు ఎస్పి సురేందర్ రెడ్డి, పోలీసు అధికారులు హాజరై దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొమురయ్య త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షను చాటడంలో తొలి తరం పోరాట యోధుడు, దొడ్డి కొమురయ్య స్ఫూర్తి ఉందని అన్నారు. అంతకు ముందు ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా నలు మూలల నుంచి వచ్చిన 15 మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వారి సమస్యలు ఓపిగ్గా విని, చట్ట పరంగా న్యాయం చేయాలని సంబధిత పోలిస్ అధికారులను ఆదేశించారు. దొడ్డి కొమురయ్య జయంతి వేడుకల్లో అదనపు ఎస్పి వి. శ్రీనివాసులు, భూపాలపల్లి డిఎస్పి ఏ రాములు, ఏవో అయుబ్ ఖాన్, ఇన్స్పెక్టర్లు, జానీ నరసింహులు, పెద్దన్నకుమార్, సంతోష్, సతీష్, అజయ్, రామ్ నర్సింహారెడ్డి, పులి వెంకట్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మహాదేవపూర్ : మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో సోమవారం మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు,తొలి తెలంగాణ అమర వీరుడు దొడ్డి కొమురయ్య 96వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల యాదవ సంఘం గౌరవ అధ్యక్షులు కాట్రేవుల లచ్చయ్యయాదవ్ మాట్లాడుతూ మొదటిసారిగా దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతి వేడుకలు నిర్వహించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి అధికారికంగా నిర్వహిస్తుండటం సంతోషంగా ఉందని అన్నారు. సంఘం మండల యువజన అధ్యక్షులు పిడుగు బాపు, మండల గౌరవ అధ్యక్షులు కాట్రేవుల లచ్చన్న, పాత్రికేయులు అశోక్,మండల నాయకులు కొల అశోక్, రాపెల్లికోటరాజక్క సమ్మయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు కొయ్యల సత్యం, తూడిచెర్ల దుర్గయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్ పాల్గొన్నారు.

సర్పంచ్ శ్రీపతి బాపు ఆధ్వర్యంలో...

మండల కేంద్రంలో సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో సోమవారం దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు నిర్వహించారు. నాటి పోరాట చరిత్రను తెలుసుకోకపోతే, అమరుల ఆశయాలు నేటి తరానికి తెలిసే అవకాశం ఉండదని సర్పంచ్ అన్నారు. అమరుల ఆశయ సాధనయే కర్తవ్యంగా బంగారు తెలంగాణ సాధించడానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. పంచాయతీ పారిశుధ్య స్థాయి సంఘం కన్వీనర్ లింగాల రామయ్య, కాళేశ్వరం దేవస్థాన డైరెక్టర్ కుంభం పద్మ,మండల నాయకులు ఓడేటి స్వప్న,రెవెల్లి రాజశేఖర్,డబ్బేట రవీందర్, కాళేశ్వరం దేవస్థానం మాజీ ఛైర్మెన్ పోత వెంకటస్వామి, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య

మల్హర్‌రావు : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్యని, ఆయన స్ఫూర్తితోనే ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని గోళ్లకుర్మ జిల్లా నాయకుడు అక్కల బాపు యాదవ్ అన్నారు. తెలంగాణ తొలిదశ అమరవీరుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. తెలంగాణ తొలి దశ పోరాటం తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్యని వివరించారు. ఆయన స్ఫూర్తిని నలువైపులా చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. మహనీయుల చరిత్రను తెలుసుకోవడం అందరి బాధ్యతన్నారు.

రాష్ట్ర ప్రభుత్వంపై బీజేపీ వ్యాఖ్యలు బాధ్యతా రాహిత్యం

- జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్

నవతెలంగాణ - ములుగు



బీజేపీ బూత్ లెవెల్ కమిటీల సమావేశానికి వచ్చిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ తెలంగాణ ప్రభుత్వంపై మాట్లాడిన విధానాన్ని ఖండిస్తున్నామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పూర్ణ గోవింద్‌నాయక్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన హామీలైన గిరిజన యూనివర్సిటీకి రాష్ట్ర ప్రభుత్వం ములుగు జిల్లా గట్టమ్మ దేవాలయం వద్ద దాదాపు 337 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తే ఇంత వరకు క్లాసులు ప్రారం భించకపోవడం దారుణ మని అన్నారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన యూనివర్సిటీని తరగతుల ప్రారంభించి ఇక్కడ ప్రారంభించకపోవడం తెలంగాణపై వివక్ష కు నిదర్శనం అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం గుడాలని తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిందన్నారు. గిరిజనుల సంక్షేమ కోసం 6 శాతం రిజర్వేషన్లు 10 శాతం కి పెంచి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రాన్ని పంపిస్తే కాలయాపన చేయడం తగదన్నారు. ములుగు జిల్లాలో ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నుండి, పం చాయతీ రాజ్‌శాఖ నుండి అనేక కోట్ల రూపాయల నిధులతో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్ కృషితో రాష్ట్రంలో అన్ని జిల్లాల కన్నా ములుగు జిల్లా అభివృద్ధి పథంలో ముందుండే లా కృషి చేస్తున్నారన్నారు. జిల్లాకు మెడికల్ కాలేజీ,హెల్త్ ప్రొఫైల్, న్యూట్రిషన్ కిట్,ఏటూరు నాగారంలో డయాలసిస్ సెంటర్ ఇంకా అనేక రకాలైన సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. తెలంగాణ అభివృద్ధిని, సంక్షేమాన్ని పట్టించుకోని బండి సంజయ్, ఆ పార్టీ నాయకులు ప్రజల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులపై బండి విషం కక్కుతూ ఆరోపణలు చేయడం తగదన్నారు. రాబోయే రోజుల్లో తీరు మార్చుకోకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అధికార ప్రతినిధి, ప్రధాన కార్యదర్శి ముదుతనపెళ్లి మోహన్,భూక్య మురళి, ఎస్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు వాంకుడోత్ రాందాస్, రాజా హుస్సేన్, సర్పంచు లు భూక్య పాప పవన్‌కుమార్, కల్పన రూపు సింగ్, గ్రామ అధ్యక్షులు భూక్య అమర్ సింగ్, సీనియర్ నాయకులు నాయినీ గోపాల్ రెడ్డి, అజార్, రాజ్ కుమార్,నగేష్, వార్డు సభ్యులు బల్గురి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని దివాలా తీస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

నవతెలంగాణ-గోవిందరావుపేట



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని దివాలా తీసి రైతాంగాన్ని అభివృద్ధి చెందకుండా నిరోధిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సేల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ అన్నారు. మండలంలోని పస్రా గ్రామంలో కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్ ఆధ్వర్యంలో మండల కిసాన్ సెల్ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా రాజేందర్‌గౌడ్ హాజరై మాట్లాడారు. కార్పొరేట్ వ్యవస్థను బలోపేతం చేసి రైతుల సమస్యలు ప్రభుత్వాలు గాలికొదిలేశాయన్నారు. రైతు రుణమాఫీ, ధరణి పోర్టల్ రద్దు, పంటకు గిట్టుబాటు ధర, సాగు భూములకు పట్టాలు, పోడు భూములకు హక్కు పత్రాలు, భూ నిర్వాసితులకు నష్ట పరిహారమే లక్ష్యంగా నేడు మంగళవారం పస్రా గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ స్థల ఆవరణలో కిసాన్ సెల్ మండల స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ముఖ్య అతిధులుగా ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క, కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు అన్వేష్ రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్ పటేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాది రాం రెడ్డి హాజరవుతున్నారని అన్నారు. రాష్ట్ర, జిల్లా నాయకులు, మండల నాయకులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాం నాయక్, కిసాన్ సెల్ జిల్లా ప్రచార కార్యదర్శి నూనేటి శ్యామ్, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, పాలడుగు వెంకటకృష్ణ, పస్రా సర్పంచ్ ముద్దబోయిన రాము, బద్దం లింగారెడ్డి, కొర్ర శ్రీను, తదితర నాయకులు పాల్గొన్నారు.

తాటి చెట్టు పైనుంచి కింద పడి గీతా కార్మికుడు మృతి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని ఆకినపల్లి గ్రామానికి చెందిన గండు దేవయ్య గౌడ్ (45) సోమవారం ఉదయం తాటి చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడి మృతిచెందాడు. ఎస్సై శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. దేవయ్య గౌడ్ వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి కల్లు తీయడానికి గెలను గీస్తుండగా ప్రమాదవశాత్తు మోకు జారడంతో కాలుజారి కింద పడగా తలకు బలమైన గాయం అయి అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. మృతుడి భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల జాబితా ప్రకటించాలి : జేఏసీ

నవతెలంగాణ -ములుగు

అర్హుల డబుల్ బెడ్ రూమ్ ల లిస్టు బహిర్గతం చేసి, డబుల్ బెడ్ రూముల జాబితా ప్రకటించి అర్హులకు డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని ములుగు ఉప తహసిల్దార్ చంద్రశేఖర్ ములుగు జిల్లా జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందించారు. అనంతరం ముంజాల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ బండారుపల్లి రోడ్డు పక్కన కడుతున్న డబల్ బెడ్ రూమ్లను వెంటనే పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూములు వెంటనే పూర్తి చేయాలని కోరారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో రాజకీయ జోక్యం తగదని అన్నారు. అర్హులకు డబుల్ బెడ్ రూములు వచ్చేంతవరకు ఉద్యమాలు కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మొలుగోజు రత్న, గద్దల లక్ష్మి, రమా, స్వరూప, ఝాన్సీ, విజయ తదితరులు పాల్గొన్నారు.

నేడు పోస్టుకార్డ్ ఉద్యమం : ఎన్ఎస్‌యూఐ

నవతెలంగాణ - ములుగు

జిల్లా యూత్ కాంగ్రెస్, జిల్లా ఎన్ఎస్యుఐ,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు మంగళవారం 10 గంటలకు జిల్లా కేంద్రంలో రాహుల్ గాంధీ పై లోక్ సభ ఎంపీగా అనర్హత వేటు ను నిరసిస్తూ పోస్ట్ కార్డు ఉద్యమం నిర్వహించడం జరుగుతుందని ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కాంగ్రెస్ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క పాల్గొనడం జరుగుతుందన్నారు. జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, జిల్లా సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు, మండల అధ్యక్షులు, మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, సహకార సంఘం అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

'సామాజిక న్యాయంతోనే బతుకులు మారతాయి'

నవతెలంగాణ-గోవిందరావుపేట

సామాజిక న్యాయంతోనే ఆదివాసి గిరిజన బతుకులు మారతాయని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపతి అరుణ్ కుమార్ సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు సాంబయ్య యాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని పసర గ్రామంలో సామాజిక అన్యాయ వేదిక మండల అధ్యక్షులు బోళ్ల రాజాలు యాదవ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. మహిపతి అరుణ్ కుమార్, సాంబయ్య యాదవ్ హాజరై మాట్లాడారు. సామాజిక న్యాయం కోసం అన్ని కులాలు ఏకం అవ్వాలని అన్నారు. ములుగు జిల్లా సమ్మక్క సారలమ్మ ల పోరు గడ్డ నుండి మొదలైన సామాజిక న్యాయ వేదిక నీ రాష్ట్ర వ్యాప్తంగా బలోపేతం చేయటంలో భాగంగా మొట్ట మొదటి సదస్సు ములుగు జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 30న నిర్వహిస్తున్నట్టు తెలిపారు. విద్య వైద్యం న్యాయం అణగారిన వర్గాలకు దక్కే పరిస్థితి లేదన్నారు. ఏప్రిల్ 30న ములుగు జిల్లా కేంద్రంలో జరిగే సదస్సులో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సూచించారు. ఈ కార్య క్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిద్ద బోయిన లక్ష్మినారాయణ, యాదవ మహా సభ జిల్లా అధ్యక్షులు వర్ధం చందర్ రాజ్ యాదవ్, సామాజిక న్యాయ వేదిక జిల్లా కార్యదర్శి కోరే, రవియాదవ్, జేల్లెల్ల, కోమరన్న యాదవ్, సామాజిక వడ్డెర న్యాయ వేదిక ములుగు జిల్లా అధ్యక్షులు గండి కోట, వెంకన్న, యూత్ అధ్యక్షులు చుంచు యాకూబ్ ,మెడుదుల వెంకన్న, వర్ధం,సాంబ శివరావు తదితరులు పాల్గొన్నారు.



ముమ్మరంగా వాహనాల తనిఖీలు

నవతెలంగాణ-మహదేవ్పూర్

మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో సోమవారం పోలీసులు ముమ్మర వాహనాల తనిఖీలు చేపట్టారు. మవోయిస్టుల కదలికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయా సంఘట నలు జరగకుండా ముందుసుగా ఆయుధాలు, మందు గుండు సామాగ్రిని పసిగట్టే స్నైపర్ డాగ్, మత్తు పానీయాలు గంజాయి డ్రగ్స్ వాటిని పసిగట్టే నార్కోటిక్ డాగ్‌లతో కాళేశ్వరం జనరల్ ఘాట్, కాళేశ్వరం మెయిన్ టెంపుల్, కాళేశ్వరం బస్టాండ్, అంతర్ రాష్ట్ర బ్రిడ్జిల వాహనాల తనిఖీలు ఎస్సై లక్ష్మణరావు, భూపాలపల్లి స్పెషల్ స్క్వాడ్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు.

ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య

నవతెలంగాణ - ములుగు

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను తరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్(లోకల్ బాడీ) ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ రెవెన్యూ వైవి గణేష్‌తో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. భూమి సమస్యలపై 21, పెన్షన్లు మంజూరుకు 5, రెండు పడకల గదుల కొరకు 4, ఇతర సమస్యలపై 08 మొత్తం 38 దరఖాస్తులు వచ్చాయి. కలెక్టర్ నేరుగా వాటిని స్వీకరించి, వాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా చేపట్టిన అబివృద్ధి కార్యక్రమాలపై సంబంధితశాఖ అధికారులతో సమీక్షించారు. మంగపేట మండలంలో చుంచుపల్లి గ్రామంలో చెక్‌డ్యామ్ నిర్మాణం కోసం గ్రామస్తులు దరఖాస్తు చేసుకోగా, మండల ప్రత్యేక అధికారి ప్రత్యేక దష్టి సారించి ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. ప్రతి మండలంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ కార్యాలయ భవనాలను గుర్తించి, గ్రంథాలయాల ఏర్పాటు చేయుటకు ఉపయోగం లోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. ప్రతి గ్రంథాలయంలో గ్రూప్ 2, గ్రూప్ 1 ప్రిపేర్ పుస్తకాలు అందుబాటులో ఉంచాలన్నారు. మంగపేట మండలంలో డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూములు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాలన్నారు. 10వ తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో, విద్యార్థుల హాజరు శాతం తప్పనిసరి అన్నారు. విద్యార్థులు గైర్హాజర్ కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులదేనని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రధాన చెరువులకు, పంట కాలువలకు మరమ్మత్తు పనులు చేపట్టాలన్నారు. సన్నకారు రైతులు పంట కాలువల సాగునీరుపై ఆధారపడి ఉంటారన్నారు. అందుకు మండల ప్రత్యేక అధికారులు ప్రతి మండలంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ఇటీవల మల్లంపల్లి గ్రామ పంచాయతీ రాష్ట్రస్థాయి అవార్డు పొందిన సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగాన్ని మండల ప్రత్యేక అధికారులను అభినందించారు. ప్రతి మండలంలో రెండు లేదా మూడు గ్రామ పంచాయతీల చొప్పున రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి అవార్డులు పొందుటకై ప్రణాళికలు రూపొందించుకొని గ్రామాలను అభివృద్ధి చేయాలని సూచించారు. పౌష్టికాహారం లోపం ఉన్న పిల్లలను గుర్తించి అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా అందించేందుకు కృషి చేయాలన్నారు. డీఆర్‌ఓ కే రమాదేవి, జెడ్పీ సీఈవో ప్రసూనరాణి, జిల్లా వైద్యాధికారి అప్పయ్య, సిపిఓ ప్రకాష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తులా రవి, డీఆర్‌డీఓ నాగ పద్మజ, లీడ్ బ్యాంకు మేనేజర్ రాజకుమార్, డీవైఎస్ఓ వెంకటరమణచారి, డీవీహెచ్ఓ విజయ భాస్కర్, డీసీఓ సర్దార్‌సింగ్, డీఏఓ గౌస్ హైదర్, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, డీడబ్ల్యూఓ ప్రేమలత, డీసీఎస్ఓ అరవింద్‌కుమార్‌రెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి


ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ హౌస్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెంది న ప్రజల సమస్యలకు సంబంధించిన 22 దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్ సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సూచించారు. డీపీఓ ఆశాలత, సీపీఓ కె శామ్యూల్, డీఆర్‌డీఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వన నర్సరీని జెడ్పీ సీఈఓ సందర్శన

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని కుదురుపల్లి గ్రామపంచాయతీలో ఉపాధి హామీ నిధుల కింద ఏర్పాటు చేసిన వన నర్సరీని సోమవారం మండల ప్రత్యేక అధికారి, జెడ్పీ సీఈఓ రఘురావన్ సందర్శించారు. మొక్కల పెరుగుదలను పరిశీలించి నర్సరీలో మొక్కల పెంపుదల బాగుందని పంచాయతీ కార్యదర్శిని , సర్పంచ్‌ను, వన సేవకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్నందున ప్రతిరోజు ఉదయం సాయంత్రం వనసేవకుల ద్వారా మొక్కలకు నీటిని పట్టించాలని సూచించారు. అనంతరం కుదురుపల్లి గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన పల్లె ప్రకృతి వనం ను సందర్శించారు. మొక్కల చుట్టూ పెరిగిన గడ్డిని గ్రామపంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు తొలగింపజేయాలన్నారు. గ్రామపంచాయతీ ట్రాక్టర్ ట్యాంకర్ ద్వారా నీరు పట్టించాలని అన్నారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే విధంగా పచ్చదనంతో ఉండేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. ఎంపీడీవో రవీంద్రనాథ్ , పంచాయతీ కార్యదర్శి ఇందిరా, వన సేవకులు, తదితరులు ఉన్నారు.



ఫ్రాబెల్ మోడల్ హై స్కూల్‌లో ఓపెన్ హౌస్, సైన్స్ ఫెయిర్

నవతెలంగాణ-గణపురం


గణపురం మండల కేంద్రంలోని ప్రొఫైల్ మోడల్ హై స్కూల్ లో సోమవారం ఓపెన్ హౌస్, సైన్స్ ఫెయిర్‌ను సోమవారం మండల విద్యాశాఖ అధికారి సురేందర్ ప్రారంభించారు. సైన్స్ ఫెయిర్‌లో వివిధ రకాల ఎగ్జిబియిట్స్, గారడీ విద్యను ఏడవ తరగతి పిల్లలు ప్రదర్శించారు. యోగా గురువు లక్ష్మణ్ యోగా ద్వారా విద్యార్థులకు వారి తల్లితండ్రులకు యోగ ఉచితంగా నేర్పిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల విద్యార్థులు డాన్సులతో పలువురిని ఆలవరింపచేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ సురేందర్. మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సైన్స్ పట్ల అవగాహన పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు ఏ విధంగా చదువుతున్నారో ఎప్పటికప్పుడు పసిగట్టి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కృష్ణ, డైరెక్టర్లు శివశంకర్ యాదగిరి, జగన్, తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ -కన్నాయిగూడెం



కన్నాయిగూడెం మండలం పలు గ్రామాల నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు గ్రూప్2, గ్రూప్4, ఎంసెట్‌లకు సంబంధించిన స్టడీ మెటీరియల్స్ ను 60మందికి ప్రజాసేవకులు భూక్య దేవ్‌సింగ్ సోమవారం అందించారు. ఈ సందర్భంగా దేవ్ సింగ్ మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా మలుగు నియోజకవర్గ నిరుద్యోగ యువతకు దాదాపు 9000మందికిపైగా స్టడీ మెటీరియల్స్ అందిస్తున్నామని అన్నారు. నియోజకవర్గ ప్రజల జీవితాలలో వెలుగులు నింపేందుకు తన జీవితాన్ని అంకితం చేస్తానని అన్నారు. కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాలకు చేరాలని విద్యార్థులకు సూచించారు. సామాజిక వేత్త దొంతి విజేందర్ రెడ్డి, చెరుపు ఆదిలక్ష్మి, కవిత, తదితరులు పాల్గొన్నారు.







లీకేజీలను తక్షణమే అరికట్టాలి : మేయర్ గుండు సుధారాణి



నవతెలంగాణ-వరంగల్

నీటి పైప్‌లైన్ లీకేజీలను తక్షణమే అరికట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి ఆదేశించారు. సోమవారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని ములుగు రోడ్ జంక్షన్ పెట్రోల్ పంప్ సమీపంలో పైప్ లైన్ లీకేజీలను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన మేయర్ ఆట్టి లీకేజీను సంబంధిత అధికారులు, సిబ్బందిచే వెంటనే మరమ్మతు చేయించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వేసవికాలంలో నీటిఎద్దడి లేకుండా పటిష్ట కార్యచరణ ప్రణాళిక అమలు చేయడం జరుగుతుందన్నారు. మేయర్ వెంట కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, నవ్య శ్రీకాంత్ ఉన్నారు.

ధ్వని కాలుష్యంపై ప్రజావాణిలో ఫిర్యాదు

నవతెలంగాణ-శాయంపేట

బత్తుల రవి ఉపయోగిస్తున్న పవర్‌లూమ్స్ యంత్రం శబ్దాలు భరించలేకపోతున్నామని వెంటనే తగుచర్యలు తీసుకోవాలని కోరుతూ శాయంపేటకు చెందిన పురాణం రమేష్ సోమవారం కలెక్టరేట్ లోని ప్రజావాణిలో ఫిర్యాదు చేశాడు. గతంలో ఎంపీడీవో, ఎంపీవో, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శుల దృష్టికి రమేష్ తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోకపోవడంతో గ్రీవెన్స్‌సెల్ లో ఫిబ్రవరి 6, 13, 20 తేదీల్లో ఫిర్యాదు చేశారు. రమేష్ ఫిర్యాదు మేరకు పొల్యూషన్ కంట్రోల్ ఏఈ సుభాష్ సోమవారం సందర్శించి పొల్యూషన్ డెసిబుల్ యంత్రంతో వాల్యూస్ ఎంత ఉందో పరీక్షించారు. ఈ నివేదికను పోలీసు ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ విచారణలో ఎంపీఓ రంజిత్ కుమార్, పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ పాల్గొన్నారు.

సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

ప్రజావాణి సమస్యలు సత్వరమే పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వరంగల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన వినతులను వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య స్వీకరించారు. ఓరుగల్లు ఆటోడ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు సోమవారం ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. ఓరుగల్లు ఆటో డ్రైవర్స్ యూనియన్ వరంగల్ రైల్వే స్టేషన్ ఆటో కార్మికులకు 2009 లో దుపకుంటలో అప్పటి ప్రభుత్వం ఇండ్ల స్థలాలు ఇస్తే కొన్ని రూపాయలు ఖర్చు పెట్టి పిల్లర్లు వేసుకున్నాము ప్రస్తుతం డబల్ బెడ్‌రూమ్‌లో ఇల్లు కట్టిస్తామని తమ భూములను ప్రభుత్వం తీసుకున్నది. డబుల్ బెడ్ రూములు ఇచ్చే విషయంలో తమకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని యూనియన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. వరంగల్ జిల్లా ఒంగురు దేవేందర్ రాయపర్తి మండలంలో కొండూరు గ్రామ శివారు లో ఉన్న సర్వే నంబర్ 192/2 లో ఎకరం భూమిని తన అన్న పేరు మీద పట్టా చేసుకున్నాడని తెలిసిన వెంటనే పోలీసులు, రెవెన్యూ అధికారులను సంప్రదించినా ఫలితం లేదని,కనీసం మీరైనా తన పేరు మీద పట్టా చేయాలని కలెక్టర్‌కు ఒంగురు దేవేందర్ వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీవత్స, అశ్విని తానాజీ వాకడే, ఆర్డీఓ మహేందర్‌జీ పాల్గొన్నారు.

ఛలో ఢిల్లీకి బయలుదేరిన సభ్యులకు సంఘీభావం



నవతెలంగాణ-మట్టెవాడ

కేంద్ర ప్రభుత్వపు రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఐక్యంగా పోరాడుదామని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మాలోతు సాగర్ అన్నారు. అఖిలభారత సంఘాలలో పిలుపులో భాగంగా చలో ఢిల్లీ కార్యక్రమనికి బయలుదేరిన కార్యకర్తలకు సీఐటీయూ రంగసాయిపేట ఏరియా కమిటీ కార్యదర్శి కానిపాక ఓదేలు అధ్యక్షతన సోమవారం సంఘీభావాన్ని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సాగర్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నందున ఏప్రిల్ 5న జిల్లా సీఐటీయూ నాయకత్వం బయల్దేరి ఛలో ఢిల్లీ కి వెళ్తుందని రంగశాయిపేట ఏరియా కమిటి నుండి కూడా అధిక సంఖ్యలో రావాలని పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోవచ్చిన నాటి నుండి కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి కార్మికులకు పని భద్రత కనీస వేతనం ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యాలు లేకుండాకార్మిక హక్కుల కోసం పోరాటాలు చేయకుండా కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చిన పరిస్థితి ఏర్పడిందని 130 ఏళ్లక్రితం పోరాడి సాధించుకున్న ప్రాణ త్యాగాలు చేసి హక్కులు సాధించుకుంటే నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి యజమానులకు పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తుల కోసం అనుకూలంగా చట్టాలను తీసుకొచ్చి యావత్ కార్మిక వర్గాన్ని బానిసత్వంలోకి నెట్టే విధంగా బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది కార్మికుల పట్ల బీజేపీ అవలంభిస్తున్న ప్రతి విధానాన్ని తిప్పి కొట్టడమే సీఐటీయూ ఎజెండా అని అన్నారు కార్మికుల జీవితాలలో చీకటి రోజులు పోయి వెలుగు నింపేవరకు సీఐటీయూ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ కో-కన్వీనర్స్ సింగారపు దాసు , లక్క రమేష్, ఏరియా కమిటి సభ్యులు మాలోతు ప్రత్యుష, జ్యోతి, రత్నం, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాంబమూర్తి, గజ్జచందు, మొగుళ్ళ అనిల్, పొన్నం బాబురావు, కందగట్ల రఘుపతి, శివ, సింగారపు ప్రకాష్, గణేష్, గోళ్లేన సంపత్, ముఖేష్, తుల్లా బాబు, గుర్రం వెంకటేష్, రాజరావు పెద్దరాజు, కందగట్ల స్వప్న, కలకొట్ల బిక్షపతి కూన రాధికా నిమ్మల లావణ్య సోషల్ మీడియా ఉపాధ్యక్షులు ఇసంపెల్లి సతీష్, పీఎస్ఎం జిల్లా అధ్యక్షులు దసారపుఅనిల్, శ్రీనివాస్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరులో తొలి అమరుడు దొడ్డికొమురయ్య

హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ-సుబేదారి

సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం కలెక్టర్ ప్రాంగణం లో అధికారికంగా జరిగిన దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు కలెక్టర్ ఆధ్వర్యంలో బీసీ వెల్ఫేర్ అధికారి రాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథులుగా జెడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్, కుడా చైర్మన్ సుందర్‌రాజు యాదవ్‌లు హాజరై మాట్లాడుతూ మానవ విమోచనపోరాటాల్లో భూమిని పోరాట ఎజెండాగా మార్చినఘనత దొడ్డి కొమురయ్యకు చెందుతుందన్నారు. చరిత్రను అధ్యయనం చేసిన వారు తెలుసుకున్న వారు నూతన నవయుగాన్ని నిర్మిస్తారు. ఈ వెలుగులో తెలంగాణ వైతాళికులు అమరుల చరిత్రలను వెలికితీసి వారి ఆశయాలను ఆచరణలో పెడుతున్న మహావ్యక్తి కేసీర్ అని అన్నారు. కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ భారత దేశంలో విలీనం కావడానికి, భూసం స్కరణలు పాలకు లు చేపట్టడానికి కొమురయ్య అమరత్వం తర్వాత వెల్లువెత్తిన ఉద్యమాల పరంపరలో గొప్ప ముందడుగు తెలంగాణ రాష్ట్రసాకారం అనే తాత్వికతను కేసీర్ కలిగి ఉన్నందునే కొమురయ్య జయంతిని అధికార కార్యక్రమంగా ప్రకటించారన్నా రు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న వయసులోనే వెట్టిచాకిరికి, బలవంతపు లేవి ధాన్యం సేకరణకు వ్యతి రేకంగా తొలి తిరుగుబాటు బావుటా ఎగురవేసి ఆధునిక సామాజిక పోరాటాలకు మార్గదర్శి అయ్యాడన్నారు. ప్రవహించే ఉత్తేజంలా నూతన తరాలకు ప్రేరణ ఇస్తూ కొమురయ్య చిరస్మరణీయుడుగా మారా డన్నారు. టీజీవో నేత ఎన్నమనేని జగన్మోహన్‌రావు, దొడ్డి కొమురయ్య ఫౌండేషన్ అధ్యక్షుడు అస్నాల శ్రీనివాస్‌లు మాట్లాడుతూ కొమురయ్య త్యాగంతో జరిగి న పోరాటాల వల్ల సాగుభూములు వికేంద్రీకరణ జరిగిందన్నారు .ఇప్పుడు ఆ భూములను సాగునీరు కల్పించి ఆకుపచ్చ ద్వీపంగా కేసీర్ మార్చారన్నారు. పాలనలో మట్టి మనుషుల భాగస్వామ్యం కోసం,సాంఘిక ఆర్థిక రాజకీయ విప్లవాలను ఏకకాలంలో జరిగిన మాహా విప్లవం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని అన్నారు. దీనికి కొమురయ్య పోరాటము, అమరత్వం వలన ఆ నిప్పురవ్వలు దేశమంతా దావానలంలా వ్యాప్తి చెందాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో ముందుగా దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి అతిథులు పూల నివాళి అర్పించారు. రెండు దశాబ్దాలుగా కొమురయ్య అమరత్వ నేపథ్యం తదనంతర చరిత్ర ను ప్రజావాహినిలో సజీవంగా ఉండడానికి కషి చేసిన అస్నాల శ్రీనివాస్ ను, కొమురయ్య ఊహా చిత్రాన్ని వేసిన మల్లిక్‌ను కలెక్టర్ ఘనంగా సత్కారించారు.

ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈవో వెంకటేశ్వర్లు, డి.ఆర్.డి.ఏ. పిడి శ్రీని వాస్, డీపీఓ జగదీశ్వర్, సిపిఓ సత్యనారాయణరెడ్డి, డీఎండబ్ల్యూవో మేనశ్రీను, టీజీవో కార్యదర్శి కిరణ్ కుమార్, ప్రవీణ్ రాజేష్, బీసీ సంఘం నాయకులు శ్యామ్ యాదవ్, పులి శ్రీనివాస్, చిన్నాల యశ్వంత్, కుర్మసంఘం నేత కంచు ప్రభాకర్,ఇతర గొల్ల, కుర్మా నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వస్తున్న దరఖాస్తులను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను ఆలస్యం చేయకుండా వెంటనే పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణిలో జిల్లాలోని వివిధ శాఖలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి,డిఆర్‌డిఎ పీడీ ఆకవరం శ్రీనివాస్‌కుమార్‌లు ఈ దరఖాస్తులను తీసుకొని వీటిపై స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణిలో 92 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సాంబశివరావు, జగదీశ్వర్, మేన శ్రీను, మాధవి లత, ప్రేమకళా రెడ్డి, వసంత లక్ష్మీ, సత్య నారాయణ రెడ్డి, శ్రీనివాస్, నర్సిరెడ్డి, ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన డీఈఓ

మొదటి రోజు పది పరీక్షలు ప్రశాంతం - 18 మంది గైర్హాజర్



నవతెలంగాణ-వరంగల్

మొదటి రోజు పదవతరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారిణి వాసంతి తెలిపారు. వరంగల్ జిల్లాలో పలు పరీక్ష కేంద్రాలు వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో పాటు విద్యాశాఖ అధికారి వాసంతి ప్లాటినం జూబ్లీ హైస్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల మట్టేవాడ, జెడ్ పీ హెచ్ ధర్మారం పరీక్ష కేంద్రాలు సందర్శించారు. 21 పరీక్ష కేంద్రాలను తనిఖీ బృందాలు పరిశీలించారని, అదేవిధంగా ఫ్లయింగ్ స్క్వాడ్ 15 పరీక్ష కేంద్రాలు తనిఖీ చేశారన్నారు. మొత్తం 9728 విద్యార్థులకుగాను 9710 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 8మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని వివరించారు.

టీఎస్‌పీఎస్‌సీ బోర్డును రద్దు చేయాలి

టీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్నీ లీకేజీలు, ప్యాకేజీలే

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్



నవతెలంగాణ-హన్మకొండ

లీకేజీలకు కారణమైన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ బోర్డును వెంటనే రద్దు చేసి కొత్తగా బోర్డును ఏర్పాటు చేసిన తరువాతనే మళ్ళీ పరీక్షలు నిర్వహించాలని బి యస్ పి రాష్ట్ర అధ్యక్షుడు డా. అర్ యస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. నిరుద్యోగ బరోసా యాత్రలో భాగంగా సోమవారం బీఎస్పీ ఆధ్వర్యంలో కాకతీయ యునివర్సిటీ లో పర్యటించారు. పిమ్మట ఎన్పీడీసీఎల్ ప్రాంగణంలో నిరసన కార్యక్రమం చేపట్టిన కాంట్రాక్ట్ ఉద్యోగులకు సంఘీభావం తెలిపిన అనంతరం వరంగల్ ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2009 తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా యూనివర్సిటీ లో ఉవ్వెత్తున లేచిన ఉద్యమాన్ని పోరాటాల పురిటి గడ్డ వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో కూడా విద్యార్థులు ఉద్యమాన్ని కొనసాగించారని వారి ఉద్యమ ఫలితంగానే నేడు ఎర్రబెల్లి దయాకర్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి వినయ్ భాస్కర్, నన్నపనేని నరేందర్, ఆరూరి రమేష్ లు మంత్రులు ఎమ్మెల్యేలు అయ్యారని గుర్తు చేశారు. అలాంటిది ఎంతో కష్టపడి టిపిఎస్సి పరీక్షలకు సిద్ధమైన విద్యార్థులు పేపర్ లీకేజీల కారణంగా ప్రభుత్వంపై ఉద్యమానికి సిద్ధపడితే ఎర్రబెల్లి దయాకర్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి ల ప్రోత్బలంతో కేయూవిసి తాటికొండ రమేష్ పోలీసులను విద్యార్థుల మీదికి ఉసిగొల్పి రాత్రి మూడు గంటలకు హాస్టల్ గదిలో ఉన్న విద్యార్థులను తలుపులు బద్దలు కొట్టి అక్రమ కేసులు బనాయించి జైల్లో వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అనురాగ్ యూనివర్సిటీ పేరుతో విద్యను అమ్ముకుంటున్న పల్లా రాజేశ్వర్ రెడ్డి కి యూనివర్సిటీకి వచ్చే అర్హత లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థుల మీద పెట్టిన అక్రమ కేసులను తొలగించి విద్యార్థులను విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలో 1,92,000 ఉద్యోగాలు ఉంటే కుట్రపూరితంగా వాటిని కుదించి టిపిఎస్సి ద్వారా 30 వేల ఉద్యోగాలకు మాత్రమే నోటిఫికేషన్ లు ఇచ్చారని తెలిపారు .పారదర్శకంగా ఏర్పాటు చేయవలసిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో టిఆర్ఎస్ పార్టీ నాయకులకు, రాష్ట్ర మంత్రి బావ ప్రొఫెసర్ లింగారెడ్డి , కారం రవీందర్ రెడ్డి లాంటి వారిని నియమిస్తే గ్రూప్ వన్ కు చెందిన 15 పేపర్లు లీకయ్యాని అంటున్నారని అవి లీకులు కాదని కోట్ల రూపాయలకు అమ్ముకున్నారని ఎద్దేవా చేశారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ కస్టడీలో ఉండవలసిన పరీక్ష పేపర్లు నల్ల బజార్లో ఎలా వచ్చాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలని అన్నారు. తెలంగాణ పాలన చూసి ఆంధ్ర ప్రజలు నవ్వుకుంటున్నారని కుటుంబ పాలనలో పేపర్ లీకేజీలు , లిక్కర్ ప్యాకేజీలే అని ఎద్దేవ చేశారు . మహారాష్ట్ర నేతలు ప్రగతిభవన్లో చేరితే వారితో మాట్లాడుతున్నారని ఎన్నో లక్షల మంది ఆధారపడిన టిపిఎస్సి పరీక్షలపై కేసీఆర్ ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా టీపీఎస్సీ పరీక్షలకు సంబంధం లేని మంత్రి కేటీఆర్ కాకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ దీనిపై సమాధానం చెప్పాలన్నారు. పేపర్ లీకేజీల కారణం చిన్న తలకాయలు కాదని పెద్ద తలకాయలను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. హవాలా డబ్బుతో పేపర్ల అమ్మకం జరిగిందని దీనిపై ఈడిచే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వెంటనే రాష్ట్ర క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుత పబ్లిక్ సర్వీస్ కమిషన్ బోర్డును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై భారత రాష్ట్రపతికి కూడ లేఖ వ్రాసినట్టు తెలిపారు. కెసిఆర్ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలన్ని నిర్వీర్యం చేస్తున్నాడని ఈ తొమ్మిదేళ్లలో ఒక్క యూనివర్సిటీలో కూడా అడుగుపెట్టలేదని అన్నారు. తెలంగాణలో విశ్వవిద్యాలయ పరిరక్షణకు ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఉత్తర తెలంగాణలో అతిపెద్ద ఎన్పీడీసీఎల్ లో 2503 జూనియర్ లైన్మెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని 2018 నుండి ఇంతవరకు వాటిని భర్తీ చేయలేదని వారం రోజుల్లో జూనియర్ లైన్మెన్ పోస్టులను ప్రకటించాలని డిమాండ్ చేశారు.

పరిమితికి మించి కూలీలను తరలించవద్దు

వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి



నవతెలంగాణ-శాయంపేట

ఆటోలలో పరిమితికి మించి కూలీలను తీసుకొని వెళ్లొద్దని ఆటో డ్రైవర్లను వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి హెచ్చరించారు. భూపాలపల్లి జిల్లా పరిధిలోని అభివద్ధి కార్యక్రమాలలో పాల్గొని తిరిగి వస్తుండగా సోమవారం మండల పరిధిలో పరిమితికి మించి కూలీలతో వెళ్తున్న ఆటోలను జడ్పీ చైర్పర్సన్ జ్యోతి ఆపి డ్రైవర్లను మందలించారు. ఇటీవలనే పత్తిపాక గ్రామానికి చెందిన కూలీలు ఆటోలో వెళుతూ ప్రమాదానికి గురి కావడంతో ముగ్గురు కూలీలు దుర్మరణం చెందారని, ఆ ఘటన మరువకముందే 20 మంది కూలీలతో ఎలా ప్రయాణం చేస్తున్నారని కూలీలను కూడా ప్రశ్నించారు. ఎక్కువ డబ్బులు వస్తాయని ఆశపడి సుదూర ప్రాంతాలకు వెళ్లి ప్రమాదాలను కొన్ని తెచ్చుకోవద్దని, గ్రామాల్లోనే వ్యవసాయ పనులు చేయాలని కూలీలకు సూచించారు. జరగరాని ప్రమాదం ఏమైనా జరిగితే కుటుంబం పెద్దదిక్కుని కోల్పోయి, పిల్లల జీవితాలు దీనస్థితిలో పడతాయని కూలీలకు తెలియజేశారు. గ్రామాలలో ఉపాధి పనులు కూడా చేపడుతున్నారని, ఉపాధి పనులకు వెళ్లాలని కూలీలకు ఆమె సూచించారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన మేయర్



నవతెలంగాణ-వరంగల్

బల్దియా, అన్నపూర్ణ సేవాదళ్ సంయుక్త ఆధ్వర్యంలో బలియా ప్రధాన కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని నగర మేయర్ గుండు సుధారాణి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేసవి కాలంలో ప్రజల దహార్తిని తీర్చడానికి బల్దియా ఆధ్వర్యంలో ప్రత్యేకంగా 108 ప్రాంతాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, నగర వ్యాప్తంగా జన సంచారం ఉండే ప్రధాన కూడళ్లలో స్థానిక కార్పొరేటర్ ల సహకారంతో వీటిని ఏర్పాటు చేయడం జరుగుతుందని మేయర్ తెలిపారు. అన్నదానసేవా కార్యక్రమంతోపాటు చలివేంద్రం ఏర్పాటులో ముఖ్య భూమిక వహించిన సిబ్బందిని మేయర్ అభినం దించారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మి సురేందర్, అదనపు కమీషనర్ రవీందర్, సెక్రెటరీ విజయలక్ష్మి, అన్నపూర్ణ సేవాదళ్ వ్యవస్థాపకుడు బాకం సంతోష్ కుమార్, సభ్యులు బుర్ర. మహేష్, గౌరీ శంకర్, ధర్మరాజు, మియాపురం శ్రీకాంత చారీ, రాజారపు భాస్కర్, గోల్కొండ శ్రీను, సత్యనారా యణ, రమాదేవి, రజిత, సతీష్, బండారు రవి, సుదర్శన్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రంగయ్య చెరువు కాల్వ వద్దు : కన్నారావుపేట రైతులు



నవతెలంగాణ-నర్సంపేట

తామపంటపొలాల్లో నుంచి రంగయ్య చెరువు కాల్వ తీయవద్దు అంటూ కన్నారావుపేట రైతులు డిమాండ్ చేశారు. సోమవారం ఆర్డీవోకార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. నల్లబెల్లి మండలం కన్నారావుపేట రెవెన్యూ గ్రామ పరిధిలోని రైతులు మాట్లాడుతూ రంగయ చెరువు రిజర్వాయర్ ఉపకాలువ కన్నారావుపేట నుండి రామతీర్థం గ్రామం వరకు నిర్మాణం చేపట్టాలని అధికారులు సర్వే చేపట్టారని తెలిపారు. ఈ కాల్వ తీయడం వల్ల ఈ ప్రాంత రైతులకు ఏమాత్రం ఉపయోగకరంగా ఉండదని పైగా నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు వాపోయారు. ఇంతకు ముందు ఆర్డీవో కు కెనాల్ నిర్మాణాన్ని ఆపాలంటూ విన్నవించగా పనులను నిలిపి వేశారని గుర్తు చేశారు. కన్నరావుపేటలో రంగాయ చెరువు రిజర్వాయర్ ఉపకాల్వ కెనాల్ పోవు మార్గంలో ఉన్న భూములు అన్ని ఇంకా పూర్తి స్థాయిలో పట్టాలు కాలేదని తద్వారా సమస్యలు వస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. నర్సంపేట ఎమ్మెల్యేను సంప్రదించగా కెనాల్ వద్దని ఎమ్మెల్యే కూడా సిఫార్సు చేశారని తెలిపారు. ఏడాది తిరిగి అధికారులు సర్వే చేపట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలోరైతులు బోద్దిరెడ్డి ప్రతాపరెడ్డి, సంపత్‌రెడ్డి, దేవేందర్, సనుప బద్రి, ఆయిల్ రెడ్డి, కాశిడి మల్లారెడ్డి, పల్నాటి రమేష్, ఆశోద శరత్, నిరంజన్‌రెడ్డి, వర్ధన్ పాల్గొన్నారు.

మిత్రుని కుటుంబానికి చేయూత



నవతెలంగాణ-బచ్చన్నపేట

బసిరెడ్డిపల్లి గ్రామం బండ కింది నరసింహులు విద్యుత్ షాక్ తో చనిపోవడంతో తోటి మిత్రులైన 2002-03 బ్యాచ్ మిత్రులు ఆయన జ్ఞాపకార్థం 50 వేల రూపాయలు కుటుంబానికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లేశం, బాల నరసయ్య, రవి, కర్ణాకర్, సిద్దేశ్వర్, కరుణాకర్, సిద్దులు, మిత్రులు పాల్గొన్నారు.

తెలంగాణ యాదవ మహాసభ ఉపాధ్యక్షులుగా పయ్యావుల ప్రవీణ్



నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ యాదవ మహాసభ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడిగా తొర్రూరు మండలానికి చెందిన పయ్యావుల ప్రవీణ్ యాదవ్ ను నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సూత్రపు రాజు యాదవ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రములో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యాదవ్‌ల హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ప్రతి ఒక్క యాదవ్‌పై ఉందన్నారు. ఐకమత్యంతో మన జాతి ఉనికిని కాపాడుకోవాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో యాదవ్‌లు ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, మల్లయ్య, బక్కయ్య, సురేష్, సంతోష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.


తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షులను కలిసిన వాసవి ఫౌండేషన్ ప్రతినిధులు



నవతెలంగాణ-బచ్చన్నపేట

వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ని మాజీ మంత్రి మారెప్ప, మాజీ ఎమ్మెల్యేలతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతూ జ్ఞాపికను అందివ్వడం జరిగింది. అనంతరం వాస్విక్ ఫౌండేషన్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న సేవ కార్యక్రమాల గురుంచి తెలిపారు. ఈ సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ ఫౌండేషన్ యాజమాన్యాన్ని అభినందిస్తూ ప్రజాక్షేత్రంలో ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుని నిస్వార్థంగా సేవలు అందిస్తే దేశం త్వరితగతిన వృద్ధి చెందుతుందన్నారు. నావంతు సహాయ సహకారాలు ఎప్పుడు కావాలన్న మీకు అందుబాటులో ఉంటానని తెలిపారు.

ప్రతీ గ్రామం ఆదర్శ గ్రామమవ్వాలి : ఎంపీపీ



నవతెలంగాణ-నర్మెట్ట

ప్రతి గ్రామం ఆదర్శ గ్రామంగా కావాలని ఎంపీపీ గోవర్ధన్ అన్నారు. సోమవారం నర్మెట్ట మండలంలోని ఇప్పాలగడ్డ గ్రామం పంచాయితీ పరిధిలో సర్పంచ్ నీరటి రాణీ సుధాకర్, ఎస్‌బీఎం కర్ణకర్ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రతి ఇల్లుని అంగన్వాడీ కేంద్రాల గ్రామ పరిసరాలని మండలంలోని పంచాయితీ కార్యదర్శి చేత, వివో ఎఫ్ఆర్‌ఏలని జట్టులుగా చేసి మొత్తం 169 గృహాలని 16 జట్టులగా విడిపోయి ఉదయం 7 నుండి మధ్యాహ్నం 12వరకు సర్వే చేసి గ్రామ చిత్రా పటం వేసిగ్రామ పాలకుల చేత సంబంధించిన పారిశుద్య అంశాలని నిరరతంగా కొనసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, ఎంపిడిఓ మోహిందిన్ ఎంపీఓ అరవింద్, మాజీ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుధాకర్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం నేలపోగుల గ్రామానికి చెందిన సముంద్రాల శ్రీనివాస్ ఇటీవలే మృతి చెందారు. సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకుంటూ వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 100 కేజీల బియ్యాన్ని నేలపోగుల కాంగ్రెస్ పార్టీ ఎంపిటిసి డాక్టర్ గుగ్గిల్ల నర్సయ్య అందించారు. వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ సెల్ సభ్యులు జోగురాజు, సీనియర్ నాయకులు ఆకుల సత్తయ్య, బండి సోమయ్య, గొల్ల కొమురయ్య మైల ఉప్పలయ్య సముద్రాల చంద్రమౌళి, సముద్రాల సోమశేఖర్, బోడ దావీదు,మల్యాల రాములు, మైల చిన్న సోమయ్య, మైల హరీష్, కమ్మరి సత్తయ్య, వడ్లకొండ సత్తయ్య, సముద్రాల రమేష్, కట్ల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆవుల హరీష్, రాజు, భాస్కర్, శివ శంకర్, బిక్షపతి, అబ్బయ్య, నాగరాజు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వీధి కుక్కల పట్టివేత : సింగారపు కుమార్

నవతెలంగాణ-తొర్రూరు

అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్కు ఇప్పటికీ 72 కుక్కల ను తరలించామని, అందులో 61 మేల్, 11ఫిమేల్ కుక్కలకి ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేయించామని మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్ తెలిపారు. సోమవారం కమిషనర్ మాట్లాడుతూ ప్రతిరోజు ప్రత్యేక శిక్షణ పొందిన వ్యక్తుల ద్వారా వార్డ్‌ల యందు కుక్కలను పట్టుకోవడం జరుగుతుందన్నారు. వాటికి రోజు అనిమల్ బర్త్ కంట్రోలు సెంటర్‌లోనే ఫుడ్ ప్రిపేర్ చేస్తున్నామని, వాటికి సపరేట్ కిచెన్ కూడా ఏర్పాటు చేశామన్నారు. రోజు ఐదు కుక్కలకు ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేస్తున్నామన్నారు. యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్లో 20 కుక్కలు ఉండేదాకా షెడ్లను ఏర్పాటు చేశామన్నారు. ఆపరేషన్ అయిన తర్వాత వాటిని రెండు రోజులు అబ్జర్వేషన్‌లో ఉంచి వదిలేస్తామన్నారు. కుక్కలు కరిచిన కూడా ఏం కాకుండా వాటికి ఆంటీ రాబిస్ ఇంజెక్షన్లు వేస్తున్నామని, ప్రజలు ఆందోళన చెందవద్దని తెలిపారు.

ఉపాధి హామీ కూలీలు ధరఖాస్తు చేసుకోవాలి : ఎంపీడీవో



నవతెలంగాణ-కొడకండ్ల

ఉపాధి హామీ పథకంలో కూలీ పని కోసం కూలీలు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో సురేంద్రనాయక్ అన్నారు. సోమవారం ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో కూలీలకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయడం జరిగిందని కూలీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కూలీలు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు వర్క్‌సైడ్‌లో పని చేస్తే 279 రూపాయల కూలీ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కుమారస్వామి టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల నెరవేర్చాలి



నవతెలంగాణ-లింగాలఘనపురం

కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని జనగామ మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని నెల్లుట్ల గ్రామంలో అంబెడ్కర్ చౌరస్తా సిపిఐ పార్టీ ప్రజా పోరు యాత్రలో భాగంగా జనగాం నుండి నెల్లుట్ల వద్ద ప్రజాపూరు యాత్ర రథసారథులు రాష్ట్ర నాయకులు తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు, సిపిఐ పార్టీ కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి, పంజాల రమేష్ పలు ప్రజా సమస్యలపై ప్రసంగించారు. పోడు భూముల రైతులకు పట్టాలు ఇవ్వాలని, ప్రభుత్వం ఇండ్ల స్థలాలు పట్టాలు ఇవ్వాలని, గిరిజన విశ్వవిద్యాలయం నిధులు కేటాయించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి రావుల సదానంద్,జిల్లా సహాయ కార్యదర్శి ఎం.జనార్ధన్,మండల నాయకులు బర్ల అంజయ్య,మోటికే యాదగిరి, గవ్వల అబ్బ సాయిలు, గురువెందుల వెంకన్న, పి.వీరస్వామి, ఎం.కుమార్, బి.రామ్ నర్సయ్య, పి.వెంకన్న, బి.షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణపై వివక్షత చూపుతున్న కేంద్ర ప్రభుత్వం

ఎంపీ పసునూరి దయాకర్, ఇంచార్జ్ ఎమ్మెల్సీ కోటిరెడ్డి



నవతెలంగాణ-జఫర్‌గడ్

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తెలంగాణపై వివక్షత చూపుతుందని ఎంపీ పసునూరి దయాకర్, ఇన్చార్జ్ ఎమ్మెల్సీ కోటిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కూనూర్ గ్రామంలో సోమవారం ఏర్పాటుచేసిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం మండల పార్టీ అధ్యక్షుడు పల్లెపాటి జయపాల్ రెడ్డి ఏర్పాటు చేయడం జరిగింది. మండలంలోని ఉప్పుగల్లు గ్రామం నుండి కోనూరు గ్రామం వరకు బైక్‌ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీ దయాకర్, ఇంచార్జ్ ఎమ్మెల్సీ కోటిరెడ్డి హాజరై మాట్లాడుతూ కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీకి కొండంత అండ, కలిసికట్టుగా బీఆర్ఎస్‌ను కాపాడుకోవాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేషన్‌గన్పూర్ ఎమ్మెల్యే తాటి కొండ రాజయ్య, జడ్పీ చైర్మన్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాకాల సంపత్ రెడ్డి, ఎంపీపీ సుదర్శన్, జెడ్పిటిసి ఇల్లందుల బేబీ శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ గుజ్జారి రాజు, వైస్ ఎంపీపీ కొడారి కనకయ్య, రైతు బంధు మండల కోఆర్డినేటర్ కడారి శంకర్, సర్పంచ్ ఇల్లందుల కుమార్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనానికి కడియం వర్గం దూరం హాజరు కాని సర్పంచ్

మండలంలోని సోమవారం కూనూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి వర్గీయులు దూరం అయ్యారు. కెసిఆర్ తలపెట్టిన ఆత్మీయ సమ్మేళనం ఉద్దేశం పార్టీ కార్యకర్తలు అందరూ మన స్పర్ధలు లేకుండా అందరూ ఒక దగ్గర కలిసి ఆత్మీయ సమ్మేళన ఏర్పాటు చేసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నిర్ణయించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో 10 గ్రామాలలో కడియం వర్గీయులు పాల్గొనలేదు. 10గ్రామ పంచాయతీలలో సర్పంచులు కొందరు మాత్రమే హాజరయ్యారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేసిన రామోజీ


నవతెలంగాణ-కొడకండ్ల

ఆపదలో ఆపన్న హస్తంగా సీఎంఆర్ఎఫ్ ఉపయోగపడుతుందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సిందే రామోజీ అన్నారు. సోమవారం మండలంలోని రామవరం గ్రామంలో లబ్దిదారురాలు ఇందిరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సర్పంచ్ మందుల శిరీష మల్లేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి సహకారంతో ఈ చెక్కును అందజేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తండా రేణుక, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

కార్పొరేట్లకు దోచిపెడుతున్న బీజేపీ

ఢిల్లీ గద్దెదిగే వరకు పోరాడుదాం

చాడా వెంకట్ రెడ్డి, తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు





నవతెలంగాణ-జనగామ

దేశ సంపదను కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఆదాని, అంబానీ లాంటి కార్పోరేట్ శక్తులకు దోచి పెడుతుందని సీపీఐ జాతీయ సమితి కార్యవర్గ సభ్యులు చాడా వెంకట్‌రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కేళ్లపల్లి శ్రీనివాసరావు మండి పడ్డారు. విభజన హామీలు అమలు చేయాలనీ సీపీఐ ఆధ్వర్యంలో బయ్యారం నుండి చేపట్టిన ప్రజాపోరు యాత్ర సోమవారం జనగామకు చేరుకుంది.వడ్లకొండ క్రాస్ రోడ్డు వద్ద భారీ స్వాగతం పలికారు. అక్కడి నుండి పాదయాత్రగా ప్రెస్టన్ గ్రౌండ్ చేరుకున్నారు. వివిధ గ్రామాల నుండి కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మాజీ ఎమ్మెల్యే సీపీఐ జనగామ జిల్లా కార్యదర్శి సి.హెచ్. రాజారెడ్డి అధ్యక్షత వహించగా వెంకట్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందన్నారు. బీజేపీని గద్దె దించే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అదాని ఆస్తులు ఒక్కసారి పెరగడానికి కారణం ఏమిటని ప్రశ్నించారు. అదాని ఆస్తుల గురుంచి మాట్లాడేందు కమిటీ ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వరంగ సంస్థలను అప్పనంగా అమ్మేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీకి ప్రజాస్వామ్యం, రాజ్యాంగం పై గౌరవం లేదన్నారు. మతోన్మాదంతో మణుధర్మ చొప్పిస్తుందన్నారు. వీటిపైన ప్రశ్నించన వారి గొంతు నొక్కుతుందన్నారు. వరవర రావు, సాయిబాబా లాంటి వారిని జైల్లో పెట్టినప్పుడే అర్థం అయిందన్నారు. బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలకు పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరల పెంపే ఉదాహరణ అన్నారు. బీజేపీ ఏ విభజన హామీలను ఎందుకు తుంగలో తొక్కరాని ప్రశ్నించారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ, ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ వంటి వంటి హామీలు ఎందుకు అమలు చేయలేదన్నారు. నీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా మరిచి పోయారని మండిపడ్డారు. వీటిపై కిషన్ రెడ్డి బండి సంజయ్ సమాధానం చెప్పాలన్నారు. సీపీఐ ప్రజల కోసమే పోరాటాలు చేస్తుందన్నారు. బయ్యారం ఉక్కును వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తన అల్లుడికి లీజుకు ఇస్తే అడ్డుకుంది సీపీఐ అన్నారు. దీని వలన వేలాది మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. ఇప్పటికైనా విభజన హామీలను అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్‌గుడిసెలు వేసుకున్న పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంలోను నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. గుడిసెలు వేసుకున్న వారికీ ఇండ్లు కట్టిస్తామని తనతోస్వయంగా చెప్పారన్నారు. ఎప్పటికైనా ఇవ్వాలని, సొంత జాగా ఉన్న వారికీ 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ విభజన హామీలు అమలు చేయాలనే డిమాండ్ తోనే పోరుయాత్ర చేపట్టడం జరిగిందన్నారు. 36 మండలాల్లో పర్యటించి లక్ష మందిని కలిశామన్నారు. ఎర్రటి ఎండను లెక్క చేయకుండా ఈ యాత్ర సాగుతుంది అన్నారు. తెలంగాణ ఏర్పాటు సందర్భంగా అనేక హామీలు ఇచ్చారన్నారు. వాటిని సాదించాలనే లక్ష్యంతోనే పోరుయాత్ర చేయడం జరుగుతుందన్నారు. 9 ఏండ్లుగా మోసం చేసిన బీజేపీ ఇంకా నమ్మిస్తే ప్రజలు ఊరుకోరన్నారు. ఇప్పటి అయినా విభజన హామీలు అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ నెల 5 హన్మకొండలో జరిగే భారీ బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ సందర్భంగా కళాకారుల ఆటపాటాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కొరిమి రాజ్ కుమార్,కర్రె భిక్షపతి, తమ్మెర విశ్వేశ్వరరావు,పంజాల రమేష్, ఎన్ జ్యోతి, పాతూరి సుగుణమ్మ, ఎస్‌కె.బాష్మియా, ఆది సాయన్న, మంద సదాలక్ష్మి ఆకుల శ్రీనివాస్, చొప్పరి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు


















నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ శశాంకకు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సుధాకర్‌కు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రెండో విడుదల పంపిణీ వేగవంతం చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 96వ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షణీయమన్నారు. దొడ్డి కొమరయ్య ట్యాంక్ బండ్ పై విగ్రహం పెట్టాలని, అలాగే పాఠ్యపుస్తకాలలో వారి చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు పయ్యావుల మల్లయ్య, ఉపాధ్యక్షులు కొమ్ము నబోయిన యాకయ్య దూదిమెట్ల మోహన్‌రావు, కోశాధికారి గంద్రకోటి కుమార్, సహాయకార్యదర్శులు పరిషబోయిన మహేష్, మంచాల హరీష్, గుదే రమేష్, గుండ్రాతి మడుగు గ్రామ సర్పంచ్ జంగలి హరిప్రసాద్‌యాదవ్, నాయకులు అమ్మడగాని రఘు, చిన్నాలకట్టయ్య, ఊడుగులు ఐలయ్య, వెంకటేష్, నదునూరు లింగయ్య, నీలారపు సంపత్, బాయ్యా శ్రీను, గజ్జి మల్లేష్, ముత్తయ్య, రాజు పాల్గొన్నారు.

అమరుల ఆశయాలను కొనసాగించాలి : వీరారెడ్డి

దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో హక్కుల సాధన కోసం యువత ఉద్యమించాలని భగత్ సింగ్ స్టడీ సర్కిల్ అధ్యక్షుడు కళ్లెం వీరారెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం భగత్ సింగ్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూభూమి కోసం భుక్తి కోసం తెలంగాణ ప్రజల విముక్తి కోసం, ఏడవ నైజాం నవాబు మీర్‌ఉస్మాన్ అలీ ఖాన్ నిరంకుశ పాలనకు, విసునూర్ దేశముఖ్ రాపాక రామచంద్రారెడ్డి ఆగడాలకు వెట్టి చాకిరికి వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో జరిగిన పోరాటంలో దొడ్డి మల్లయ్యతో పాటు దొడ్డి కొమరయ్య కూడా చురుకుగా పాల్గొన్నారు అని, ఇది సహించని రామచంద్రారెడ్డి తల్లి జానకమ్మ మస్కిన్‌అలీ నాయకత్వంలో40 మంది గుండాల చేత ఆంధ్ర మహాసభ నాయకులపై దాడులు చేయించి,విచక్షణారహితంగా కాల్పులు జరపడంతో 1946 జులై 27న దొడ్డి కొమరయ్య అమరుడయ్యాడన్నారు. అప్పటి నుండి శాంతియుతంగా సాధారణంగా జరిగిన పోరాటం సాయుధ పోరాటంగా రూపుదిద్దుకొని నిజాం నవాబ్ నిరంకుశ పాలనకుచరమగీతం పాడి ఆయన అమరత్వంతో తెలంగాణ విముక్తి సాధ్యమైందన్నారు. కొమురయ్య అమరుడై దాదాపు ఏడున్నర దశాబ్దాల తర్వాత ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించాలనే ప్రభుత్వ నిర్ణయం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్టడీ సర్కిల్ ప్రధాన కార్యదర్శి గంగాధరి శ్రీనివాస్, కోశాధికారి కొమీరే ఉప్పలయ్య సభ్యులు సోమగోవర్ధన్, తండసదానందం, గొర్రె శ్రీనివాస్, దోసపాటి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తిదాయకుడు దొడ్డి కొమురయ్య : కలెక్టర్ శశాంక

భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం ప్రాణాలర్పించిన మహోన్నత వ్యక్తి దొడ్డి కొమరయ్య అని జిల్లా కలెక్టర్ శశాంక కీర్తించారు. సోమవారం ఐడిఓసిలోని సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య జయంతి పురస్కరించుకొని కలెక్టర్ దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాల సమర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు అభిలాష అభినవ్, డేవిడ్ జిల్లా బీసీ సంక్షేమ అధికారి నరసింహ స్వామి, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, జిల్లా యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో...

దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూల మాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, అర్ఐలు సురేష్,లాల్ బాబు, పూర్ణ చందర్, ఎస్.బి ఇన్స్పెక్టర్ ఫనిధర్, డీసిఆర్‌బి ఇన్స్పెక్టర్ బాలాజీ వరప్రసాద్,సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,రూరల్ సీఐ రమేష్, డీపీఓ సిబ్బంది ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా దొడ్డి కొండయ్య జయంతి వేడుకలు

లింగాలగణపురం: మండల కేంద్రంలో లింగాల గణపురం కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 96వ జయంతి ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం మండల అధ్యక్షులు బండ చంద్రమౌళి, మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి గవ్వల మల్లేశం, పిఎసిఎస్ చైర్మన్ మల్ల శ్రీశైలం, ఎంపీటీసీ కేమిడి బిక్షపతి, కురుమ సంఘం నాయకులు, చౌదరిపల్లి విజయ భాస్కర్, కేమెడీ వీరసాయి మల్లేశం, ఉపసర్పంచ్ కేమిడి కవిత వెంకటేష్, కేమిడీ యాదగిరి, కర్రే కృష్ణ, మోటే వీర స్వామి, రేగు శ్రీశైలం, బంద్రు సత్తయ్య కేమిడీ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : దొడ్డి కొమరయ్య 96వ వర్ధంతిని ఉప్పరపల్లి కురుమ సంఘం ఆధ్వర్యంలో కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. సోమవారం కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి బీరయ్య దేవాలయ ప్రాంగణంలో కురుమ సంఘం కమిటీ అధ్యక్షులు కంచ గట్టయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు యార ముత్తయ్య హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి కురుమ సంఘ కమిటీ అధ్యక్షులు కంచ కట్టయ్య, కార్యదర్శి కుండె కుమార్, సలహాదారు కంకల కూమార్, అల్లి వెంకన్న, కంచ శ్రీనివాస్, కుండె నరేష్, కెంచ మహెందర్, కంకల మల్లేశం, కంకల సురేష్, తదితరులు పాల్గొన్నారు

దేవరుప్పుల : దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను మండలంలోని కడవెండిలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య స్తూపం వద్ద కొమురయ్య చిత్రపటానికి పూల మాలవేసినివాళులర్పించి, వారి కుటుంబీకులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోతిరెడ్డి బెత్తినా రెడ్డి,మండల ఎంపిపి బస్వ సావిత్రి మల్లేశం, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి, బిఆర్ఎస్ మండలాధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ పాల్గొన్నారు.

రజక వృత్తిదారుల సంఘం అధ్యక్షులు పైండ్ల వెంకటరమణ, దొడ్డి కొమురయ్య మూవీ డైరెక్టర్ సేనాపతి, భారత రాష్ట్ర కార్యదర్శి ఎంబీఎస్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు తాడూరి శ్రీనివాస్, బోయ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మీనగా గోపి బోయ, తెలంగాణ ప్రజల పార్టీ అధ్యక్షులు మురళీధర్ గుప్తా, గంగిరెద్దుల రాష్ట్ర అధ్యక్షులు దిండి కనకయ్య, గాండ్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణ్, తెలంగాణ విశ్వకర్మ రాష్ట్ర అధ్యక్షులు కాలే జగన్నాథం, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోతి ఇంద్ర, సావిత్రి బాయి పూలే ఫౌండేషన్ పరమేశ్వర్,ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పవార్ నాయక్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, గ్రామ ఉప సర్పంచ్ కాశబోయిన నగేష్, దుబ్బాక రత్నాకర్ రెడ్డి, మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు, గ్రామ పార్టీ అధ్యక్షులు తాటిపెల్లి మహేష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నక్క రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాషిపాక బిక్షపతి, మండల కో ఆప్షన్ మెంబర్ ఎండి మజార్ పాష, విజయ్, కడవెండి వార్డు సభ్యులు,కడవెండి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బయ్యారం : మండల పరిధిలోని కొత్తపేటలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సభలో వక్తలు ఏజెన్సీ గౌడ్ కుల స్థుల సమస్యల పై రాజకీయ పార్టీల వైఖరిని స్పష్టం చేయాలంటూ డిమాండ్ చేశారు. పాపన్న వర్ధంతి సభ కొత్తపేటలో సోమవారం జరిగింది. ముందుగా బస్‌స్టాండ్ సెంటర్లో గల సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సభలో ఏజెన్సీ గౌడ పరిరక్షణ కమిటి గౌరవ సలహాదారు, ప్రముఖ పాత్రికేయులు కొత్త వెంకన్న, అధ్యక్షులు నరాటి వెంకన్న, బత్తిని రామ్మూర్తి గౌడ్, బుర్ర రమేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గట్టు రమేష్, మండ రవి, సమ్మెట ఉపేందర్, కారు బూతుల రామ్మూర్తి, కొండా శ్రీను, చిర్రా రవి, కొత్తా వినయ్, గండు సురేష్, పాలకుర్తి కొమరయ్య, శామకూరి మల్లయ్య, గండు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడ : తెలంగాణ సాయుధ పోరాట తొలి అమమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయమని యాదవ సంఘం మండల గౌరవ అధ్యక్షులు లెంకలపెల్లి శ్రీను అన్నారు. తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతిని పురస్కరించుకొని సోమవారం మండలకేంద్రంలోని పశు సంవర్ధక శాఖ కార్యాలయ ఆవరణలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు తోటకూరి మధు, బొల్లం రవి, రాజు, రవి, కుమార్, అశోక్, కుమార స్వామి, బండి మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.



పింఛన్ల కోసం పడిగాపులు!

నాలుగు రోజులుగా వృద్ధులు, వికలాంగుల నిరీక్షణ




నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ఆసరా పింఛన్ల కోసం లబ్దిదారులకు పడిగాపులు తప్ప డం లేదు. మండలంలోని మడిపల్లి గ్రామ పోస్ట్ ఆఫీస్ వద్ద నాలుగు రోజులుగా మండుటెండలో వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. సాంకేతిక లోపాల కారణంగా పింఛన్ల పంపిణీ నిలిపివేయడంతో వృద్ధులు రోజు మధ్యాహ్నం వరకు మండు టెండలో వేచి ఉండి నిరాశతో వెనుదిరుగుతున్నారు. ఎండ వేడి తాళలేక పోస్ట్ ఆఫీస్ ఎదుట కార్డులు వరుసలో పెట్టి తమ వంతు కోసం వేచి చూస్తున్నారు. ప్రతినెలా ఆలస్యంగా పింఛన్లు ఇస్తుండడంతో లబ్దిదారులు అవసరాలు తీర్చుకోలేక అవస్థలు పడుతున్నారు.ఉదయం కొంతమంది భోజనం చేయకుండా పోస్ట్ ఆఫీస్ వద్దకు వచ్చి మధ్యాహ్నం వరకు అర్ధాకలితో అలమటిస్తున్నారు.నాలుగు రోజులుగా పింఛన్ల కోసం తిరుగుతున్న సర్వర్ మొరాయింపుతో డబ్బులు తీసుకోలేకపోతున్నామని వాపోతున్నారు.సాంకేతిక సమస్యలతోనే పింఛన్లు పంపిణీలో ఆలస్యం అవుతుందని పోస్ట్ సిబ్బంది పేర్కొంటున్నారు. సోమవరపుకుంటతండా గ్రామం నుంచి సుమారు 110 మందికి పైగా వృద్ధులు,వితంతువులు,వికలాంగులు,ఒంటరి మహిళలు పింఛన్ల కోసం తండా నుండి నాలుగు కిలోమీటర్ల దూరం వెళ్లి పింఛన్లు తీసుకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది.నడవలేని పరిస్థితిలో ఉన్న వృద్దులు ఆటోకు రాను పోను చార్జీ రూ.150 నుండి 200 రూపాయలు చెల్లించి పింఛన్ల కోసం మడిపల్లి గ్రామంలో ఉన్న పోస్ట్‌ఆఫీస్ వద్దకు వెళ్లాల్సిన పరిస్థితి నేలకొందని వృద్దులు వాపోతున్నారు. నూతనంగా ఏర్పడిన సోమవరపుకుంట తండా గ్రామపంచాయతీ భవనంలో పింఛన్లు ఇచ్చే విధంగా సంబంధిత అధికారులు కృషి చేయాలని తండావాసులు కోరుతున్నారు.ఈ సమస్యల పరిష్కారానికి నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోనే పింఛన్ మొత్తాలు వేయాలని లబ్దిదారులు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ చేపట్టాలి

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అర్.ఎల్.మూర్తి



నవతెలంగాణ-మహబూబాబాద్

టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీ పై హైకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ చేపట్టాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి అన్నారు. సోమవారం మహబూబాద్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం మహ-బాద్ పట్టణంలోని స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు మధు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు, ఉస్మానియా యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్ ఆర్ఎల్ మూర్తి హాజరై మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ జరిగి ఇన్ని రోజులు అవుతున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. పేపర్ లీకేజీ వలన నష్టపోయిన ప్రతి నిరుద్యోగి నెలకు 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని కోరారు. బోర్డు సభ్యుల నుండి చైర్మన్ దాకా అందరినీ భర్తరఫ్ చేయాలని, పేపర్ లీకేజ్ పారదర్శకంగా విచారణ జరిపి ఎంత పెద్ద వ్యక్తులు ఉన్న కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ సంఘటన పైన సీఎం కేసీఆర్ తక్షణమే స్పందించి తెలంగాణ సమాజానికి బహిరంగంగా వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల పక్షాన పేపర్ లీకేజీ పై సమగ్ర దర్యాప్తున కోరుతూ ఈనెల 11న ఇందిరాపార్క్ వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహాదీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. తెలంగాణలోని విద్యారంగ సమస్యలు, నిరుద్యోగం అంశల పై ఈనెల 4,5,6 తేదీల్లో సిద్దిపేటలో రాష్ట్రస్థాయి వర్క్‌షాపు నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కేలోత్ సాయి కుమార్,జిల్లా ఉపాధ్యక్షుడు వీరబాబు, జిల్లా సహాయ కార్యదర్శులు గుగులోత్ సూర్య ప్రకాశ్, గందసిరి జ్యోతి బసు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

ఈనెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలి

తహసీల్దార్ జి.నాగేంద్రప్రసాద్

నవతెలంగాణ-తొర్రూరు

ప్రభుత్వ భూములలో ఇండ్లు కట్టుకొని 2020 జూన్ రెండు కంటే ముందు నివాసముంటున్న వారు ప్రభుత్వ ఉత్తర్వులు 58, 59 ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని తహసిల్దార్ జి.నాగేంద్రప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 58, 59 ఉత్తర్వుల కింద ప్రభుత్వ భూములలో ఉన్నవారు ఏప్రిల్ ఒకటి నుండి 30వ తేదీ వరకు గడువు ఉన్నందున మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అలాగే తిరస్కరించిన దరఖాస్తులు కూడా మరోసారి దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.




బేబక్క ఆశయ సాధనకే ఉద్యమిద్దాం

నవతెలంగాణ-మహబూబాబాద్

గోదావరిలోయ ప్రతిఘటన పోరాట ఉద్యమ సీనియర్ నాయకురాలు నిమ్మగడ్డ సరోజిన (బేబక్క) ఆశయ సాధనకు ఉద్యమించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న పిలుపు నిచ్చారు. సోమవారం నిమ్మగడ్డ సరోజిన సంతాప సభను సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బట్టు అంజయ్య భవనంలోపుల్లన్న అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వెంకన్న, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్యలు మాట్లాడారు. బేబక్క 1979 నుండి విప్లవోద్యమంలో కీలక పాత్రను పోషించిందన్నారు.తనతల్లి పాలడుగు మల్లికాంబ ఇచ్చిన స్ఫూర్తితో చిన్నతనం నుండి కమ్యూనిస్టు భావజాలంతో ప్రజల కోసం క్రియాశీల కార్యకర్తగా పనిచేసిందని, ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆదివాసి హక్కుల కోసం, పోడు భూముల రక్షణ కోసం అలుపెరగకుండా పోరాడిందని మహిళా అని కూడా చూడకుండా రాజ్యం బేబక్క పై బాంబు కేసులు, తప్పుడు కేసులు బనాయించి అక్రమంగా జైలులో బంధించిందన్నారు. విప్లవ పార్టీ రాజకీయాలను నరనరాన జీర్ణించుకున్న వీర వనిత బేబక్క అని, బేబక్క ఆశయాలను ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు బొమ్మిన బోయిన అనసూర్య ,ఎస్కే బాబు, సక్రు, హెచ్. లింగన్న, యాస వెంకట నారాయణతో పాటు సామ పాపయ్య, తాజ్ పాషా, తెల బోయిన లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

నిప్పు కనిక అనుకుంటే పొరబడ్డట్లే



నవతెలంగాణ-కొత్తగూడ

భూమిని చీల్చుకుంటూ వచ్చిన నిప్పు కనిక అనుకుంటే మనం పొరపడ్డట్లే... ఎందుకంటే అది నిప్పు కనిక కాదండోయ్ అస్తమిస్తున్న ఎర్రని సూర్యుడు. ఈ అద్భుత దశ్యం సోమవారం సాయంత్రం 'నవతెలంగాణ' కెమెరాకు చిక్కింది. రోడ్డువెంట వెళ్లే ప్రజలు, వాహనదారులు ఈ దృశ్యాన్ని ఆసక్తిగా తిలకించారు.

5న ఉచిత మెగా వైద్యశిబిరం

నవతెలంగాణ-సంగెం

మండలంలోని పల్లారుగూడ విధాత స్కూల్ పదవ వార్షికోత్సవం సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఈనెల 5న నిర్వహిస్తున్నట్టు కరస్పాండెంట్ సింగారపు లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలతోపాటు పరిసర గ్రామాల ప్రజలు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వైద్యశిబిరంలో డాక్టర్ రాజేంద్రప్రసాద్ రెడ్డి, డాక్టర్ వర్షారెడ్డి, డాక్టర్ సంజీవ సందీప్ వర్మ చికిత్సలు అందిస్తారని తెలిపారు. డాక్టర్ అంబటి అజయ్ కుమార్ ఎముకల,కీళ్ల,వెన్నుముకకు సంబంధించిన చికిత్సలు అందిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కక్కెర్ల కుమారస్వామి, జీపీ కార్యదర్శి అజయ్, వార్డు మెంబర్ గుగులోతు కిషన్, కక్కర్ల ప్రవీణ్,సింగారపు వేణు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







వరంగల్ మార్కెట్‌కు నాలుగు రోజులు సెలవు

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ (ఏనుమాముల) వ్యవసాయ మార్కెట్ కు నాలుగు రోజులపాటు సెలవులు ఉన్నట్లు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దిడ్డి భాగ్యలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం బాబు జగ్జీవన్ రావు జయంతి, శుక్రవారం గుడ్ ఫ్రైడే, శనివారం వారాంతపు యార్డ్ బందు, ఆదివారం వారాంతపు సెలవు మొత్తం నాలుగు రోజులు మార్కెట్ యార్డు బంధు ఉంటుందని తెలిపారు. కావున సెలవు రోజులలో రైతు సోదరులు తమ పంట ఉత్పత్తులను మార్కెట్ యార్డుకు తీసుకు వచ్చి ఇబ్బందులు పడవద్దని కోరారు. తిరిగి సోమవారం నుండి క్రయవిక్రయాలు యధావిధిగా జరుగుతాయని ఆమె తెలిపారు.

ఫామ్‌ఫండ్ నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-రాయపర్తి



మండలకేంద్రం శివారులోని రెండు పడక గదుల ఇండ్ల సమీపంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఫామ్ ఫండ్ నిర్మాణా పనులను సోమవారం సర్పంచ్ గారె నర్సయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 12 లక్షల వ్యయంతో పనులను చేపడుతున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలో ఉన్న ఉపాధి హామీ కూలీలకు చేతినిండా పని దొరుకుతుంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రతి పథకం చిరస్మరణీయంగా నిలిచిపోతున్నాయని వ్యాఖ్యానించారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సారథ్యంలో అధిక నిధులు చేకూరుతున్నాయని తెలిపారు. మంత్రిచొరవతో గ్రామం అభివృద్ధి చెందు తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి గుగులోత్ అశోక్ నాయక్, కరోబార్ రామచంద్రయ్య, ఫీల్డ్‌అసిస్టెంట్ ఉమా, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మజీద్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కొంకపాక లో సోమవారం మజీద్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన మైనార్టీ దాతలు మజీద్ నిర్మించడానికి ముందుకురాగా సర్పంచ్ వర్కాల రమేష్, యంపీటీసీ కరిమిల్ల మోహనరావు, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, మండల కోఆప్టెడ్ సభ్యులు షబ్బీర్, సొసైటీ వైస్ చైర్మన్ మధుసూదన్ రావు తదితరులు తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మహమ్మద్‌అలీ, ఖమ్మం ముస్లిందాతలు,మతపెద్దలు అబూబకర్,మోయిన్, యాకూబ్, మాజీ సర్పంచ్ గోపగాని రాజు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు వివేక్, దండు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-కాశిబుగ్గ



వరంగల్ వ్యవసాయ మార్కెట్ సమీపంలోని కోట చెరువులో ఇటీవల ప్రమాదవ శాత్తుపడి మృతి చెందిన కిరణ్ సింగ్, దీపక్‌సింగ్ ల కుటుంబానికి బిఆర్ఎస్ 14వ డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ ఆర్థిక సహాయం అందించారు. ఈమేరకు సోమవారం చాకలి ఐలమ్మ నగర్‌కు వెళ్లి మతుల తల్లిదండ్రులు లక్ష్మీబాయ్, లకన్ సింగ్ లను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లకన్ సింగ్ కుటుంబ పరిస్థితిని ఎమ్మెల్యే ఆరూరి రమేష్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రభుత్వపరంగా సహాయం అందించేందుకు తన వంతుకృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఐలమ్మ నగర్ బిఆర్ఎస్ అధ్యక్షుడు తాడేం బాబు, నాయకులు మచ్చర్ల స్టాలిన్, ముకేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి

నవతెలంగాణ-నడికూడ



ఛత్రపతి శివాజీ మహారాజ్ 343వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ బీసీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వరికెల కిషన్‌రావు సోమవారం నడికూడ మండల కేంద్రంలో చత్రపతి శివాజీ విగ్రహం పూల మాల వేసి నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ స్వరాజ్యం నిర్మాణం కోసం పాటుపడ్డాడని ఆయనను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైె నా ఉందన్నారు. ఆరె సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు లోకేటి నగేష్ మాట్లా డుతూ చత్రపతి శివాజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం నాయకులు వాంకే రాజు, వంకే లక్ష్మయ్య, లోకేటి శ్రీనివాస్, తోర్నా రాజేశ్వరరావు, బాధరగాని శ్రీధర్, మోర్తాల పున్నంచందర్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు హర్షణీయం

నవతెలంగాణ-రాయపర్తి



సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందుండే లయ న్స్ క్లబ్ సేవలు హర్షనీయం అని ఎస్సై బండారి రాజు అన్నారు. సోమవారం పదవ తరగతి పరీక్షలు ప్రారంభ మైన సందర్భంగా వర్ధన్నపేట లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బిల్లా సుభాష్‌రెడ్డి ఆధ్వర్యంలో కొమరవెల్లి ప్రశాంత్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఎస్సై చేతుల మీదుగా విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లు వంపిణీ చేశారు. విద్యార్థులకు ఆరురోజులపాటు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడానికి లయన్స్‌క్లబ్ సిద్ధంగా ఉండడం సంతోషకారం అన్నారు. పరీక్ష రాసి ఇండ్లకు తిరుగు ప్రయాణమవుతున్న విద్యార్థుల అలసట తీర్చడానికి లయన్స్ క్లబ్ చేపట్టిన కార్యక్రమం అభినందనీయం అన్నారు. మండల వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్న వర్ధన్నపేట లయన్స్ క్లబ్ సభ్యుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైతు కోఆర్డినేటర్ ఆకుల సురేందర్ రావు, క్లబ్ జిల్లా నాయకులు కెలింగమూర్తి, సుదర్శన్ రెడ్డి, కష్టారెడ్డి, సునీల్, అనిల్, సంతోష్, పేరాల మధు తదితరులు పాల్గొన్నారు.

పెరుమాళ్ళకు మహానంది జాతీయ పురస్కారం

నవతెలంగాణ-కాశిబుగ్గ



నగరంలోని కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన, సామాజికవేత్త, తెలంగాణ భూములు, చెరువుల పరిరక్షణ మండలి చైర్మన్ పెరుమళ్ళ లక్ష్మణ్ మహానంది జాతీయ పురస్కా రాన్ని అందుకున్నారు. తెలుగువెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాదులోని త్యాగరాయగానసభ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో సామాజిక సేవారంగంలో విశిష్టమైన కృషిచేసిన వారిని గుర్తించి ఉగాది మహానంది జాతీయ పురస్కారాలను అందించారు. వరంగల్ జిల్లా నుండి కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన పెరుమళ్ళ లక్ష్మణ్ చేస్తున్న సామాజిక కార్యక్రమాలను గుర్తించి వేదిక గౌరవ అధ్యక్షుడు, గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత బ్రహ్మశ్రీ వంగల శాంతి కష్ణచార్య చేతుల మీదుగా లక్ష్మణ్ అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి అవార్డు అందించిన తెలుగు వెలుగు సాహితి వేదిక ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదేస్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని అన్నారు.

నల్ల బ్యాడ్జీ, జెండాలతో కాంగ్రెస్ నిరసన



నవతెలంగాణ-కాశిబుగ్గ

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం పీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ ఆధ్వర్యంలో వెంకట్రామ జంక్షన్ సమీపంలో నల్ల బ్యాడ్జీలు, జెండాలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్రతో ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే ప్రధాని తప్పుడు కేసులు బనాయిస్తూ, కక్ష సాధిం పు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. కార్యక్రమంలోసందేల లాజర్, జంగం ప్రభా కర్, నర్మెట చిన్ని, అనంతరావు, కాంతమ్మ మస్తాన్, చంద్రమౌళి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

పరకాల కారాగారం నుండి ఖైదీపరార్

నవతెలంగాణ-పరకాల





పరకాల సబ్‌జైలులో సోమవారం ఉదయం 6 గంటలకు జైలు శిక్ష అనుభవిస్తున్న మహమ్మద్ గౌస్ పాషా చెత్త వేస్తూ సిబ్బందికి కండ్లకు గంతలు కప్పి పరారైన సంఘటన చోటు చేసుకుంది. స్థానిక జైలు సూపరింటెండెంట్ ప్రభాకర్‌రెడ్డి కథనం ప్రకారం రోజువారి పనిలో భాగంగా మున్సిపాలిటీ ట్రాక్టర్ చెత్త తీసుకోవడానికి వచ్చిన క్రమంలో జైలు సిబ్బంది సమక్షంలో ఖైదీలు చెత్తను అందించడం జరుగుతుంది. ఈ క్రమంలో సోమవారం ఉదయం 6 గంటల సమయంలో ముగ్గురు సిబ్బంది, ఏఆర్ కానిస్టేబుల్ విధులు నిర్వర్తిస్తున్నారు. గౌస్‌పాషా చెత్తను ట్రాక్టర్లో పోస్తున్నట్టుగా నటిస్తూ జైలు పక్కనే ఉన్న స్థానిక మున్సిపల్ వైస్‌చైర్మన్ రేగురి జైపాల్‌రెడ్డి ఇంటి సమీపం నుండి ఎస్సార్ స్కూల్ కాంపౌండ్ దూకి పారిపోతుండగా అప్రమత్తమైన ముగ్గురు జైలు సిబ్బందితోపాటు ఏఆర్ కానిస్టేబుల్ పట్టుకునేందుకు యత్నిస్తుండగా చిక్కినట్లే చిక్కి దొరకకుండా పారిపోయాడు. దీంతో సిబ్బంది ద్విచక్ర వాహనంపై గాలింపు చర్యలు చేపడుతూ విలీన గ్రామాలైన రాజపేట, సీతారాంపురంలో వెదికారు. ఖైదీ మహమ్మద్ గౌస్‌పాషా మలుగు జిల్లా ఏటూరు నాగారం ప్రాంతానికి చెందిన వాడు కాగా ఇటీవల మార్చి 18న జయశంకర్‌భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ పోలీస్‌స్టేషన్ నుండి అత్యాచారానికి పాల్పడిన సంఘటనలో జైలుకు వచ్చినట్లు వారు తెలిపారు. ఈ సంఘటనపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు జైలుసూపరింటెండెంట్ తెలిపారు.

బాధ్యులపై చట్టపైన చర్యలు తీసుకుంటాం :

జిల్లా సబ్ జైల్ అధికారి విజయదేని


మహమ్మద్ పాషా జైలు నుంచి పారిపోవడంతో వెంటనే అధికారులు అప్రమత్తమై కేంద్రకారాగార అధికారుల సహకారంతో చాకచక్యంగా మధ్యాహ్నం 1.30 పరకాల కామారెడ్డి పల్లి రహదారి మధ్యలో లలితా రెస్టారెంట్ ప్రాంతంలో ఖైదీని గుర్తించి తిరిగి సబ్ జైలుకు పంపడం జరిగింది.

ఈ విషయమై జిల్లా సబ్‌జైలు అధికారి విజయదేని మాట్లాడుతూ మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు కేంద్రకారాగార అధికారి మా సిబ్బందితో లలిత రెస్టారెంట్ ఎదురుగా పొలాలలో ఖైదీని గుర్తించి తిరిగి సబ్ జైల్ కు తీసుకొని రావడం జరిగిందని తెలిపారు. దీనికి బాధ్యులైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రజావాణిలో అధికారి ఇష్టారాజ్యం

• సెల్ ఫోన్‌లో చాటింగ్ చేస్తున్న ఓ వింగ్ అధికారి • ప్రజావాణికి అనాసక్తి చూపుతున్న బాధితులు

నవతెలంగాణ-వరంగల్



ప్రజావాణిలో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు ప్రజావాణికి వచ్చి వినతులు అందజేసిన సమస్యలు పరిష్కారం కావడం లేదని ప్రజావాణికి రావడానికి బాధితులు అనాసక్తి చూపుతున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. ఓ వినతిదారుడుపై తమ సమస్య పరిష్కారం కావడానికి ఇంకెన్ని సార్లు రావాలని అధికారులాను నిలదీయడంతో బాధితులపై ఓ టౌన్ ప్లానింగ్ అధికారి పరుష పదజాలం ఉపయోగించాడని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. బల్దియా కమిషనర్ ఇటీవల పదోన్నతిపై వరంగల్ జిల్లా కలెక్టర్‌గా నియామకం కావడం వలన అప్పటి నుండి నేటి వరకు పూర్తిస్థాయి కమిషనర్ లేకపోవడంతో ప్రజావాణిలో అధికారులు సరైన సమయానికి రాకపోవడం, మరి కొంతమంది అధికారులు ఏదో ఒక సాకు చెప్పి ప్రజావాణికి రాకపోయేసరికి అధికారులకు కేటాయించిన కుర్చీలు ఖాళీగా ఉన్నాయనీ, ఇలా ఉంటే సమస్య ఎవరికి చెప్పుకోవాలో తెలవడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక వింగ్ అధికారి ప్రజావాణికి వచ్చిన సమస్యలను పట్టించుకోకుండా తమ సెల్‌ఫోన్‌లో నిమగ్నమై ఉండటంవల్ల వచ్చిన బాధితులు అధికారుల తీరు చూస్తే ఇంకెప్పుడు మారుతుందో అని పలువురు అనుకుంటున్నారు.

ప్రజావాణికి వచ్చిన కొన్ని వినతులు

బల్దియా పరిధి 13వ డివిజన్ వీవర్స్ కాలనీ సీసీ రోడ్డు లేక వర్షాకాలంలో రోడ్డుమీద మోకాళ్ళ లోతు నీళ్లు చేరుతున్నాయనీ, అదేవిధంగా ఎండాకాలంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని సదానందం వినతి పత్రం అందజేశారు. ఉద్యానవన విభాగంలో విధులు నిర్వర్తిస్తున్న నాన్‌అవుట్ సోర్సింగ్ ఎస్‌హెచ్‌జీ లేబర్ ఉద్యోగ కార్మికులకు రూ. 26వేలు వేతనాలు పెంచాలని సీ ఐ టీ యు కోశాధికారి సింగారపు బాబు అధ్వర్యంలో అదనపు కమిషనర్ రవీందర్ కు వినతి పత్రం అందజేశారు.

ప్రజావాణి 32 వినతులు

సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బల్దియా కు చెందిన వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు.సోమవారం ప్రజావాణిలో మొత్తం 32 ఫిర్యాదులు రాగా, విభాగాల వారిగా ఫిర్యాదులు ఇంజనీరింగ్ విభాగం 06 టౌన్ ప్లానింగ్ విభాగం 18 , పన్నుల విభాగం 03 , ప్రజారోగ్య , శానిటేషన్ విభాగం. 02 నీటి సరఫరా విభాగం 03,ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ రవీందర్ యాదవ్, ఎస్. ఈ లు కష్ణ రావు,ప్రవీణ్ చంద్ర, సిఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, సెక్రటరీ విజయ లక్ష్మి, బయలజీస్ట్ మాధవ రెడ్డి,డిఎఫ్ ఓ శంకర్ లింగం, డిప్యూటీ కమిషనర్లు శ్రీనివాస్ రెడ్డి, జోనా, ఎంహెచ్‌ఓ జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే అరూరి



నవతెలంగాణ-కాజీపేట

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రతీసంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి మరింత లోతుగా తీసుకువెళ్లాలని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ వరంగల్ 43,44,45 డివిజన్ల బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని భట్టుపల్లిలోని కేసీఆర్ గార్డెన్స్‌లో నిర్వహించగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే అరూరి రమేష్‌కు పార్టీ కార్యకర్తలు కడిపికొండ నుండి భట్టుపల్లి వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి కే సీఆర్ నాయకత్వంలో తొ మ్మిదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసు కెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించా రు. వర్ధన్నపేట నియోజ క వర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దేం దుకు శాయశక్తుల కృషి చేస్తున్నాని, పార్టీ కోసం నిబద్ధతతో పని చేస్తున్న కార్యకర్తల కృషి వెలకట్టలేనిదన్నారు. రాష్ట్రానికీ మరోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం అవస రమని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షురాలు ఎల్లావుల లలితాయాదవ్, కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, మండల రైతు బంధు కోఆర్డినేటర్ కంకణాల సంపత్ రెడ్డి, దర్గా సొసైటీ చైర్మన్ వనంరెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు : మండలంలోని లింగమోరిగూడెం, ఉడుత గూడెం గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ ఐనవోలు మండల పార్టీ అధ్యక్షుడు పోలేపల్లి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇరు గ్రామాల నాయకులతో పార్టీ సమన్వయ కమిటీ సమావేశంను సోమవారం నిర్వహించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గ్రామాల్లోని మండల సమన్వయ కమిటీలు, గ్రామ ఇన్చార్జులు, గ్రామ సమన్వయ కమిటీ, అనుబంధ సంఘాలతో సమీక్ష సమావేశం నిర్వహించి 100 ఓట్ల ఇంచార్జ్‌లతో గ్రామ సమస్యల పైన చర్చించారు. రెండు గ్రామాల్లో పలు అభివద్ధి పనులతో పాటు పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి మరింత అభివృద్ధి జరిగేలా చూస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జల శ్రీరాములు, కో ఆప్షన్ సభ్యులు ఉస్మాన్ అలీ, ఐనవోలు వైస్ ఎంపీపీ తంపుల మోహన్, నందనం సొసైటీ వైస్ చైర్మన్ చందర్ రావు, దర్గా సొసైటీ వైస్ చైర్మన్ మాదాసు బాబు, మండల పార్టీ అధ్యక్షులు పోలేపల్లి శంకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్, నియోజకవర్గ అధికార ప్రతినిధి మిద్దెపాక రవిందర్, సింగరపు భాస్కర్, పల్లకొండ సురేష్, దుప్పెల్లి కొమురయ్య, జన్నపురెడ్డి దేవికారెడ్డి, మరుపట్ల నరేష్, గూబ అరుణ్ కుమార్, బుర్ర రాజ్ కుమార్, కట్కూరి రాజు, త్రాండ్ర కోమలత, సర్పంచ్ లు వెంకట్ రెడ్డి, బరిగేల ఆరోగ్యం, ఉప సర్పంచ్ బుర్ర శ్రీహరీ, పెరుగు కిరణ్, ఎస్.కె జిందా, తోట రాజు, సీనియర్ నాయకులు, సింగరాపురాజు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను ఓడించడానికి ప్రజలు సిద్ధం : బీజేపీ

నవతెలంగాణ-ఆత్మకూర్



ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చని సీఎం కేసీఆర్ పై ప్రజలకు పూర్తి స్థాయిలో నమ్మకం పోయిందని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ ను ఓడించడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని బిజెపి పార్టీ హన్మకొండ జిల్లా ఇంచార్జి డాక్టర్ మురళీధర్‌గౌడ్ అన్నారు. బూత్ స్వశక్తి అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని శక్తి కేంద్రాల పనితీరును పరిశీలించి బిజెపి మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మురళీధర్ గౌడ్ మాట్లాడారు.రాష్ట్రంలో బిజెపి అధికారమే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు.పరకాలలో నియోజకవర్గంలో అభివద్ధి కంటే అరాచకం, దోపిడీ ఎక్కువగా ఉందని ఎమ్మెల్యే అవినీతి,అక్రమాలను ప్రజలకు చేరవేసి పరకాలలో బీజేపీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌పి.జయంతిలాల్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్,కార్యదర్శి సముద్రాల రవి మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగల శ్రీకాంత్ రెడ్డి, ఓబిసి మండల అధ్యక్షులు వెల్దె సదానందం,ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్,సోషల్ మీడియా కన్వీనర్ ప్రవీణ్,బూత్ అధ్యక్షులు భయమాలగం పాల్గొన్నారు.

కన్నూరు ట్రాన్స్‌కో లైన్‌మెన్‌పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-కమలాపూర్



ప్రజల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న లైన్‌మెన్‌పై చర్యలు తీసుకోవాలనిగ్రామస్తులు డిమాండ్ చేశారు. మండలంలోని కన్నూరు గ్రామంలో లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న ఎండి. పాషా ప్రజల నుండి అక్రమం గా డబ్బులు వసూలు చేస్తున్నాడని అలా గే కరెంటు స్టార్టర్లు, మీటర్లు ఏమైనా స మస్య ఉన్నా డబ్బులు ఇస్తేనే పనిచేస్తానని ప్రజలకు గురిచేస్తున్నాడని గ్రామ ప్రజలు ఆగ్ర హం వ్యక్తం చేశారు. కన్నూర్ గ్రామానికి చెందిన బొడ్డు మహేందర్ అనే వ్యక్తి త న వ్యవసాయ బావి దగ్గర ఉన్న కరెంటు మోటార్‌కు సంబంధించి బిల్లు మొత్తం చెల్లించినప్పటికీ స్టార్టర్ బాక్స్ పగలగొట్టిఫ్యూజులు తీసుకున్నాడనిఆవేదన చేశారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పుల్లూరు రామచందర్‌రావు మాట్లాడుతూ ప్రజలను లంచాలు అడిగి ఇబ్బంది పెడుతున్నటు వంటి లైన్‌మెన్ పాషపై ఇప్పటికే డిఇ సౌమ్యనాయక్‌కిరాతపూర్వకంగా ఫిర్యాదు చేశామని అయినా ఎలాంటి చర్య లు తీసుకోక పోవడం దారుణమని ఇప్పటికైనా అధికారులు లైన్‌మెన్‌పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

గ్రామ ప్రజల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న స్కూల్ లైన్మెన్ వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయాలి : ఎంపీడీవో

నవతెలంగాణ-కమలాపూర్



ప్రతి గ్రామంలో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయాలని మండల పరిషత్ అభివద్ధి అధికారి జి. పల్లవి అన్నారు. సోమవారం మండలంలోని మాదన్నపేట, లక్ష్మీపూర్, జుజునూరు, మర్రి పల్లి, కొత్తపల్లి, రాముల పల్లి, పంగిడిపల్లి, గ్రామాలను కలెక్టర్ ఆదేశాల మేరకుసందర్శించారు. ఈ సంద ర్భంగా పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచులకు మూడు రోజులలో ప్రతి గ్రామంలో స్థలాన్ని గుర్తించి తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ స్థలాలు లభించనిచో కనీసము ప్రభుత్వ పాఠశాలలోనైనా తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆత్మకూర్



అక్కంపేట గ్రామ ప్రజలు గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్షా శిబి రాన్ని సద్వినియోగించుకోవాలి సర్పంచ్ ఎన్కతాళ్ళ విజయ హంసాల్ రెడ్డి అన్నారు. సోమవారం గ్రామంలోని పాఠశాలలో కంటి వైద్య శిబిరాన్ని సర్పంచ్ ప్రారంభించగా ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి కంటి పరీక్ష శిబిరాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ చైర్మన్ రాధా రవి యాదవ్, గ్రామపార్టీ అధ్యక్షులు కూస కుమారస్వామి,ఉపసర్పంచ్ ఎరుకల రమేష్, వార్డుసభ్యులు రాధారపు వీరభద్రయ్య,గోపు శ్రీనివాస్, కడుదుల లచ్చిరెడ్డి, బొడ్డు కాశినాదం, పోగుల సంజీవరెడ్డి, రేగుల రవి,జంగం రమేష్, చిటికేసి సత్యం ఏఎన్ఎం లు,ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు కీర్తి రెడ్డి పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో దుబాసి కోమల, కొంగరి లక్ష్మి, చేరాలు మరణించారు. శాయంపేట కు చెందిన వాసాని సమ్మయ్య, తహరాపూర్ కు చెందిన కుక్కల సతీష్, సూరంపేటకు చెందిన బోనపల్లి ఇంద్ర,పెద్దకోడెపాకలో కొయ్యడ నాగరాజు లు వివిధ కారణాలతో ఇటీవల మరణించారు. బాధిత కుటుంబాలను సోమవారం బిజెపి రాష్ట్రఅధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రోడ్డుప్రమాదంలో గాయపడిన చింతల భాస్కర్, పెద్ద కొడపా కలో అనారోగ్యంతో బాధపడుతున్న ముల్కనూరి వెంకట నరసయ్యలను పరామ ర్శించి ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆమె వెంట జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి, మండల అధ్యక్షులు గడ్డం రమేష్, నాయ కులు తాటికొండ రవి కిరణ్, ఉప్పు రాజు, చంద్రమౌళి, నవీన్, నాగరాజు, మల్లారె డ్డి సాంబయ్య సుధాకర్ సురేష్ మహేష్, రాకేష్ రెడ్డి పాల్గొన్నారు.

గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-ఐనవోలు

మండలంలోని నందనంకు చెందిన బుర్ర లక్ష్మీ నారాయణ (53) అనే గీత కార్మికుడు సోమవారం తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారి క్రింద పడడంతో నడుము, కాళ్ళు చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికంగా ఉన్న తోటి గీత కార్మికులు చికిత్సనిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

లయన్స్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-భీమదేవరపల్లి

లయన్స్ క్లబ్ భీమదేవరపల్లి మండల శాఖను సోమవారం ఎన్నుకున్నట్లు లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ కాశిరెడ్డి ఆదిరెడ్డి తెలిపారు ప్రెసిడెంట్ గా ఉప్పుల సంపత్ కుమార్ కార్యదర్శిగా మోర కుమార్ ట్రెజరర్ గా కడారి రమేష్ మెంబర్షిప్ చైర్ పర్సన్ మాచర్ల కుమారస్వామి ఉపాధ్యక్షులుగా భూపతి విజయ్ కుమార్ గుడికందుల కిషోర్ సంయుక్త కార్యదర్శిగా కాలేరు వెంకన్న అడ్వైజర్లుగా మద్ది మురళి వంగ కన్నయ్య మార్కెటింగ్ కమ్యూనికేషన్ చైర్ పర్సన్ లు ఉడుత శ్రీనాథ్ చెప్యాల గోపాల్ రెడ్డి బత్తిని కొమురెల్లి ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్లుగా ఊస కోయిల కిషన్ డాక్టర్ బిక్షపతి పిఆర్‌ఓ గా సంఘ శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

శరీర దాత సంస్మరణ సభ

నవతెలంగాణ-ఖానాపురం



మృతదేహాన్ని ఖననం చేయకుండా అవయవాలు ఇతరులకు ఉపయోపడాలనే ఆదర్శతత్వంతో తల్లి పార్థివ దేహాన్ని దానం చేసిన అరవింద్‌రెడ్డి, విజయలను తెలంగాణ నేత్ర అవయవసర జాతర అసోసియేషన్ వరంగల్ ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. మండల కేంద్రంలోని అశోక్ నగర్‌కు చెందిన గోలి సువర్ణ (75) మార్చిలో నెలలో మృతిచెందగా పార్థివ దేహా న్ని అందించారు. సోమవారం సువర్ణ సంస్మరణ సభ నిర్వహించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేత్రదానంపై, శరీర అవయవ దానం పై అవగాహనకల్పించారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షులు కొన్ రెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ మరణానంతరం ఎనిమిది గంటల లోపు నేత్రదానం చేస్తే ఇద్దరు దృష్టిలోపం ఉన్నవారికి చూపునిచ్చిన వారు అవుతారని తెలిపారు.అదే క్రమంలో శరీరాన్ని సమీప మెడికల్ కాలేజ్ కి దానం చేస్తే కాబోయే డాక్టర్లకు వైద్య విద్యా పాఠ్య బోధన జరుగుతుందని, వైద్యశాస్త్రానికి పరిశోధనకు ఉపయోగపడు తుందని అవయవ దానం చేస్తే ఇతరులకు ప్రాణం దానం చేసినట్టుగా అవుతుం దన్నారు. కాబట్టి ప్రస్తుత కాలంలో నేత్ర అవయవ శరీర దానం పై అవగాహన కలిగి ఉండాలని, ఇది కుటుంబ సాంప్రదాయకం చేసుకోవాలని, ఇది మన సామాజిక బాధ్యతగా భావించాలని ప్రజలను కోరారు.

సాయుధపోరాటానికి స్ఫూర్తి దొడ్డి కొమురయ్య

నవతెలంగాణ-కేయూ క్యాంపస్

తెలంగాణా సాయుధపోరాటానికి స్ఫూర్తి దొడ్డి కొమురయ్య అని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు, విశ్వవిద్యాలయ కమిటీ హాల్‌లో బిసిసెల్ సంచాలకులు డాక్టర్ నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన దొడ్డి కొమురయ్య 96వ జయంతి సభలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు, ప్రపంచ ఉద్యమ చరిత్ర లో తెలంగాణా ఉద్యమానికి ఒక ప్రత్యేక స్థానం ఉంది అన్నారు, దోపిడీ పై, పెత్తందారి వ్యవస్థ పై విముక్తి కోసం తిరగబడిన వ్యక్తి అన్నారు. నేటి విద్యార్థులు అయనను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు, రిజిస్ట్రార్ ఆచార్య టీ.శ్రీనివాసరావు మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య చిన్నతనంలోనే తన ప్రాణాలను అర్పించారని, స్వేఛ్చ కోసం చేసిన ఉద్యమం లో అసువులు బాసరన్నారు, ఈ కార్యక్రమంలో అధికారులు, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు హాజరుకాగా ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ పథ్వీరాజ్ వల్లాల వందనసమర్పణ గావించారు.

సంగెం : మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 96వ జయంతి ఉత్సవాలు సిపియం పార్టీ ఆధ్వ ర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల సీపీయం పార్టీ సహాయ కార్యదర్శి దుపాకిరాజు మాట్లాడుతూ నైజాం అల్లరి మూకలు,విసునూర్ తుపాకి తూటాలకు నేలరాలిన అరుణతార,దొడ్డి కొమురయ్య తెలంగాణ విప్లవంలో చెరగని ముద్రవేసుకున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో మెట్టుపల్లి ఏలియా ,మెట్టుపల్లి బాబు,మెట్టుపల్లి చేరాలు, గుండేటి మొగిలి,కుమారస్వామి,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నూతన ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నేతలు


నవతెలంగాణ-నెల్లికుదురు



నెల్లికుదురు మండల నూతనంగా ఎస్సైగా క్రాంతి కిరణ్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపినట్లు ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు యాదవ రెడ్డి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కాంగ్రెస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపామన్నారు. మండలాధ్యక్షుడు బైరు అశోక్ ప్రభాకర్, నవీన్ రెడ్డి గోవర్ధన్ పాల్గొన్నారు.







మార్కెట్ చైర్మన్‌ను సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండల కేంద్రంలోని నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్‌ను మండల బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు, యూత్ నాయకులు కాట్రపల్లి సర్పంచ్, ఉప సర్పంచ్లు శాలువాతో ఘనంగా సన్మానించారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు ఎదురబోయిన సూరయ్య, మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండపల్లి రాకేష్ రెడ్డి, జల్లే రవీందర్ ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి అధికారులను వదిలిపెట్టే ప్రసక్తి లేదు
సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్

పేదలు వేసుకున్న గుడిసెలకు 58 జీవో ప్రకారం పట్టాలివ్వాలని, 59 జీవో ప్రకారం 500 గజాల భూమి వరకు పాత నామినల్ రుసుముతో రెగ్యులరైజ్ చేయాలనే డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో మహబూబాబాద్‌లో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ఐదు వేల మందితో మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ సొంత ఇంటి నిర్మాణం కోసం పేదల రాజ్యాంగబద్ధంగా మానుకోటలో పోరాటం చేస్తుండగా అధికారులు అక్రమ మార్గంలో దాడులు చేసి దౌర్జన్యం చేసి పేదలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, బెదిరిస్తున్నారని కేసులు జైల్లో పేరుతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధరణి సాఫ్ట్వేర్ పెద్ద దగా అని, దాన్ని అడ్డం పెట్టుకుని రెవెన్యూ అధికారులు చేయని దందా లేదని విమర్శించారు. సీపీఎం ఆధ్వర్యంలో రియల్ వ్యాపార ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములను వెలికి తీసి గుడిసెలు వేయించామని,ఆ కాలనీలో నేడు పేదలకు అండగా నిలిచాయన్నారు. అధికారులకు చిత్తశుద్ధి అంకితభావం ఉంటే తక్షణమే ప్రభుత్వ భూములపై సర్వే చేయాలని ప్రభుత్వ భూములకు బోర్డులు పెట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే సీపీఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములు వెలికి తీస్తామని పేదలతో గుడిసెలు వేయిస్తామని ఇంటి స్థలాలు కూడా ఇప్పిస్తామని స్పష్టం చేశారు. అనంతరం సీపీఎం బృందం ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో ఇంటి స్థలాల కోసం పేదలతో సహా వినతి పత్రాలు అందింపజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు గునిగంటి రాజన్న, అల్వాల వీరన్న, సమ్మెట రాజమౌళి, అల్లి శ్రీనివాస్ రెడ్డి, పాల బిందెల మల్లయ్య, హేమ నాయక్, చీపిరి యాకయ్య, కుర్ర మహేష్, అంగోత్ వెంకన్న, తోట శ్రీనివాస్, యమగాని వెంకన్న, ఖర్బు బానోత్ వెంకన్న పాల్గొన్నారు.

వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-గార్ల

గత పది రోజుల క్రితం అకాల వడగండ్ల వర్షం కారణంగా దెబ్బతిన్న పంటలను క్షేత్ర స్థాయిలో సర్వేలు జరిపించి పంటలు నష్టపోయిన రైతాంగాన్ని నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం మండల కార్యదర్శి భూక్య హరినాయక్ డిమాండ్ చేశారు. వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతు లకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని గిరిజన సంఘం అధ్వర్యంలో సర్వసభ సమావేశంలో ఎంపిపి, జడ్పిటిసిలు,మూడ్ శివాజీ చౌహాన్, జాటోత్ ఝాన్సీలక్ష్మీ,తహశీల్దార్ రాములకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల మండలంలో కురిసిన వర్షాల కారణంగా మిరప, మొక్కజొన్న, మామిడి, పొగాకు,వరి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లందని దీంతో పంటల దిగుబడి కోసం ఎదురు చూస్తున్న రైతులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. మండల వ్యాప్తంగా తక్షణమే సమగ్రంగా సర్వే జరిపించి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకొని సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని అమలు పరచాలని వినతి పత్రంలో కోరారు. వినతిపత్రం అందించిన వారిలో గిరిజన సంఘం మండల అధ్యక్షులు మాళోత్ శాంతి కుమార్, నాయకులు బి. పూల్ సింగ్ , శ్రీను,రమేష్ , యం.రాములు తదితరులు ఉన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి
ప్రజా కవి, గాయకుడు జయరాజ్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని, అంబేద్కర్ పుట్టకపోయింటే అణగారిన జీవితాలు అంధకారంలో మగ్గేవని, యంత్రాలు కనిపెట్టిన ఇతర దేశాలు అభివృద్ధి పథంలో ఉంటే, మంత్రాలు కనిపెట్టిన మన దేశం గుడిల చుట్టూ తిరుగుతుందని, అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రజా కవి, గాయకుడు జయరాజ్ పిలుపు నిచ్చారు. సోమవారం నాడు మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి మండల అడహాక్ కమిటీ సభ్యులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి అభ్యుదయ రైతు సంఘం వరకు డప్పుల దరువులతో భారీ ప్రదర్శన ర్యాలీగా తరలివచ్చి మండల మహాసభ అట్టహాసంగా మండల అడహక్ కమిటీ కన్వనర్ పోలేపాక నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతథులు గా విచ్చేసిన కవి గాయకుడు జయరాజ్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కామసంజీవరావు మాట్లాడుతూ అంబేద్కర్ దళిత బహుజనుల అభివృద్ధి కోసం అంబేద్కర్ అలోచించి రిజర్వేషన్ సౌకర్యం కల్పించిన మహోన్నత వ్యక్తి అన్నారు. ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని చదవాలని, అంతేకాకుండా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జీవిత చరిత్రను చదవాలని విద్యార్థులకు సూచించారు. రాజ్యాంగం కల్పించిన ప్రతి హక్కును అందరూ వినియోగించుకోవాలన్నారు. ఈ మహసభలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుడు సామెలు, జిల్లా ఉపాధ్యక్షుడు మందుల కృష్ణమూర్తి, తప్పెట్ల వీరన్న, జిల్లా కార్యదర్శి కనకం బాబు, మండల రైతు సమితి కో-ఆర్డినేటర్ దామరకొండ ప్రవీణ్ కుమార్, పిసిసి సభ్యులు గుగులోతు దాస్రు నాయక్, నారాయణ పురం గ్రామ సర్పంచ్ లక్ష్మీపతి, అమీనాపురం గ్రామ సర్పంచ్ పురం రాజమణి రమేష్, కోరుకొండపల్లి గ్రామ సర్పంచ్ నాగెల్లి జ్యోతి, ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఎస్ఎ స్టాలిన్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్, ఎంసిపీఐ జిల్లా కార్యదర్శి కంచే వెంకన్న, బీసీ కోటిఉత్తరాల ఉద్యమ కమిటీ కన్వీనర్ సామల నర్సయ్య, గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువెరు సమ్మయ్యగౌడ్,ఎమ్మార్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కంటిపూడి అరుణ్ కుమార్, జిల్లా కార్యదర్శి జల్లే యాకాంబ్రం, మండల అధ్యక్షులు బిర్రు యుగెందర్, టీ-ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు పందుల సంజీవ, కాంగ్రెస్ ఎస్సీ బ్లాక్ జిల్లా అధ్యక్షుడు గుజ్జునూరి బాబురావు, మాల మహానాడు మండల అధ్యక్షులు బెజ్జం వెంకన్న, మైనార్టీ సంఘం నాయకులు మహ్మద్ రఫీ, నాయి బ్రాహ్మణ మండల సంఘం నాయకులు లింగడాపు రమేష్, జబర్దస్త్ రాజమౌళి, కళాకారులు కోమిరే వెంకన్న, మిట్టగడుపుల భరత్, బండ వెంకన్న, కందుకూరి అనిల్, శారు వెంకటేష్, వంగూరి శ్రీనివాసరావు, కళ రమేష్, పోతరాజు అశ్విని, చెడపాక కవిత, అంజలి, అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు మూరగుండ్ల అనంత రాములు, జన్ను కట్టయ్య, ఐతే సారయ్య, మిట్టగడుపుల ఆనందం, మిట్టగడుపుల జలెందర్, తదితులున్నారు.

'కంటి వెలుగును' సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పెద్దవంగర

అందత్వ నివారణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'కంటి వెలుగు' శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య అన్నారు. సోమవారం మండలంలోని ఎల్బీ తండాలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, సర్పంచ్ జాటోత్ తారాతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ చూడాలనే కంటి వెలుగు పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందన్నారు. కంటి సమస్యలను పరిష్కారం కోసం ప్రభుత్వం ఉచితంగా నిర్వహించే కంటి పరీక్షలను ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో మండలంలోని అన్ని గ్రామాల్లో అభివద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అనంతరం తండాలోని ప్రాథమిక పాఠశాలను ఎంపీపీ సందర్శించి, పలు రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. నేడు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్, నాయకులు జాటోత్ పుల్ సింగ్, మాజీ సర్పంచ్ జాటోత్ రెడ్యానాయక్, ఉపసర్పంచ్ జాటోత్ కండ్యా, వైద్యాధికారి హరికృష్ణ, ప్రధానోపాధ్యాయుడు సోమయ్య, పంచాయతీ కార్యదర్శి గుగులోత్ రవి, సీసీ సుధాకర్, ఏఎన్ఎంలు అనూష, అనిత ఆశా కార్యకర్త జాటోత్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఆర్సీ తండా ఉపసర్పంచ్‌పై అవిశ్వాస తీర్మానం

నవతెలంగాణ-పెద్దవంగర

అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నరామచంద్రు తండా ఉపసర్పంచ్‌ను బాధ్యతల నుంచి తొలగించాలని కోరుతూ వార్డు సభ్యులు సోమవారం ఎంపీడీఓ వేణుగోపాల్, ఆర్డీఓ కార్యాలయంలో అవిశ్వాస తీర్మానాన్ని అందజేశారు. అభివద్ధి పనుల విషయంలో ఉపసర్పంచ్ భర్త జోక్యం చేసుకుని ఏకపక్షంగా వ్యవహరిస్తున్నాడని తెలిపారు. సర్పంచ్‌తో కుమ్మక్కై గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారని, తమకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని వార్డు సభ్యులు ఆరోపించారు. దుర్వినియోగమైన జీపీ నిధులను వెంటనే రికవరీ చేయాలని, తక్షణమే ఉపసర్పంచ్‌ను పదవి నుంచి తొలగించాలని కోరుతూ ఆరుగురు వార్డు సభ్యులు సంతకాలతో కూడిన తీర్మానాన్ని ఆర్డీఓ కార్యాలయంలో అంజేశారు. తీర్మానాన్ని అందజేసిన వారిలో వార్డు సభ్యులు జాటోత్ కిషన్, జాటోత్ సుగుణ, జాటోత్ శ్రీలత, పానుగోత్ రఘులాల్, జాటోత్ బాలాజీ, జాటోత్ సునిత ఉన్నారు.

ప్రజావాణి విజ్ఞప్తులను వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్‌లు

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్





ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈప్రజావాణిలో అత్యధికంగా రెవెన్యూ శాఖకు సంబంధించి 33 ధరఖాస్తులతో పాటు జిల్లా అసుపత్రి1, డిఎస్ఒ1, డిఇఒ1,డిపిఆర్ఒ1,ఆఆర్డీఎ2, ఎస్సీ కార్పోరేషన్2, ఫిషరీష్1, ఇరిగేషన్2, ఎంపిడిఒ దేవరుప్పుల1, మున్సిపల్ 2, ఎసిడిఎస్ 2, పోలీస్ 4, మొత్తం 52 ధరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఒలు మధు మోహన్, కృష్ణ వేణి, సంక్షేమ శాఖ అధికారి జయంతి, డిఎస్ఒ కిరణ్‌కుమార్, డిఎస్ఒ రోజా రాణి, జిల్లా మేనేజర్ సంధ్యారాణి,జిల్లాపంచాయతీ అధికారి, ఉద్యానవన శాఖ అధికారి లత, పరిశ్రమల శాఖ అధికారి రమేష్, యువజన క్రీడల అధికారి గోపాల్ రావు, హౌసింగ్ ఈఈ దామోర్‌రావు, పంచాయతీ రాజ్ ఈఈ చంద్రశేఖర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రవీందర్ గౌడ్, పరిపాలనాధికారి మన్సూరి తదిరులు పాల్గొన్నారు.

వెంటనే పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ కె.శశాంక

మహబూబాబాద్ : ప్రజలు గ్రీవెన్స్ వినతులను అధికారులు ఆలస్యం చేయకుండా వారి సమస్యలకు పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసిలోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌లు అభిలాష అభినవ్,ఎం. డేవిడ్ లతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామస్తులు గత 60 సంవత్సరాలుగా ధూప, దీప నైవేద్యాలతో మారెమ్మ తల్లికి పూజలు నిర్వహిస్తున్నామని 2020 సంవత్సరంలో నేషనల్ హైవే మంజూరై ఆ దేవాలయం మునిగిపోవడం వలన గ్రామస్థులు అందరూ తీర్మాణం చేసుకుని ఇప్పుడున్న గుడికెదురుగా ఫారెస్ట్ వారు కందకం తీసి హద్దులు ఏర్పరచి మిగిలిన భూమిని గ్రామానికి ఇచ్చిన భూమిలో దేవాలయాన్ని పునః నిర్మాణానికి నిర్ణయించారు. కాని గ్రామానికి చెందిన ఆకుల విద్యాసాగర్ అను వ్యక్తి మా పై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నాడని పరిశీలించి మాకు తగిన న్యాయం చేయాలని కోరారు.మహబూబాబాద్ పట్టణానికి చెందిన నిమ్మల వేణుమాధవ్ ప్రయివేట్ సెక్యూరిటీ సంస్థ ద్వారా ఏరియా ఆసుపత్రిలో2020లో సూపర్ వైజర్‌గా విధులలో చేరానని, కొన్ని రోజుల తర్వాత తనని గూడూరు ఆసుపత్రికి సూపర్వైజర్‌గా పంపించారని అనంతరం కాంట్రాక్టు మారడంతో నన్ను విధులనుండి తీసివేసి ఏరియా ఆసుపత్రిలో విదులలో చేర్చుకుంటామని గత నాలుగు నెలలుగా ఉద్యోగంలోకి తీసుకోవడం లేదని,కరోనా కాలంలో ప్రాణాలను లెక్కచేయకుండా పనిచేశానని జీతం లేక, కుటుంబం గడవక చాలా ఇబ్బందిగా ఉన్నదని ఉద్యోగం ఇప్పించి తన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.బయ్యారం మండలం గౌరారం గ్రామానికి చెందిన రమ తన భర్త చనిపోయి కుటుంబ పోషణ ఇబ్బందిగా ఉన్నదని తనకు ఇద్దరు పిల్లలు అని ప్రభుత్వం ద్వారా ఆపద్బంధు పథకం మంజూరు చేసి తనకు ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు. గార్ల మండలం ఇందిరానగర్‌కు చెందిన ఆకారపు శోభ తన భర్త చనిపోయాడని కీళ్ళ వ్యాధితో బాధపడుతున్నానని ఇబ్బందిగా ఉన్నదని, ఫించను కూడా రావట్లేదని, ఒక చిన్న డబ్బా కొట్టు పెట్టుకోవడానికి సహాయం చేయగలరని కోరారు. మహబూబాబాద్ కేంద్రానికి చెందిన మత్స్య శాఖ సంఘం సభ్యులు జిల్లాలోని బంధం చెరువులో అక్రమంగా గుర్తుతెలియని వ్యక్తులు మట్టిపోసి గుమిషీలు వేస్తున్నారని వాటిని వేయకుండా ఆపివేసి చర్యలు తీసుకోవాలని కోరారు. మహబూబాబాద్ పట్టణానికి చెందిన ఎం.నాగమణి గత 18 సంవత్సరాలుగా పట్టణంలో తన ముగ్గురి పిల్లలతో కిరాయి ఇంటిలో జీవిస్తున్నానని ఉండడానికి ఇళ్ళు గాని,స్థలంగాని ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చాప్లతండా 2021-22 రాష్ట్ర స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికకు, 27 రాష్ట్ర స్థాయి గ్రామపంచాయతీ అవార్డులకు ఎంపికైనందుకు కృషిచేసిన అధికారులకు అభినందలు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా వేసవి కాలం దృష్ట్యా స్పెషల్ అధికారులు మండలాలలో గ్రామాలలో స్థానిక ప్రజాప్రతినిధులతో వేసవి కాలంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విస్తృతంగా ప్రచారం చేయించాలన్నారు.ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్‌లో (97) దరఖాస్తులను పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ ప్రజావాణిలో జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా 'పది' పరీక్షలు ప్రారంభం

నవతెలంగాణ-పెద్దవంగర

పదో తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రంలో మొత్తం 163 మందికి గాను విద్యార్థులందరూ పరీక్షలకు హాజరయ్యారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించగా, అరగంట ముందుగానే పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థులను అనుమతించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించారు. పరీక్ష కేంద్రాన్ని ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం, తహసీల్దార్ రమేష్ బాబు తనిఖీ చేశారు. తొలి రోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని పరీక్షల ముఖ్య నిర్వాహణాధికారి తుమ్మ వెంకటేశ్వర్లు తెలిపారు. ఎస్సై రాజు ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేశారు.

చిన్నగూడూరు : మొదటి పది తెలుగు పరీక్ష సోమవారం ప్రశాంతంగా జరిగింది. ఉదయం 9:30 నుండి 12:30 వరకు జరిగిన పరీక్షకు విద్యార్థులు సమయం ముందుగానే పరీక్ష కేంద్రానికి వచ్చి తమ హాల్ టికెట్‌ను చూపించి పరీక్ష కేంద్రానికి వెళ్ళారు. 156 మంది విద్యార్థులకు అందరూ హాజరు అయ్యారని విద్యాశాఖ అధికారులు తెలిపారు. అనంతరం విద్యార్థులు పరీక్ష రాసి విక్టరీ గుర్తు చూపిస్తూ ఆనందంగా పరీక్ష కేంద్రాల నుండి వెళ్లారు.

బయ్యారం : మండలంలో పదో తరగతి పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేశారు. మండలంలోని 190 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అయ్యారు. పరీక్షల ప్రక్రియను పర్యవేక్షించేందుకు బోర్డు ఒక సెట్టింగ్ స్క్వాడ్‌ను నియమించింది.

గార్ల : పదవతరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుండి మండల కేంద్రంలో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా సిసి కెమెరాల నిఘాలో ప్రారంభమైన పరీక్షలకు మండల వ్యాప్తంగా 353 మంది విద్యార్థులకు గాను మొదటి రోజు తెలుగు పేపర్‌కు బాలికల ఉన్నత పాఠశాలలో 153 మంది, గిరిజన ఆశ్రమ పాఠశాలలో 200 విద్యార్థులు పరీక్షలకు హాజరై నట్లు ఎఇవో బి.పూల్ చంద్ తెలిపారు.

కొత్తగూడ : మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. కొత్తగూడ, గంగారం మండలాల వ్యాప్తంగా 340 మంది విద్యార్థులకు గాను రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. గిరిజన సంక్షేమ క్రీడా పాఠశాలలో 180 మంది విద్యార్థులు పూర్తి స్థాయిలో హాజరు కాగా గాంధీనగర్‌లోని గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో 120 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా ఒక విద్యార్థి గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి కొత్తగూడ ఎస్ఐ నగేష్ బందోబస్తు నిర్వహించారు. ఏటీడీవో భాస్కర్, ఎంఈఓ శ్రీదేవి, ఏసిఎంఓ వీరులాల్, మండల నోడల్ ఆఫీసర్ గుమ్మడి లక్ష్మీనారాయణలు మానసిక ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలని సూచించారు.

గూడూరు : పదవ తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 200 మంది విద్యార్థులకుగాను 200 మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 160 మంది విద్యార్థులకు 160 మంది విద్యార్థులు, అయోధ్యపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 146 మంది విద్యార్థులకుగాను 145 మంది హాజరు కాగా ఒక్కరు మాత్రమే గైర్హాజరైనట్లు ఎంఈఓ శ్రీదేవి తెలిపారు. పరీక్ష కేంద్రాలను, వైద్య శిబిరాలను తహసిల్దార్ అశోక్ కుమార్, ఎస్సై రాణా ప్రతాప్‌లు కలిసి సందర్శించారు.

జనగామ కలెక్టరేట్ : జిల్లా వ్యాప్తంగా 42 పరీక్షా కేంద్రాల్లో సోమవారం ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలకు 99.88 శాతం విద్యార్థులు హాజరైనట్లు జిల్లా విద్యా శాఖ అధికారి రాము ఒక ప్రకటనలో తెలిపారు. 3260 మంది బాలురకు గాను ముగ్గురు గైర్హాజరు కాగా 3257 మంది, 3,488 మంది బాలికలకుగాను 3,484 మంది బాలికలు పరీక్షలు రాసినట్లు పేర్కొన్నారు. మొత్తం 6,748 మంది విద్యార్థుల్లో 6,740 మంది హాజరు కావడంతో 99.88 శాతం హాజరు శాతం నమోదయ్యిందని వివరించారు. జిల్లా కలెక్టర్ సిహెచ్ శివ లింగయ్య పట్టణంలోని ఏకశిల ఉన్నత పాఠశాలలో, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ సెయింట్ పాల్, పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, రాష్ట్ర పరిశీలకులు విజయలక్ష్మి బాయి ధర్మకంచలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, రఘునాథపల్లి, నిడిగొండ, నెల్లుట్ల, లింగాల ఘణపురంలోని పరీక్షా కేంద్రాల్లో, డిఇఒ రాము ధర్మకంచ, సెయింట్ పాల్స్, శాన్‌మారియా, ఏకశిల హైస్కూల్, స్టేషన్ ఘన్‌పూర్, లింగాలఘణపురం, నెల్లుట్లలోని పరీక్షా కేంద్రాల్లో తనిఖీలు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.











పట్టణంలో మంచి నీటి కొరత పై అధికారుల నిలదీత

నవతెలంగాణ-గార్ల



పట్టణ కేంద్రంలో నీటి ఎద్దడి నివారణకు అధికారులు పూర్తి చర్యలు తీసుకోని ప్రజలు దాహార్తిని తీర్చాలని ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశంలో మాట్లాడారు. పట్టణంలో నీటి సమస్యను తీర్చడానికి అధికారులు ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వలన పట్టణ ప్రజలు త్రాగునీటికి అనేక ఇబ్బందులు పడుతున్నారని ఎంపిటీసిలు శీలం శెట్టి రమేష్, కో-అప్షన్ సభ్యులు ఖదీర్ అధికారులను నిలదిశారు. ఒకటి, రెండు రోజుల పాటు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. గత మూడు రెండు వారాలపాటు మంచినీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పగా, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ వసుంధర, ఎంపిడివో రవీందర్ రెండు, మూడు రోజులలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.మండలంలో 92 మంది రైతులకు రైతు బంధు డబ్బులు రాలేదని, లక్ష రూపాయల రుణాలు మాఫి కాలేదని నిరసన వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎంపిటీసిలు మాళోత్ వెంకట్‌లాల్, పసుపులేటి సుజాతలు సభ నుండి వాకౌట్ చేశారు. మండలం మొత్తం 20 గ్రామ పంచాయతీలు ఉండగా మద్దివంచ గ్రామ పంచాయతీకి మాత్రం సిసి రోడ్లు మంజురు చేయకుండా అధికార పార్టీ వివక్షత చూపుతుందని వెంటనే అభివృద్ధి నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ కుసిని బాబురావు సభలో అధికార పార్టీ ప్రజాప్రతినిధులను నిలదీశారు.జనాభా ప్రతిపాదికన నిధులు మంజూరు చేయాలని, వర్షాల కారణంగా దెబ్బతిన్న వరి,మిర్చి, పత్తి పంటలకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని వైస్ ఎంపిపి కట్టె బోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అధికారులు ప్రగతి నివేదికలు సకాలంలో అందజేయకపోవడంతో ఎంపిడివో రవీందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.బుద్దారం తండాలో మంచి నీటి సమస్యను అధికారులు పరిష్కరించాలని ఎంపిపి శివాజీ అన్నారు.స్థానిక సిహెచ్ హాస్పిటల్ అభివృద్ధికి 20 లక్షల రూపాయలు మంజూరు చేసిన ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియకు సభలో అభినందనలు తెలిపారు. సమావేశానికి ఎక్సైజ్,విద్యుత్ తదితర శాఖల అధికారుల గైర్హాజరు పట్ల ఎంపిపి శివాజీ అసహనం వ్యక్తం చేస్తూ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.సమావేశంలో జడ్పీటీసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీ, తహశీల్దారు ఈ.రాము, సర్పంచ్‌లు, ఎంపిటీసిలు భూక్య మోతీలాల్,బి.శ్రీను,కుంతి,యం.సుగుణదేవి, బి.మంజుల,అధికారులు కిషోర్ కుమార్,ఎవో రామారావు, వసుంధర,సజన్ స్వరూప్,రజని,నౌషిన్,సత్యనారాయణ,శారద, అవినాష్, హన్మంతరావు తదితరులు ఉన్నారు.

సినిమా టైటిల్‌తో నేతల ప్రచారం

నవతెలంగాణ-తొర్రూరు



ప్రజలు వినోదం కోసం సినిమాలు చూస్తారు.. చాలా చిత్రాలను చూసిన కొద్దిసేపటికే మర్చిపోతుంటారు. కానీ ఇటీవల విడుదలైన బలగం సినిమా మాత్రం ప్రజల మనసును తాకింది. బంధాల విలువలను... తమ బలగం గొప్పదనాన్ని తెలియజెప్పింది. దీంతో ప్రతి చోట ఆ సినిమా ముచ్చటే వినిపిస్తోంది. కొందరు రాజకీయ నాయకులు దీనిని తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. మీరే మా బలగం అంటూ పోస్టర్లు వేయిస్తూ సోషల్ మీడియా వేదికగా ప్రజల్లో ఉండడానికి ప్రయత్నిస్తున్నారు. ఊళ్ళల్లో సినిమాను ప్రదర్శించి, ఆఫీసుల్లో సినిమాను చూస్తూ ప్రజల మనసును మరింత గెలుచుకోవాలని చూస్తున్నారు. సినిమా పేరుతో రాజకీయ నాయకుల ఫోటోలతో సోషల్ మీడియాలో పోస్టర్లు చక్కెరలు కొడుతుంటే ప్రజలు, గ్రామస్థాయి నాయకులు మరింత కొత్తదనంగా ఉందంటూ సంతోషం చెందుతున్నారు. దెబ్బతింటున్న కుటుంబ బాంధవ్యాలు ఇతివృత్తంగా ఇటీవల విడుదలైన 'బలగం' సినిమా గురించి సర్వత్రా ఆసక్తికర చర్చ జరుగుతుంది. నలుగురు కలిస్తే చాలు ఆ సినిమా గురించే మాట్లాడుకుంటున్నారు. కుటుంబ కలహాలతో ఏ రకంగా బంధాలు దెబ్బతింటున్నాయి అనే దానిపై చర్చ నడుస్తుంది. అయితే సమాజానికి బాగా కనెక్ట్ అయిన ఈ సినిమా టైటిల్ ఇప్పుడు రాజకీయ పార్టీల నేతలు, ప్రజా ప్రతినిధులు అందరికీ ఉపయోగపడుతుంది. తమ గురించి చెప్పుకోవడానికి .. ప్రత్యర్థులను ఎత్తి పొడవడానికి సినిమా టైటిల్‌ని వాడుకుంటున్నారు. నా బలం.. బలగం కార్యకర్తలే, నా బలగం ప్రజలే అంటూ నేతలు పోస్టర్లు తయారు చేయిస్తున్నారు. తనకు ప్రజలే బలగం అంటూ కొందరు, కార్యకర్తలే బలగం అంటూ మరికొందరు పోస్టర్లు చేయించి సోషల్ మీడియాలో వైరల్ చేయిస్తున్నారు. అలాగే ప్రత్యర్థులపై విమర్శలు చేయడానికి కూడా సినిమా టైటిల్‌ని వాడుకుంటున్నారు. తమ నాయకుడికి పేద ప్రజలే బలగం అంటూ పోస్టర్లు పెడుతున్నారు. రాజకీయ నాయకుల ప్రచారంతో సినిమాకు మరింత పబ్లిసిటీ దక్కడం కొసమెరుపు.

చిరుధాన్యాలతోనే ఆరోగ్యం : ఎంపీడీవో రఘురామకృష్ణ

నవతెలంగాణ-బచ్చన్నపేట

చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యవంతులుగాను బలవంతులుగాను పుడతారని ఎంపీడీవో రఘురామకష్ణ అన్నారు. సోమవారం మండల రైతు వేదిక కేంద్రంలో పోషణ పక్ష ముగింపు సమావేశం ఏర్పాటు సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల భవిష్యత్తు ఆరోగ్యకరంగా ఉంటుందన్నారు. సిడిపిఓ రమాదేవి మాట్లాడుతూ తల్లులకు, గర్భిణులకు, బాలింతలకు వచ్చే సమస్యలనుండి చిరుధాన్యాలు కాపాడుతాయన్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సిద్ధార్థ రెడ్డి, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ కోసం బీజేపీ కార్యాలయం ముట్టడి

నవతెలంగాణ-లింగాలఘనపురం

ఎస్సీ వర్గీకరణ బిల్లు కోసం ఎమ్మార్పీఎస్ అనుబంద సంఘం ఆధ్వర్యంలో బిజెపి జిల్లా కార్యాలయం సోమవారం ముట్టడి చేసి బైఠాయించి నిరసన తెలిపారు. మండలంలోని నెల్లుట్ల గ్రామంలో సమీపంలో వడ్డెర కాలనీ బిజెపి కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. బిజెపి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎరవీందర్, ఎంఎస్ఎఫ్ జాతీయ నాయకులు ఉపేందర్, సుధాకర్, మధు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. చిల్పూర్ మండలంలో వెంకటేశ్వర్లపల్లి ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి చిల్పూర్ మండల కేంద్రాన్ని కలుపుతూ వెంకటాద్రిపేట గ్రామ ఆర్‌అండ్‌బి వరకు రూ. 3కోట్ల19లక్షల వ్యయంతో నిర్మించే బీటీ రోడ్డు పునరుద్ధరణ పనులకు సోమవారం జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ నూతన బిటి రోడ్ల నిర్మాణాలకు రూ:12.86 కోట్ల రూపాయలతో 5 కొత్త బిటి రోడ్లు మంజూరయ్యాయని, అధికారులు సమన్వయంతో నాణ్యతతో కూడిన పనులు, త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బొమ్మిశెట్టి సరితాబాలరాజు, చిల్పూర్‌గుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, సర్పంచ్ ఉద్దేమారి రాజ్ కుమార్, దివాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ మహేందర్, రంగు రమేష్, ఏఎంసీ డైరెక్టర్ రంగు హరీష్, జీడి ఆనందం పాల్గొన్నారు.

ముఖ్యమంత్రివి... బహురూపుల వేశాలు
హాత్ సే హాత్ యాత్రలో కొమ్మూరి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు బహురూపుల వేశాలు వేస్తున్నారని, ప్రజలను మోసం చేస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆయనకు తగిన గుణపాఠం చెబుతారిన మాజీ శాసన సభ్యులు, పిసిసి సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన జనగామ మండలంలోని గోపిరాజుపల్లి, పెద్దపహాడ్, ఓబుల్‌కేశ్వాపూర్, పెద్దరాంచర్ల, సిద్దెంకి గ్రామాల్లో హాత్ సే హాత్ యాత్రను కార్యకర్తలు, నాయకులతో కలిసి నిర్వహించారు.పోరాడి తెచ్చుకున్న రాష్ట్రం నేడ రాబందుల పాలైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, రైతులకు 2 లక్షల రుణ మాఫీ చేస్తుందని, ఏక కాలంలో 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చీటాకోడూర్ పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, మాజీ ఎంపిపి ధర్మ గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్ ముస్త్యాల చందర్, జిల్లేల సిద్దా రెడ్డి, దయాకర్‌రెడ్డి, మోటె శ్రీనివాస్, ఆకుల లక్ష్మయ్య, ఆలేటి సిద్దిరాములు, బాల్‌రెడ్డి, జాయ మల్లేశం, లింగాల నర్సిరెడ్డి, దాసరి శేఖర్, అనీల్, పెద్దపహాడ్ సర్పంచ్ శ్రీలత శ్రీధర్‌రెడ్డి, సిద్దెంకి సర్పంచ్ సుంకరి నిర్మల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ట్రై కార్ రుణాలను విడుదల చేయాలని కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-గార్ల

గార్ల, బయ్యారం మండలాలలో వివిధ గ్రామ పంచాయతీలలో గత రెండు సంవత్సరాల క్రితం గ్రామ సభలో లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసిన గిరిజనులకు ట్రై కార్ రుణాలను వెంటనే విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ శశంక్ కు సోమవారం గ్రీవెన్స్‌లో బిఎస్‌పి అధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బిఎస్‌పి మండల అధ్యక్షుడు అజ్మీర వెంకన్న మాట్లాడుతూ అసలే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక జీవనోపాధి కరువై ఇబ్బందులు పడుతున్న సమయంలో ట్రై కార్ రుణాలు వస్తే ఉపాధి అవకాశాలు మేరకు పడతాయని ఆశపడ్డ లబ్ధిదారులకు సబ్సిడీ విడుదల కాగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ట్రైకార్ రుణాల సబ్సిడీ మంజూరు చేసి లబ్ది దారులను ఆదుకోవాలని వినతి పత్రంలో కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో నాయకులు సంతోష్, పాండు, అజయ్ ఉన్నారు.

ఘనంగా మహావీర్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-గార్ల

జైనుల ఆరాధ్యదైవమైన మహావీర్ 255వ జయంతిని జైన్ లు సోమవారం ఘనంగా నిర్వహించారు. తొలుత జైనులు జైన్ మందిర్ ఆలయంలో మహావీర్ భగవాన్‌కు భక్తిశ్రద్ధలతో ధార్మిక పూజలు నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఏకరూప దుస్తులు ధరించిన జైనులు జైన్ మందిర్ ఆలయం నుండి పట్టణ పురవీధులలో తిరుగుతూ మహావీర్ భగవాన్ బోధనలైన జియో ఔర్ జీనేదో అహింస పరమో ధర్మ శాఖాహార్ సుఖ్ జీవన్ బితావో అనే పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ మహావీరుని తత్వ సిద్ధాంతాలు శాంతి సందేహాలతో కూడిన గీతాలను ఆలపిస్తూ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహావీర్ జైన్, విజయ్ కుమార్ జైన్, మహేందర్ జైన్, వినోద్ జైన్, విమల్ కుమార్ జైన్, అజయ్ జైన్, ప్రవీణ్, విపుల్, విశాల్ జైన్‌లు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఒంటెద్దు పోకడ పోతున్న కొమ్మూరి : పొన్నాల వర్గం


నవ తెలంగాణ - జనగామ కలెక్టరేట్

మాజీ మంత్రి, మాజీ టిపిసిసి అధ్యక్షుల పొన్నాల లక్ష్మయ్య ఇప్పటికే మండలంలో ఓ పర్యాయం హాత్ సే హాత్ పాద యాత్ర నిర్వహించారని, అటువంటి పరిస్థితుల్లో మాజీ శాసన సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి జనగామ మండలంలో పాద యాత్ర నిర్వహిస్తూ ఒంటెద్దు పోకడలకు పోతున్నారని పొన్నాల వర్గానికి చెందిన నాయకులు విమర్శించారు. సోమవారం స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు కొన్నె మహేందర్‌రెడ్డి అధ్యక్షతన నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కొమ్మూరి యాత్ర చేస్తున్నట్లు జనగామ మండల పార్టీ బాధ్యులకు, జిల్లా కమిటీ సభ్యులకు, అనుబంధ సంఘాల నాయకులకు, మండల సీనియర్ నాయకులు ఎలాంటి సమాచారం లేదన్నారు. పార్టీకి వ్యతిరేకంగా పర్యటనలు చేస్తూ భ్రష్టు పట్టే విధంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. పెద్దరాంచర్ల గ్రామంలో పార్టీ గ్రామ శాఖ ఆయన పర్యటనను బహిష్కరించిందన్నారు. పార్టీ అధిష్టానానికి, క్రమ శిక్షణ కమిటీకి ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యమంలో మండల సీనియర్ నాయకులు కట్ట కృష్ణ, మండల పార్టీ ఉపాధ్యక్షులు గుజ్జుల మదు,వట్నాల రామకృష్ణ, సర్వర్, సంలేంద్ర శ్రీనివాస్, కూరాకుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు భరోసాగా పోలీసులు : ఎస్పీ

నవతెలంగాణ-మహబూబాబాద్

సమాజంలో నష్టపోయిన బాధితులకు భరోసాగా పోలీసులు నిలవాలని ఎస్పీ శరత్ చంద్ర పవర్ అన్నారు. సోమవారం మహబూబాబాద్ పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఎస్పి వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రతి రోజు ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని, ఫిర్యాదులపై విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఎస్పి ఆదేశించారు.



అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక





ఉపాధి హామీ పనులు ప్రారంభం

నవతెలంగాణ-గణపురం

మండలంలోని బుర్రకాయగూడెం గణప సముద్రం చెరువులో సోమవారం ఉపాధి హామీ పూడికతీత పనులను సర్పంచ్ కాలియా రజిత బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో వలసలు నివారించేందుకు చేపట్టిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూలీలు ఉదయం 7 గంటలకు వచ్చి పనులు చేసిన తర్వాత వెళ్ళిపోవాలన్నారు. ఎర్రటి ఎండలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అజయ్. టెక్నికల్ అసిస్టెంట్ రాజశ్రీ, ఫీల్డ్ అసిస్టెంట్ దూలం శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగును సర్పంచ్ ప్రారంభం

నవతెలంగాణ-కాటారం

కాటారం మండలం లోని దామరకుంట గ్రామ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సోమవారం గ్రామ సర్పంచ్ ఆకుల చంద్రశేఖర్ ప్రారంభించారు. సోమవారం నుండి పది రోజుల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ ప్రజలకి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. దామరకుంట గ్రామంలో ఉన్న 18 సంవత్సరాలు నిండిన యువత అందరూ పాల్గొని కంటి పరీక్షలు చేయించుకోవాలని సర్పంచ్ చంద్రశేఖర్ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సందీప్, ఆయుష్ డాక్టర్ తనుజరాణి, రామ్మూర్తి, మధు, ఏఎన్ఎంలు విజయ, పద్మావతి, గ్రామ కార్యదర్శి గంగాధర్, వార్డ్ మెంబర్ ప్రవీణ్, ఆశా కార్యకర్తలు సంధ్య, శైలజ, వసంత తదితరులు పాల్గొన్నారు.



టైలరింగ్ వృత్తిని జీవనోపాధిగా మలుచుకోవచ్చు : సర్పంచ్ శ్రీపతి బాపు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన టైలరింగ్ షాప్‌ను సర్పంచ్ శ్రీపతిబాపు, ఉపసర్పంచ్ సల్మాన్‌ఖాన్‌తో కలిసి ప్రారంభించారు. టైలరింగ్ వృత్తిని జీవనోపాధి మార్గంగా మహిళలు మలుచుకోవచ్చని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. మహిళలంతా కలిసి సమిష్టిగా పనిచేస్తే సాధించలేనిది ఏది లేదని అన్నారు. మహిళా సంఘాల సభ్యులు జట్టుగా ఏర్పడి టైలరింగ్ షాప్ ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. తనకు సాధ్యమయ్యే సాయం ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మహిళల కోరిక మేరకు క్లాత్ కటింగ్ మిషన్ అందించామని అన్నారు. మహిళలపై నమ్మకంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్ అందించే పనులు వెలుగు అధికారుల కృషితో అప్పగించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

వసతుల్లేని జీసీసీ పెట్రోల్ బంక్ !

నవతెలంగాణ-కన్నాయిగూడెం

మండలంలోని ముప్పనపల్లి గ్రామంలో ఉన్న (జిసిసి) ప్రభుత్వ గిరిజన కో ఆపరేటివ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన పెట్రోల్ బంక్‌తో ప్రజలు నిత్యం సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. ఏజెన్సీ మండలాన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లా స్థాయి అధికారులు అష్టకష్టాలు పడి లక్షలు ఖర్చు పెట్టి పెట్రోల్ బంక్ నిర్మించారు. కానీ అదే అధికారులు పట్టించుకోకపోవడంతో బంక్‌లో కనీస వసతులు కరువయ్యాయి. బంక్‌లో పెట్రోల్, డిజిల్ అనునిత్యం ఉండటం లేదని, బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారని, దీంతో మండల ప్రజలు బ్లాక్ మార్కెట్లో రూ. 20 నుంచి రూ. 30 అదనంగా చెల్లించవలసిన పరిస్థితి వస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లాకలెక్టర్, ఐటీడీఏ పీఓ దృష్టి సారించి పెట్రోల్ బ్లాక్



మార్కెట్‌కు తరలకుండా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

జనరేటర్ ఏర్పాటు చేయాలి

పెట్రోల్ వినియోగదారులు బంక్ వద్దకు పెట్రోల్ పోయించుకోవడానికి వచ్చిన సమయంలో కరెంట్ లేనపుడు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. బంక్ వద్ద జనరేటర్ సౌకర్యం లేకపోవడంతో మండల ప్రజలు గంటల తరబడి వేచి చూడాల్సిన దుస్థితి పెట్రోల్ బంక్ వద్ద నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పం దించి ప్రభుత్వ గిరిజన ఫిల్లింగ్ స్టేషన్ వద్ద జనరేటర్ సౌకర్యం కల్పించాలని మం డల ప్రజలు అధికారులను వేడుకుం టున్నారు.

డిజిటల్ లావాదేవిలు ఏర్పాటు చేయాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డిజిటల్ ఇండియా దిశగా వెళుతుంటే ప్రభుత్వ రంగ సంస్థ అయిన గిరిజన కో ఆపరేటివ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పడ్డా పెట్రోల్ బంక్ లో ఫోన్ పే,గుగూల్ పే, పెటియం, లాంటి డిజిటల్ లావాదేవీల సౌకర్యం లేదు. దీంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఐటీడీఏ, జిల్లా స్థాయి అధికారుల స్పందించి పెట్రోల్ బంక్ లో డిజిటల్ లావాదేవీలు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

త్వరలో సౌకర్యాలు ఏర్పాటు చేస్తాం

ముప్పనపల్లి పెట్రోల్ బంక్ లో త్వరలోనే జనరేటర్ సౌకర్యం ఏర్పాటు చేస్తాము అలాగే డిజిటల్ లావాదేవీల కొరకు ఫోన్ పే గూగుల్ పే ఎస్బిఐ అకౌంట్ ద్వారా ఏర్పాటు చేస్తాము ఇప్పటికే ప్రతి పెట్రోల్ బంక్ కి రెండు స్వైప్ మిషన్స్ ఇచ్చాము వాటిని వాడడంలో సిబ్బందికి కొంత ఇబ్బంది ఉంది వాళ్లకు ట్రైనింగ్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం.

– దేవ్, జీసీసీ మేనేజర్

కుట్రపూరితంగానే రాహుల్‌గాంధీపై వేటు : కాంగ్రెస్

నవతెలంగాణ-మహాదేవపూర్

కుట్రపూరితంగానే రాహుల్‌గాంధీపై వేటు వేశారని కాంగ్రెస్ నేతలు అన్నారు. సోమవారం మండలం అంబటిపల్లి గ్రామంలో సోమవారం యూత్ కాంగ్రెస్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈసంధ్బంగా వారు మాట్లాడారు. భారత్ జోడోయాత్రతో ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న రాహుల్‌గాంధీకి ప్రజాదరణ పెరుగుతోందన్నారు. దీనిని చూసి ఓర్వలేక ప్రధాని మోడి ఆయన పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేశారన్నారు. వారి నివాస బంగ్లాను కూడా ఖాళీ చేయించడానికి నోటీసులు ఇవ్వడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో శ్రీధర్ బాబు నాయకత్వంలో మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎర్రవెల్లి విలాస్ రావు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ



అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జయశంకర్ జిల్లా ఉపాధ్యక్షుడు, మండల రాహుల్ యూత్ కాంగ్రెస్ కాటారం మండల అధ్యక్షుడు చీమల సందీప్, యూత్ కాంగ్రెస్ పలిమెల మండల అధ్యక్షుడు దండెర రాజేందర్ యూత్ కాంగ్రెస్ మంథని మండల అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ మంతిని ముత్తారం అధ్యక్షుడు బియ్యని శివకుమార్, యూత్ కాంగ్రెస్ మల్హర్ మండల అధ్యక్షుడు గడ్డం క్రాంతి, యూత్ కాంగ్రెస్ కాటారం మండల ఉపాధ్యక్షుడు మేడిపల్లి కిరణ్ పాల్గొన్నారు.



విద్యార్థులకు ఏఎమ్మార్ ఉచిత బస్సు సౌకర్యం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని దుబ్బపేట గ్రామపరిదిలో కస్తూర్బా ఆశ్రమ పాఠశాలలో పదోవతరగతి చదువుతున్న విద్యార్థు లను తాడిచెర్ల బొగ్గుతవ్వకాలు చేపట్టిన ఏఎమ్మార్ ప్రయి వేటు కంపెనీ ఆధ్వర్యంలో ఉచితంగా బస్సును ఏర్పాటు చేసినట్లు ఏఎమ్మార్ సిపిఆర్వో మల్లేష్ తెలిపారు. పరీక్ష కేంద్రం 10 కిలోమీటర్ల దూరంలో ఉన్నందున విద్యార్థు లకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని తల్లిదండ్రులు, పాఠశాల ప్రిన్స్ పాల్ విజ్ఞప్తి చేయడంతో బస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఇందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు ఏఎమ్మార్ కంపెనీ యజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-కన్నాయిగూడెం

మండలంలోని బుట్టాయిగూడెం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం జరిగింది విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా విద్యాశాఖ అధికారులుగా వ్యవహరించి వారిలో ఉన్న ప్రతిభను చాటుకున్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహారావు మాట్లాడుతూ విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం లో కనబరిచిన ప్రతిభ అబ్బురపరిచిందని అన్నారు. అలాగే విద్యార్థులు కష్టపడి చదివి గొప్ప ఆఫీసర్లు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నీలిమ, రమేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ తస్లీమా ఔదార్యం



నవతెలంగాణ - ములుగు

కాళ్ళు (స్పర్శ కోల్పోయి) సచ్చుబడిపోయి, అంగవైకల్యంతో బాధపడుతున్న యువకుడికి చేయూతనందించిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ ఔదార్యాన్ని చాటుకున్నారు. ములుగు మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ళ రంజిత్ అనే యువకుడు కొంత కాలం క్రితం అనారోగ్య సమస్యతో నడుము భాగం నుండి కాళ్ళు మొత్తం స్పర్శ కోల్పోయి మంచానికే పరిమితం అయ్యాడు. అతడి బాగోగులు తల్లి చూసుకుంటుందని, కనీసం కాలకృత్యాలు చేసుకోలేని పరిస్థితి అతనిది. ప్రస్తుతం ములుగు ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. సబ్ రిజిస్ట్రార్ తస్లీమాకు తెలుపగా స్పందించిన ఆమె సోమవారం ఆస్పత్రికి వెళ్ళి అతడి పరిస్థితిని చూసి చలించిపోయారు. సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5200 విలువైన గాలి (మెత్త) పరుపు అందించి వారికి ఆసరాగా నిలిచారు. వైకల్యం అనేది శరీరానికే కానీ మనసుకు కాదని, కృత నిశ్చయం కలిగి ఉండాలని, యువకుడికి మనోధైర్యం కల్పించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని రాపెల్లికోట గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలి ఆస్తి నష్టపోయిన బీఆర్ఎస్ కార్యకర్త బొగ్గుల భాస్కర్ కుటుంబానికి పార్టీ పక్షాన రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. మంథని నియోజకవర్గ బాధ్యులు,పెద్దపల్లి జడ్పీ చైర్మెన్ పుట్ట మధు జయశంకర్ భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేశ్ ఆదేశాల మేరకు బాధిత కుటుంభానికి ఆర్థిక సాయం అందించినట్లు కాళేశ్వరం దేవస్థానం చైర్మెన్ లింగంపల్లి శ్రీనివాసరావు, కాటారం మార్కెట్ కమిటీ చైర్మెన్ పెండ్యాల మమత-మనోహర్,వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతిరెడ్డి, సర్పంచ్ శ్రీపతిబాపు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్,మండల నాయకులు చిటికేసి శ్రీనివాస్, గ్రామ కమిటీ బాధ్యులు అప్పాల ఐలయ్య యాదవ్, పంచిక వెంకటస్వామి,సదాశివ్ మరియు భారాస పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి'

నవతెలంగాణ-రేగొండ

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు కన్నం యుగదీశ్వర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు దాసరి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో శక్తి కేంద్రం ఇన్‌చార్జిల మీటింగ్ నిర్వహించారు. యుగదీశ్వర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేన్నంపల్లి పాపయ్య హాజరై మాట్లాడారు. బీజేపీ బూత్ స్థాయి నుండి బలోపేతం చేయాలన్నారు. బీఆర్ఎస్ హామీలు నెరవేర్చడంలో విఫలమైందన్నారు. దీనిని ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టి భూపాలపల్లి అసెంబ్లీ నుండి కీర్తి రెడ్డిని బారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. జిల్లా ఉపధ్యక్షుడు లింగంపల్లి ప్రసాద్‌రావు,కిసాన్ మోర్చ అధ్యక్షుడు పోలుసని తిరుపతి రావు, గీసా సంపత్, జలిగపు రాజయ్య,పెండ్యాల రాజు, బుచ్చిరెడ్డి, అనిల్, కిరణ్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



మహాముత్తారం పీహెచ్‌సీని ఢిల్లీ పరిశీలన బృందం సందర్శన

నవతెలంగాణ -భూపాలపల్లి డెస్క్

మహాముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎన్‌క్యూఏఎస్ (జాతీయ నాణ్యత ప్రమాణాలు)ఢిల్లీ సభ్యులు డాక్టర్ లింకన్, ప్రియదర్శిని చౌదరి, సునంద గైక్వాడ్ సందర్శించారు. వారికి మహ ముత్తారం పీహెచ్సీ డాక్టర్ సందీప్ ఆధ్వర్యంలో ఆరోగ్య శాఖ సిబ్బంది ఘనంగా పూలతో స్వాగతం పలికారు. ఓపిడి, ఐపిడి ల్యాబ్, లేబర్ రూమ్, జనరల్ అడ్మిని స్టేషన్, ఎన్‌హెచ్‌పి డిపార్ట్మెంట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో జయశంకర్ భూపాలపల్లి డీఎంహెచ్ఓ శ్రీరామ్, డిప్యూటీ డిఎంహెచ్ఓ కొమురయ్య,మేనేజర్ భాను కుమార్, ఎంసిహెచ్ డాక్టర్ ఉమాదేవి, ప్రోగ్రాం ఆఫీసర్ఉమాదేవి, జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ అన్వేషణి, స్థానిక వైద్యులు అరుణ, డీపీఓ చిరంజీవి , జిల్లా ఏపీడీమీ అలాజిస్ట్ బస్యానాయక్, డిడిఎం మధుబాబు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విలేకరికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ - భూపాలపల్లి డెస్క్

రోడ్డు ప్రమాదంలో గాయపడిన విలేకరిని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. సోమవారం మహా ముత్తారం మండలం మాదారం గ్రామానికి చెందిన విలేకరి పంతకాని సూర్యానారాయణను పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ మహా ముత్తారం మండలం ప్రెసిడెంట్ పక్కన సడవలి, పీసీసీ బెల్లంకొండ కిష్టయ్య,సర్పంచ్ల ఫోరంమండల అధ్యక్షుడు జాడి రాజయ్య, మాదారం గ్రామ శాఖ అధ్యక్షులు బోధ సమ్మయ్య,తైనేని లక్ష్మయ్య పంతకాని సారయ్య, మేడిపల్లి లచ్చయ్య పాల్గొన్నారు.

కౌలు రైతుకు సాయం ఏదీ ?

పట్టించుకోని ప్రభుత్వాలు

నవతెలంగాణ-చిట్యాల

ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన స్వరాష్ట్రంలో కౌలు రైతులను పట్టించుకున్న ప్రభుత్వాలు లేవని కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఏ ప్రభు త్వం పట్టించుకున్న పాపాన పోలేదని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక స్వరాష్ట్రం లో కౌలు రైతులను పట్టించుకున్న పా లకులు లేరని రైతులు వాపోతు న్నారు. ప్రభుత్వం అందించే రైతు బంధు రైతు బీమా రుణమాఫీ పంట రుణాలు కేవలం భూమి ఉన్న రైతుల కోసమేనా అని ప్రశ్నిస్తున్నారు. తమ కు భూములు లేకున్నా రైతుల భూ ములను కౌలుకు తీసుకొని పంటలు పండిన పండుకున్న కౌలు చెల్లిస్తూ అప్పుల పాలై తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నా మని పేర్కొంటున్నారు. ప్రకృతి వైపరీ త్యాల వల్ల పంట నష్టాలు జరిగి ఆర్థిక ఇ బ్బందులు పడుతున్నామని అంటున్నారు. పంట నష్టాలు జరిగినప్పుడు కౌలు రైతుల ను కూడా ప్రభుత్వాలు పట్టించుకోవాలని కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి కౌలు రైతులను అన్ని విధాల ఆదుకోవాలని వేడుకుంటున్నారు.



పంట చేతికి రాకపోయినా కౌలు చెల్లించాల్సిందే

ఐదు ఏళ్లుగా రైతుల భూములు కౌలుకు తీసుకొని మిరప మొక్కజొన్న పంటలు పండిస్తున్నాం. గత రెండేళ్లుగా అకాల వర్షాల కారణంగా పంటలు వడగళ్ల వాన కారణంగా నేలపాలైంది. దీంతో పంట తీవ్ర నష్టం వాటిల్లింది. పంట చేతికి రాకపోయినా కౌలు మాత్రం తప్పని సరిగా చెల్లించాలి. పర్యవేక్షించాల్సిన వ్యవసాయ అధికారులు తూతూ మంత్రంగా పర్యవేక్షిస్తున్నాడని అన్నారు నష్టపోయిన రైతుల్ని రికార్డుల్లో ఎక్కించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రభుత్వాలు కౌలు రైతుకు ఏనాడు సహాయం చేసింది లేదని పేర్కొన్నారు ఈసారైనా ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించి ఆదుకోవాలని పేర్కొన్నారు.



– గుమ్మడి శంకర్రావు, కౌలు రైతు క్రోసూరుపల్లి ,చిట్యాల

ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం

నవతెలంగాణ- రేగొండ

మండల వ్యాప్తంగా సోమవారం 10 పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు రేగొండ ఎంఈఓ ప్రభాకర్ తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 248 మంది విద్యార్థులకు గాను 248 మంది విద్యార్థులు హాజరయ్యారు. అలాగే మండలంలోని రంగయ్యపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 136 మంది విద్యార్థులకు 136 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాసినట్లు ఆయన తెలిపారు. మొత్తంగా 100% విద్యార్థులు హాజరై పరీక్షలు రాసినట్లు ఆయన తెలిపారు.

కాటారం : మండలంలో పదో తరగతి పరీక్షల కోసం అధికారులు మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. సోమవారం ప్రశాంత వాతావరణంలో పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. మండలం మొత్తంలో మూడు పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయగా 598 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఎగ్జామ్ సెంటర్లను కాటారం జిల్లా పరిషత్ హై స్కూల్ , ఆదర్శ విద్యాలయం, గిరిజన గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాలను కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, సిఐ రంజిత్ రావు, తాసిల్దార్ దివాకర్ రెడ్డి సందర్శించారు.

మహాదేవపూర్ : మహాదేవపూర్ మండల కేంద్రంలో సోమవారం 10వ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. జెడ్పిఎస్ఎస్ఎస్ బాలుర పాఠశాల పరీక్ష కేంద్రంలో 219మంది, 330మంది బాలికల పాఠశాలలో విద్యార్థులు హాజరైనట్టు ఇన్చార్జి ఎంఈఓ దేవా నాయక్ తెలిపారు. ఎవరు గైర్హాజరు కాలేదని పేర్కొన్నారు మహాదేవపూర్, బొమ్మపూర్, కాళేశ్వరం, సూరారం, అంబటిపల్లి,పలిమెల మండలం కేంద్రంతోపాటు కస్తూర్బా పాఠశాల,



మహాదేవపూర్ కస్తూరి పాఠశాల కాలేశ్వరం గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు తెలిపారు.

టేకుమట్ల : పదవ తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రారంభమ య్యాయి. కాగా మండలలో 150 మంది పదవ తరగతి విద్యార్థులకు గాను మొదటిరోజు 150 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, ప్రశాంతంగా పరీక్షలు జరిగాయని మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి తెలిపారు పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై చల్ల రాజు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

వాజేడు: వాజేడు మండలం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభం అయ్యాయి. మండల వ్యాప్తంగా 144 మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలకు హాజరై తెలుగు పరీక్ష వ్రాశారు. పరీక్ష రాసే విద్యార్థుల కోసం పరీక్ష కేంద్రం వద్ద సౌకర్యాలు ఏర్పాట్లు చేశారు. విద్యార్థులు మాస్ కాపీయింగ్ చేయకుండా గేట్ వద్దనే క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టే విదంగా ఏర్పాట్లు చేసినట్లు మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.







ఘనంగా పోషణ పక్వాడ

నవతెలంగాణ - భూపాలపల్లి డెస్క్

మహాముత్తారం మండలం లోని జిలపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. సోమ వారం మహా ముత్తారం సూపర్వైజర్ మమత పాల్గొని గర్భిణి, బాలింతలకు కిశోర బాలికలకు పౌష్టికాహారం, ఇమ్యునైజేషన్, రక్తహీనతలపై అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణులకు శ్రీమంతం, ఆరు నెలలు నిండిన వారికి అన్న ప్రసన్నం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొ డాపర్తి లక్ష్మి సత్యనారాయణ, ఎంపిటిసి కోడి అర్జయ్య,వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్లు, ఆయలు,పిల్లలు,తల్లులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రపంచ తెలుగు సాహితి బ్రహ్మోత్సవాలకు జనశ్రీ జనార్థన్



నవతెలంగాణ-హన్మకొండ

ప్రపంచ తెలుగు సాహితి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనేందుకు కుడికాల జనార్ధన్‌కు ఆహ్వానం అందింది. అంతర్జాతీయ ప్రమాణాల సంస్థ (ఐఎస్‌ఓ) గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో ఈనెల 9,10 తేదీల్లో తిరుపతి జిల్లా మహతి ఆడిటోరియం నందు 48 గంటలపాటు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. అత్యంత వైభవంగా నిర్వహించే ప్రపంచ తెలుగు సా హితీ బ్రహ్మోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని కోరుతూ హన్మకొండ జిల్లాకు చెందిన జనార్థన్ ఆహ్వానం అందుకున్నారు.

గీత కార్మికుడికి గాయాలు



నవతెలంగాణ-చెన్నారావుపేట

తాటి చెట్టు పైనుంచి జారిపడి గీత కార్మికుడికి తీవ్ర గాయాల పాలైన సంఘటన మండల పరిధిలోని లింగగిరి గ్రామం లో సంఘటన సోమవారం చోటుచేసుకుంది, స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం ఈరస రవు ఐలయ్య, వత్తిరీత్యా తాటికల్లు అమ్ముకుంటూ జీవనం గడిపేవాడు. వత్తిరీత్యాలో భాగంగా రోజు మాదిరిగానే తాటి చెట్టు ఎక్కి తాటికల్లు గీస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు జారి పడడంతో తలపై బలమైన గాయాలు కావడంతో ఆసుపత్రి తరలించమని కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపారు.

ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు













నవతెలంగాణ-హన్మకొండ

జిల్లాలో పదవ తరగతి పరీక్షలు సోమవారం నుండి ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎండి.అబ్దుల్ హై తెలిపారు. సోమవారం జరిగిన ప్రథమభాష పరీక్షకు 11720 మంది విద్యార్థులకు గాను 11702 విద్యార్థులు హాజరయ్యారని పరీక్షలో 18 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. జిల్లాలో 69 పరీక్ష కేంద్రాల్లో పరీక్ష నిర్వహించామని 5 పరీక్ష కేంద్రాలు, నాలుగు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు 21 పరీక్ష కేంద్రాలు మొత్తం 26 కేంద్రాలను సందర్శించారన్నారు. జిల్లాలో తాను స్వయంగా జడ్పీహెచ్ఎస్ ముల్కనూరు, టీఎస్ ఎంఎస్ భీమదేవరపల్లి ,టీఎస్ ఎంఎస్ ఎలుకతుర్తి, టీఎస్ డబ్ల్యూఎలుకతుర్తి, ఆర్బిట్ టెక్నో స్కూల్ ఎల్లాపూర్ కేంద్రాలను సందర్శించినాని తెలిపారు. మొదటిరోజు పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని పరీక్ష ప్రశాంతంగా నిర్వహణకు కృషి చేసిన విద్యాశాఖ సిబ్బందిని అభినందించారు.

నల్లబెల్లి : మండలంలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాలను సోమవారం ఎంపీపీ ఊడుగుల సునీతప్రవీణ్‌గౌడ్ పరిశీలించి విద్యార్థులకు అన్నిరకాల వసతులను కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. మండలం లోని పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించి విద్యార్థుల త్రాగునీరు, మరుగుదొడ్ల నిర్మాణం, పరీక్ష కేంద్రాలలో ఫ్యాన్లు, లైట్లు, అనారోగ్య రిత్య విద్యార్థులకు ఎటువంటి సమస్యలు ఏర్పడిన వెంటనే వైద్యం అందించాలని ఏఎన్ఎం, ఆశా వర్కర్లకు సూచించి అధికారులకు తగు సూచనలు చేశారు. విద్యార్థులు ధైర్యంగా పరీక్షలను ఎదుర్కోవాలని మానసిక ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు. మండలంలోని మూడు సెంటర్లలో ప్రశాంతంగా పదవ తరగతి తెలుగు పరీక్ష నిర్వహించినట్లు తెలుగు పరీక్షకు 391 మంది విద్యార్థులు 100 శాతం హాజరు కావడం జరిగిందని మండల అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిట్టింగ్ స్క్వాడ్, ఉపాధ్యాయ బందం ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నెక్కొండ రూరల్ : నెక్కొండ మండలంలో సోమవారం ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా సాగాయి. మండలంలో 535 మందిని విద్యార్థులు పరీక్షలు రాసేందుకు ఏర్పాటు చేసిన మూడు పరీక్ష కేంద్రాలల్లో 533 మంది విద్యార్థులు సోమవారం పరీక్షకు హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారి రత్నమాల తెలిపారు. ఆదర్శ పాఠశాలలో 220 మంది విద్యార్థులకు గాను ఒక్కరు గైర్హాజర్, నెక్కొండ జెడ్పీహెచ్ఎస్‌లో 170 మందికి 170 మంది హాజరయ్యారని, మాంటిస్సోరి పాఠశాలలో 145మంది విద్యార్థులకు గాను ఒక్కరు గైరాజరైనట్లు చెప్పారు. నెక్కొండ మండలంలో 11 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, 6ప్రైవేట్ పాఠశాలల నుండి విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నా రు.

పర్వతగిరి : సోమవారం నుండి ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి.మండల కేంద్రం లోని మూడు పరీక్షా కేంద్రాలలో జెడ్పీ ఎస్ ఎస్,మోడల్ స్కూల్, టి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ లో తెలుగు పేపర్ పరీక్షా ప్రశాంతంగా ముగిసినట్టు సి.ఎస్ లు బిక్షపతి,వెంకటేశ్వర్లు,సోమయ్య,డి వో లు జలీల్,గణేష్,సమ్మయ్య తదితరులు తెలిపారు.పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీసు బందోబస్తు, 144 సెక్షన్ అమలు చేసినట్లు ఎస్సై డి దేవేందర్ తెలిపారు. మొదటి రోజు తెలుగు పేపర్ కు నలుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఈవో సిహెచ్.సత్యనారాయణ రావు తెలిపారు. జెడ్పీఎస్ఎస్ పరీక్షా కేంద్రంలో ఒకరు, మోడల్ స్కూల్ సెంటర్ లో ఒకరు, టి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ సెంటర్ లో ఇద్దరు మొత్తం నలుగురు విద్యార్థులు గైర్హాజరు కావడం జరిగిందని ఆయన విలేకరులకు తెలిపారు.

చెన్నారావుపేట : మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ 139 మంది విద్యార్థులు, మోడల్ స్కూల్లో 200 మంది విద్యార్థులు కు ప్రారంభమైన పదవ తరగతి త్రైమాసిక పరీక్షలకు విద్యార్థులు సోమవారం ఉత్సాహంగా పాల్గొన్నారాని, చీఫ్ సూపరింటెంట్ వెంకట్రాం నరసయ్య తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఉపాధ్యాయులకు అధికారులకు తగు సూచనలు సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి ఆవాచనియ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది, అధికారులు తగు జాగ్రత్తలు చేపట్టాలాని కోరారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు మొబైల్ ఫోన్ లో తీసుకుని రాకుండా విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలలో హాజరై ప్రశ్న పత్రాలను అందేలా చూసుకోవాలని , ఎండల దష్టి విద్యార్థులకు చల్లని త్రాగునీరు అందుబాటులో ఉంటుందని మెడికల్ క్యాంపుల వద్ద ఓఎంఆర్ సీటు అందుబాటులో ఉన్నాయని పరీక్ష సమయాన్ని సక్రమంగా సద్విని చేసుకోవాలని విద్యార్థులకు పలు సూచనలు అందించారు.

శాయంపేట : మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలలో పదవ తరగతి పరీక్ష కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న 292 మంది విద్యార్థులు సోమవారం పదవ తరగతి పరీక్షలు రాశారు. ఎం జె బిపి లో 170 మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కాగా, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 122 మంది విద్యార్థులు 100% హాజరై 10వ తరగతి పరీక్షలు రాశారు. హన్మకొండ, కాజీపేట, హసన్పర్తి, కమలాపురం ఎంఈఓ రామ్ కిషన్ ఫ్లయింగ్ స్క్వాడ్ గా వచ్చి రెండు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. త్రాగునీరు, లైటింగ్, ఫ్యాన్లు, విద్యార్థులు కూర్చోవడానికి బెంచీలు, అన్ని వసతులు సమకూర్చినట్లు తెలిపారు. ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు పోలీస్ సిబ్బందితో ఎలాంటి మాస్ కాపీయింగ్ కు పాల్పడకుండా భద్రతా చర్యలు చేపట్టారు. శాయంపేట మండల కేంద్రానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రమాదమని తెలిసినా ప్రైవేట్ ఆటో ట్రాలీలలో విద్యార్థులు వెనుక నిలబడి పరీక్షా కేంద్రాలకు రావడం సోమవారం నవ తెలంగాణ క్లిక్ మన్పించింది. పరీక్ష కేంద్రాలకు వెళ్లే విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేశాకే పరీక్షా కేంద్రంలోనికి అనుమతించారు.

రోడ్డు పోశారు..... క్యూరింగ్ మరిచారు

ఒక్కరోజుకే సీసీ రోడ్డుకు పగుళ్లు





నవతెలంగాణ-శాయంపేట

లక్షలాది రూపాయల నిధులతో నిర్మించిన సిసి రోడ్డుకు వాటర్ క్యూరింగ్ చేయకపోవడంతో పోసిన తెల్లారే సిసి రోడ్డు పగుళ్ల బారిన పడింది. కొత్త రోడ్డుపై నడవకుండా సంబంధిత కాంట్రాక్టర్ ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవడంతో ద్విచక్ర వాహనాలు, జంతువులు నడుస్తూ ఉండడంతో అచ్చులు ఏర్పడుతున్నాయి. వివరా ల్లోకి వెళితే మండల కేంద్రంలోని పాత పోలీస్ స్టేషన్ నుండి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల వరకు ఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ.10 లక్షల తో సిసి రోడ్డు నిర్మాణాన్ని ఆదివారం చేపట్టారు. వాటర్ క్యూరింగ్ కు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. అసలే వేసవికాలం కావడంతో సీసీ రోడ్డుకు నీటి క్యూరింగ్ లేక పగుళ్లు ఏర్పడ్డాయి. కొత్త రోడ్డుపై నడవకుండా ఎలాంటి చర్యలు సంబంధిత కాంట్రాక్టర్ చేపట్టకపోవడంతో కొత్త రోడ్డుపై వాహనాలు, ప్రజలు, జంతువులు వెళ్తుండడంతో కాళ్ళ అచ్చులు రోడ్డుపై పడుతున్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. ఇప్పటికైనా అధికారులు స్పందించి సంబంధిత కాంట్రాక్టర్ తో పోసిన రోడ్డుకు వాటర్ క్యూరింగ్ చేపట్టేలా చర్యలు తీసుకొని, ప్రజాధనం వధా కాకుండా చూడాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-సుబేదారి

భారత దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని హనుమకొండ పట్టణం లోని వడ్డేపల్లి చర్చి ఆవరణలో , వందఫిట్ల రోడ్ లోని శివాలయం వద్ద అదేవిధంగా సుబేదారి పోలీస్‌స్టేషను పక్కన గల ప్రభుత్వ స్థలంలో ఈ మూడు చోట్ల ఏదో ఒక చోట బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏప్రిల్ 5 లోపు భూమి పూజ కార్యక్రమాన్ని చేయాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యరాణికి దళిత సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నాడు గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు జయంతోత్సవాల కమిటి చైర్మన్ పుట్ట రవి, కో-కన్వినర్స్ రడపాక పరంజ్యోతి, చుంచు రాజేందర్, రాంచందర్ రావ్,కొమ్ముల బాబు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా జిల్లా సెంటర్‌లో విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని జిల్లా కలెక్టర్ లు, రెవెన్యూ యాంత్రంగం హామీ ఇచ్చిన కాని సమస్య పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన జిల్లా కలెక్టర్ స్పందించి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని పట్టణంలో నెలకొల్పాలని కోరారు. 5న జయంతి సందర్భంగా అంబేద్కర్ భవన్ లో జరిగే కార్యక్రమంలో అధికారికంగా జిల్లా కలెక్టర్ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదాసి అబ్రహం, బాబు, కుమారస్వామి, నరేష్ ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బంజారా భవన్‌కు రూ.2 కోట్లు మంజూరు

నవతెలంగాణ-నర్సంపేట

బంజారా భవన్ (గిరిజన) కు ప్రభుత్వం రూ.2కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు జివో 153 ద్వారా నిధులు కేటాయించిందన్నారు. బంజారా భవన్ కు నిధులు మంజూరు చేయడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు.సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, సత్యవతి రాథోడ్,ఎర్రబెల్లి దయాకర్ రావుకు కతజ్ఞతలు తెలిపారు.

గోవిందరాజుల గోడపత్రిక ఆవిష్కరణ



నవతెలంగాణ-మట్టెవాడ

గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాల గోడ పత్రికలను సోమవారం చాత్తాద శ్రీ వైష్ణవ సంఘ రాష్ట్ర అధ్యక్షులు శ్రీమాన్ అశ్వాపురం వేణు మాధవ, తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శ్రీమాన్ గంగు ఉపేంద్ర శర్మలు గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈనెల 5న సాయంత్రం 5 గంటల నుండి ప్రభబండ్లు, ఎడ్ల బండ్లు తిరుగుట గుట్ట చుట్టూ తిరుగుట 6న ఉదయం 5 గంటలకు పెద్దరథ మహోత్సవం పురవీధుల గుండా తిరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ , చింతాకుల సునీల్, ఆలయ కార్యనిర్వహణాధికారి వైరత్నాకర్ రెడ్డి, ఆలయ అర్చకులు గోవిందాద్రి గోశాల వ్యవస్థాపకులు వరయోగుల లక్ష్మణస్వామి, వరయోగుల క్రాంతి కుమార్, రామానుజన్, జగదీశ్వర్, జగన్నాథం, కిరణ్ స్వామి, వర యోగుల వేణుమాధవస్వామి, ఆలయ అభివద్ధి కమిటీ చైర్మన్ సోమరాతి సత్యనారాయణ, ఇప్ప ఆదినారాయణ, పరిశ శ్రీనివాస్, బండి సుధాకర్, చీరబోయిన యాదగిరి, సంగినేని దేవేందర్, పరుశవంశీ చెమ్మల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల ఎదుగుదలకు పౌష్టికాహారం అందించాలి















నవతెలంగాణ-రాయపర్తి

చిన్నారుల ఎదుగుదలకు పౌష్టిక ఆహారం తప్పకుండా అందించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ మాధవిలత అన్నారు. సోమవారం మండలంలోని ఆర్అండ్ఆర్ కాలనీ, సుభాష్ తండాలో పోషకాహారం, చిరుధాన్యాల ప్రాధాన్యతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించాలంటే పౌష్టిక ఆహారం తప్పనిసరి అని పేర్కొన్నారు. బాలింతలు చిన్నారులకు చిరుధాన్యాలతో కూడిన ఆహారాన్ని అందించా లని తెలిపారు. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే పిల్లలు కూడా ఆరోగ్య వంతులుగా ఎదుగుతారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పౌష్టికాహార లోపాన్ని నిర్మూలించడానికి ప్రభుత్వం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సునీత, అంగన్వాడి టీచర్లు నాగపురి అరుణ, శశికళ, సుగుణ, ఆశ వర్కర్ సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

సంగెం : మండల కేంద్రంలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయంలో సరైనపోషణ-ఆరోగ్య తెలంగాణ లో భాగంగా పోషణ పక్షం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చిన్నాబాయి మహిళలకు పలు అంశాలను విషదపరిచారు.రక్తహీనతపై మహిళలకు తీసుకోవలసినజాగ్రత్తలు, పద్ధతులు,పరిశుభ్రత,పోషకాహారం వంటి యాలపై అవగాహన కల్పించారు.ఆకుకూరలు, పళ్ళు, కూరగాయలు,పాలు,గుడ్లు ఎక్కువగా తీసుకోవాలని ఆమెతెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం కిషన్, హెచ్ఈఓ సత్యరాజ్, మండల సమైక్య అధ్యక్షురాలు కళ్యాణి, కార్యదర్శి రాజమణి, కోశాధికారి రేణుక, సి బి ఓ ఆడిటర్ సంపత్, సీసీలు సురేశ్, రాజయ్య, స్వరూప రాణి, కుమారస్వామి, కష్ణ ,సుజాత, హెచ్ఎస్.ఉపేంద్ర, ఏఎన్ఎం సుజాత, ఆశాలు కళ్యాణి, సుమలత, కష్ణవేణి, అంగన్వాడీ టీచర్లు వనజ, లలిత వివిధ గ్రామాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వేలేరు : మండలంలోని వేలేరు, పీచర, కమ్మరిపేట తదితర గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, మిల్లెట్స్‌పై అవగాహన, 6 నెలల పిల్లలకు అన్నప్రాసన, నార్మల్ గ్రేడ్ పిల్లలకు బరువు, బేబీ షో నిర్వహించి సర్టిఫికెట్స్ అందజేయడం, అక్షరబ్యాస తదితర కార్యక్రమాలు సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపిడిఓ జవహర్ రెడ్డి, సర్పంచ్ జోడుముంతల రమేశ్, అంగన్వాడిసూపర్వైసర్ రమాదేవి, తల్లులు, కిశోర బాలికలు, ఆశాలు, ఆయాలు అం గన్వాడి కార్యకర్తలు ఎస్.రమాదేవి, సి.కవిత, ఎస్.సాంబ లక్ష్మి, ఆర్.రాధ, బి.పద్మ రేణుక, జ్యోతిలక్ష్మి, వనిత,జ్యోతి, దీప, రాజేశ్వరి ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : చిరుధాన్యాలైన కొర్రలు, అండు కొర్రలు, సామలు, ఊదలు, అరికెలు, రాగులు తీసుకోవడం వల్ల ఎక్కువ పీచు పదార్థం లభించి పరిపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అంగన్వాడీ టీచర్ శారదాదేవి అన్నారు. మండలంలోని జోగంపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం పోషణ పక్షంను పురస్కరించుకొని చిరుధాన్యాలపై ఆమె అవగాహన కల్పించారు. క్యాన్సర్ రోగులకు చిరుధాన్యాలు మంచి ఆహారంగా అందించవచ్చని తెలిపారు. అరికెలు చిన్నపిల్లలకు తినిపించడం వల్ల బరువు పెరుగుతారని సూచించారు. చక్కెర, ఉప్పు, మైదా, ఇడ్లీ రవ్వ, పాలిష్ చేసిన బియ్యాలను వినియోగించవద్దని సూచించారు. అనంతరం పోషకాహారాలతో చేసిన ఎగ్జిబిషన్ ప్రదర్శించారు. ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిఏలు మంజుల, భారతి, తల్లులు, గర్భిణీలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

మట్టెవాడ : పోషణ పక్షం ముగింపు కార్యక్రమం 32 వ డివిజన్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉర్సు సెక్టార్ ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ పల్లం పద్మ రవి , ముఖ్యఅతిథిగా హాజరైనారు.దంపతులకు నిర్వహించిన వంటల పోటీలలో పాల్గొన్నా వారిని సన్మానించిన, నలుగురు పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం, ఆరోగ్యవంతమైన పిల్లలకు సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది.

కార్పొరేటర్ పద్మ మాట్లాడుతూ పూర్వం చిరుధాన్యాలు తినడంవల్లనే ఏ రోగాలు రాలేదని అందుకే మనం ఇప్పుడు అందరం చిరుధాన్యాలు తినడం అలవాటు చేసుకోవాలని తెలిపారు . 33,42 డివిజన్‌ల కార్పొరేటర్లు ముస్కు మల్ల అరుణ, గుండు చందన పాల్గొని అంగన్వాడి టీచర్లు తల్లి పిల్లల కోసం చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సిడిపిఓ విశ్వజ మాట్లాడుతూ ఏప్రిల్ లో అంగన్వాడి టీచర్లు ఎవరు డివిజన్ పరిధిలోని వారి అన్ని గృహాలు సర్వే చేయాలని ఒక్కఇంటిని కూడా వదిలిపెట్ట రాదని సూచించారు.

ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి సూపర్వైజర్లు సుజన, మాధవి, రమాదేవి, ఎన్జీవో కో-ఆర్డినేటర్ రాజ్యలక్ష్మి, జ్యోత్స్న, ఆర్పీలు అంగన్వాడి టీచర్లు విజయలక్ష్మి, రాధా, జయ,స్వరూప, సుకన్య ,మమత, జ్యోతి రాణి, సవిత, వినిత, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

పర్వతగిరి : గర్భిణీ స్త్రీలు,చిన్న పిల్లలు,బాలింతలు పోషక విలువలు కలిగిన పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలని చింత నెక్కొండ సర్పంచ్ గటిక సుష్మ తెలిపారు. మండలంలోని చింత నెక్కొండ లో స్థానిక అంగన్వాడీ కేంద్రం సోమవారం పోషణ పక్వాడ్ కార్యక్రమం లో బాగంగా గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లలకు, బాలింతలకు పోషక పదార్థాలను ఎలా తీసుకోవాలో చిరుధాన్యాలు వాడటం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్ వైజర్ స్వరూప రాణీ, అంగన్వాడీ టీచర్స్ గటిక రమాదేవి, చింతల అలివేలు, నల్లపు రమాదేవి, ఏఎన్ఎం శారద, ఆశ వర్కర్స్ సునీత , రమా, ధనలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

న్యూ శాయంపేట ప్రభుత్వ దావఖానకు దారేది?



నవతెలంగాణ-హన్మకొండ

హనుమకొండ జిల్లాలో 31 వ డివిజన్ పరిధిలో ఉన్న న్యూ శాయంపేట యూపీహెచ్‌సీకి నిత్యం వందలాది మంది రోగులు వచ్చిపోతూ ఉంటారు. ఆసుపత్రి లో 30 మందికి పైగా సిబ్బంది పని చేస్తూ ఉంటారు. పట్టణంలో సగం దాదాపు నాలుగు 30,31,32 డివిజన్లకు ఉన్న ఏకైక ప్రభుత్వ దావఖాన కూడా ఇదే కరోనా సమయంలో రోజు వందలాదిమంది ప్రజలు వచ్చి టీకాలు ఇక్కడే వేసుకున్నారు. కానీ ఆ దావకానకు ఇప్పుడు వెళ్లడానికి ఇప్పుడు దారి కూడ కరువైంది పట్టించుకునే నాథుడే లేడు. దాదాపు న్యూ శాయంపేట లోని అంతర్గత రోడ్లన్నీ చాలా ఇరుకుగా ఉంటాయి ఒక కారు పోతే మరో కారు రావడానికి కూడా చాలా ఇబ్బంది అవుతూ ఉంటుంది. కానీ ఈ దావఖా కు రావడానికి ఉన్న ఒకే ఒక రోడ్డు మొత్తం కుంగి పోయింది వారం రోజుల నుండి ఇలాగే ఉన్నా ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ఈ రోడ్డు గురించి ఆలోచనేలేదు. ఇప్పటికైనా ఈ రోడ్డును బాగు చేయాలని డివిజన్ ప్రజలు కోరుకుంటున్నారు.

వారం రోజుల్లో రోడ్డు బాగు చేస్తాం : మామిండ్ల రాజు, 31వ డివిజన్ కార్పొరేటర్



న్యూ శాయంపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి దారి కృంగిపోయిందన్న విషయం 'నవ తెలంగాణ' విలేకరి ద్వారానే తెలిసింది. వారం రోజుల్లో రోడ్డు ను బాగుచేస్తాం అలాగే డివిజన్ ప్రజలు కూడా రోడ్డున బాగు చేయడానికి సహకరించాలి. అనుమతి లేకుండానే రోడ్డును ధ్వంసం చేస్తున్నారు. మున్సిపల్ పర్మిషన్ లేకుండా నల్లకనెక్షన్ గాని రోడ్లు తవ్వడం చేయకూడదని డివిజన్ ప్రజలకు విజ్ఞప్తి.

గొల్లకురుమలకు నగదు బదిలీ చేయాలి

నవతెలంగాణ-వరంగల్

రాష్ట్ర ప్రభుత్వం గొల్లకురుమలకు గొర్రెల పంపిణీలో భాగంగా గొల్లకురుమల అకౌంట్లోకి నగదు బదిలీ చేయాలని తెలంగాణ గొర్రెల మేకల పెంపకం సంఘం వరంగల్ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని కోరారు.సోమవారం జీఎం పీ ఎస్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారికి గొర్రెల పంపిణీలో భాగంగా నగదు బదులు చేయాలని వినతి పత్రం అందజేసిన అనంతరం జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమల అభివద్ధి కోసం రాష్ట్రవ్యాప్తంగా 18 ఏళ్ల ఉన్న ప్రతి ఒక్కరికి గొర్రెల పంపిణీలో భాగంగా 20 గొర్రెలు ఒక పొట్టేలు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు, రాష్ట్రవ్యాప్తంగా గొల్లకురుమలకు గొర్రెల పంపించేయాల నిర్ణయంతో రెండు విడుతలుగా ఈ కార్యక్రమాన్ని చేయాలని ప్రభుత్వం నిర్ణయించి మొదటి విడత వరంగల్ జిల్లాలో 10,189 మంది లబ్ధిదారులకు గొర్రెల పంపిణీ పూర్తి చేసిందని ఆయన అన్నారు. కనీసం రెండో విడతలు 12,782 మంది లబ్ధిదా రులకు అవినీతి జరగకుండా ఉండాలంటే గొల్ల కురుమలకు నేరుగా అకౌంట్లోకి నగదు బదిలీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మునుగోడు నియోజకవర్గంలో మధ్యంతర ఎన్నికల సందర్భంగా గొల్లకురుమలకు అకౌంట్లోకి నగదు బదిలీ చేశారని అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు, లబ్ధిదారులు గొర్రెలుఇష్టం వచ్చినచోట కొనుగోలు చేసుకునే వెసులుబాటు కల్పించాలని,తద్వారా గొల్ల కురుమలు ఆర్థికఅభివద్ధి చెందుతారని ఆశాభావం వ్యక్తిత్వం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు చల్ల మల్లయ్య, జిల్లా అధ్యక్షులు నగరబోయిన సారంగం,జిల్లా ఉపాధ్యక్షులు గడ్డి రవి, చందు మల్లేష్,పేర్ల రాజ కుమార్, నాంచారి కుమారస్వామి, కాగితం ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇండ్ల నిర్మాణం కోసం స్థల పరిశీలన



నవతెలంగాణ-పర్వతగిరి

పేదప్రజల సంక్షేమం కోసం వారి ఆవాసాల కొరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మి స్తున్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం పథకంలో భాగంగా మండలంలోని అన్నారం షరీఫ్ లో సోమవారం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం కోసం స్థలాలను ఆర్అండ్‌బి డిఈ రాజు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జేఈ శేఖర్, మండల కో-ఆప్షన్ సభ్యుడు షబ్బీర్ అలీ, బీఆర్ఎస్ నాయకులు మునుకుంట్ల బాబు, జడల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

గ్రామాలలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఏపీడీ ఎస్.రవి అన్నారు. మండలంలోని తహరాపూర్, కొత్తగట్టు సింగారం గ్రామాల్లో సోమవారం ఉపాధి పనులను ఆయన సందర్శించి పరిశీలించారు. ప్రతిరోజు 50 మందికి కూలీలు తక్కువ కాకుండా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. ప్రభుత్వం కూడా ఉపాధి కూలీల డబ్బులు పెంచిందని, కూలీలందరూ ఉదయం వేళలో ఉపాధి పనులు చేసుకోవాలని అన్నారు. పని ప్రదేశాల్లో కూలీలకు వసతులు కల్పించాలని సూచించారు. అనంతరం పత్తిపాక, తహ రాపూర్, కొత్తగట్టు సింగారం గ్రామాలలోని నర్సరీలను సందర్శించి పరిశీలించారు వాచార్ తో మొక్కలకు నీళ్ల పట్టించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ కీర్తి అనిత, టెక్నికల్ అసిస్టెంట్ గౌతమ్, కూలీలు పాల్గొన్నారు.

